REGD: NO. H. 18 విడిప్రతి 0-20 పై. 31-7-64 శుక్రవారం

ఉదయిని

నంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 36] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 31

హైకోర్టులో మరొక రిట్

సమితుల నవరణ చట్టానికి గవర్నరు ఆమోదం చెల్లదనిఁ బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు పంపలేదని, సుప్రీంకోర్టు రద్దు చేయనంతవరకు హైకోర్టు తీర్పే తుది తీర్పని, తమ సమితికి తిరుగా ఎన్నికలు జరిపించునట్లు పుత్తరువు చేయవలసిందిగా కోరుతూ నిరిసిల్లా సమితిలోని చికోడ్ అనే పంచాయతీ అధ్యక్షుడు హైకోర్టులో రిట్ దాఖలుచేశారు.

సమితుల పునర్విభజన చట్టవిరుద్ధమని తీర్పుచెప్పిన న్యాయమూర్తులు శ్రీ జగన్మోహనరెడ్డి, షర్బుద్దీన్ అహమ్మద్‌గారలే ఈ రిట్ దరఖాస్తును దాఖలుచేసుకున్నారు.

సమితుల పునర్విభజనపై పునఃపరిశీలన

కొందరుమంత్రుల వ్యతిరేకతతో విరమిస్తూ మంత్రివర్గ నిర్ణయం

ఆగస్టు 22 తేది ఎన్నికలు?

(మా హైదరాబాదు ప్రతినిధి)

సమితుల పునర్విభజనను భాయంజేస్తూ ఆంధ్ర మంత్రివర్గం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. అంటే అంతకుముందు కోర్టులలో దావాలు వేయబడిన సమితుల విషయంలో అభ్యంతరాలను పరిశీలించి, పునఃపరిశీలనజరిపి, అవసరమైన సర్దుబాట్లు చేయుటకు పంచాయతీరాజ్‌శాఖ ప్రారంభించిన కార్యకలాపాలు విరమించుకోబడినవన్న మాట.

కొందరు మంత్రులు పునఃపరిశీలనను వ్యతిరేకించినందువల్లనే మంత్రివర్గం ఈ నిర్ణయానికి వచ్చినట్లుకూడా తెలుస్తున్నది.

జరగకుండా నిల్చిపోయివున్న ఎన్నికలను ఆగస్టు 6 తేది గజిట్‌లో నోటిపైచేస్తారని, 14 రోజులు వ్యవధివుండాలకాబట్టి, బహుశా ఎన్నికలు 22 తేది జరుగవచ్చునని అనుకొంటున్నారు.

జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితుల చట్టానికి ఆంధ్రశాసనసభ ప వ ర ణ ను ఆమోదించడం మూలంగా సమితుల పునర్విభజన విషయంలో హై కో ర్టు ఉత్తర్వు మూలంగావున్న అడ్డంకి తొలగిపోయినా; తిరుగా ఆక్రమాల (మాలప్రాక్టీస్) పేరుతో కొందరు కో ర్టు కు పో యే అ వ కా శ ముంటుంది కాబట్టి, దానికి అ వ్కా శ ం లేకుండా లోగడ కోర్టులో రిట్ పిటిషన్లు దాఖలైన సమితుల విషయం పునఃపరిశీలన జరిపి, అభ్యంతరాలను విని, అవసరమైన సర్దుబాట్లు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి నలహా మేరకు, పంచాయతీరాజ్‌శాఖ పునఃపరిశీలన కార్యక్రమాన్ని ఉపక్రమించిందనీ; ఈ విధంగా వివాదంలో వు మా రు 30, 40 సమితులుండవచ్చుననీ; ఈ సమితులన్నిటికి సంబంధించిన పటాలు, జనాభా వివరం, ఇదివరకుండిన పంచాయతీలసంఖ్య, పునర్విభజన తర్వాతవున్న పంచాయతీలసంఖ్య మున్నగు వివరాలన్నిటిని పంపవలసిందిగా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించిందనీ, ఆ ప్రకారం కలెక్టర్లు ప్రభుత్వం కోరిన వివరాలు పంపించడం జరిగిందని తెలుస్తున్నది. ఈ వివాదాలను పరిశీలించి, సర్దుబాట్లు సూచించుటకు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, పంచాయతీరాజ్ కమిషనరు కోరబడినారని, వారు అవిధంగానే పరిశీలన ప్రారంభించారని, ఈ సమయంలో తిరుగా మంత్రివర్గం ఆ ప్రయత్నాన్ని విరమిస్తూ నిర్ణయించడం జరిగిందని తెలుస్తున్నది.

ప్రభుత్వం ఈ ప్రయత్నాన్ని విరమించుటకు కారణం కొందరు మంత్రులు దానిని వ్యతిరేకించడమే నంటున్నారు. ఈవిధంగా పునఃపరిశీలన ప్రారంభిస్తే, ఇది వివాదంలో

—కొరవ 7-వ పేజీలో

పెనాల్టీల విధింపు

జిల్లాలో అలజడినిగూర్చి మంత్రులకు శ్రీ జి. సి. కొండయ్య నివేదన

నెల్లూరుజిల్లాలో తీర్వతాస్తి భూములు, శివాయిజమలు వగైరాలపై మితిమీరిన అ వ రా ధా లు విధింపబడుతున్నాయని, ఇది ఒక్కానందర్భంలో ఎకరాకు 200 రూపాయలు మొదలు రూ. 250 ల వరకు వున్నవని, పిటిని రద్దుచేస్తూ పుత్తరువులు జారీచేయవలసిందని శాసనసభ్యుడు శ్రీ జి. సి. కొండయ్య నిన్న హైదరాబాదులో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, రెవిన్యూమంత్రి శ్రీ సూకల రామవంద్యారెడ్డి గారలను కలసుకొని నివేదించారనిఁ; ఇంత ఎక్కువగా పెనాల్టీలు విధింపబడడం పట్ల ముఖ్యమంత్రి తన ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచి, రెవిన్యూమంత్రిని కలసుకోమని సూచించారని, అందుమీదట శ్రీ కొండయ్య రెవిన్యూమంత్రినికూడా కలసుకొని పరిస్థితి వివరించారని తెలుస్తున్నది.

రెవిన్యూమంత్రి శ్రీ రామవంద్యారెడ్డి, మరీ అభ్యంతరకరమైతే ఒకటిరెండు రెట్లు మాత్రం పెనాల్టీలు విధింపవలసినట్లు, మిగతావాటి విషయంలో పూర్తిగా వ్యవహరింపవలసినట్లు కాము కలెక్టర్లకు ఆదేశించడమనిఁ; ఏ సందర్భములోనైనా, దీనికి వ్యతిరేకంగా ఎక్కువ విధింపబడినప్పటికి, ఆ విషయాలు తన దృష్టికి తెస్తే

—కొరవ 7 వ పేజీలో

ఆంధ్రలోచిన్న తరహా ఒరిస్సాఅధ్యాయం

విజిలెన్స్ కమిషన్ వెంటనే పని ప్రారంభించడం అవసరం

రాష్ట్రాలలో కూడా విజిలెన్సు కమిషన్లు ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వం నూచించిన వెంటనే అమలుచేసిన కొద్ది రాష్ట్రప్రభుత్వాలలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఒకటి. కాని ఈ కమిషన్ అధికారాలేమిటో, ఏ కార్యవిధానం అవలంబించి, కమిషన్ తన విధులను నిర్వర్తించాలో, కమిషన్ అధిపతి జస్టిస్ మాతీన్యాయమూర్తి శేషాచలపతిగారికి ఇంతవరకు తెలీదు. భారతప్రభుత్వం దగ్గరనుంచి, ఈ విషయమై వివరాలు రానున్నాయనీ, అవి అందిన వెంటనే తను పుత్తర్వులు ఇక్కడ విడిస్తామని రాష్ట్రప్రభుత్వం వారు చెబుతున్నారు.

ఇది ఏనాటికి జరుగుతుందో కాని, విజిలెన్సు కమిషన్ వెంటనే తన పని ప్రారంభించవలసిన అవసరం ఎంతైనావుంది.

రాష్ట్ర విద్యాసమంతలి వర్షాకాలపు సమావేశాలు ముగిసే ముందు, దివరిరోజున, మన రాష్ట్రంలో దిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్‌వారి నిధుల పంపిణీకి సంబంధించిన వ మ న్య పై అడిగిన ప్రశ్నోత్తరాలు అందరూ గమనించతగినవి.

ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆర్థికశాఖకు, దిన్న పరిశ్రమలకు మంత్రి అయిన డాక్టర్ ఎం. చెన్నా రెడ్డిగారు ఈ క్రింది విషయాలను తెలియజేశారు. తన

హైదరాబాదులేఖ

మా విలేఖరి

కార్య శ్రీమతి సావిత్రిదేవి, కుమారుడురవింద్రరెడ్డి భాగస్వాములుగాకల రెండు కంపెనీలు వున్నాయి. ఇందులో ఒక కంపెనీ వారికి, తమ ఫ్యాక్టరీకి కావలసిన భూమిని ఖరీదు చేయడానికి, దానిలో భవనం కట్టడానికీ, అందులో యంత్రాలుకొని అమర్చడానికి లక్ష మూప్పైవేల రూపాయలు స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు కార్పొరేషను వారు ఋణంగా ఇచ్చారు. మరొక కంపెనికి ఇదే వుద్దేశంకోసం రూ 50,000 ఋణం ఇచ్చారు.

ఇక్కడ గమనించవలసిన విషయాలు రెండున్నాయి. ఒకటి, ఉదారంగావున్న ఋణసాయం లభింపజేయడంలో మంత్రిగా డాక్టర్ చెన్నారెడ్డిగారిపాత్ర.

ఈ కంపెనీలలో తాము భాగస్వాములు కామనీ, తమ నివాసగృహంలో పిటి కార్యస్థానాలులేవనీ, ఇదే తమఋణాన్ని పున్న ప్రాంతంలోనే యివి వున్నాయనీ మంత్రిగారుచెప్పారు. నిజానికి చట్టరీత్యా మంత్రిగారికి ఈవంస్థలతో నంబంధం లేక పోవచ్చును. కాని వాటిపట్ల మంత్రిగారికి అనక్తివుండదనికాని, వాటికి నహాయం చేయాలన్నతలంపు, ముఖ్యంగా తనకార్య, కుమారుడు భాగస్వాములుగా వున్నప్పుడు మంత్రిగారికి పుండదనికాని భావించడానికి వీల్లేదు.

కాబట్టి, అదివరకు ఎలాంటిపరిశ్రమలు నిర్వహించక, అసలు పరిశ్రమలతో నంబంధంకూడా లేకుండా వున్న వారికి ఇంత పూరివిరాళంగా నహాయం లభించడం ఎలా సాధ్యపడిందో విచారణ జరగడం అవసరం. ఎవరికాపీనుపైన, ఏమి సెక్యూరిటీలేమికొని కార్పొరేషన్ తన నిధులలోనుంది ఈ ఋణాలు యిచ్చింది

—కొరవ 7 వ పేజీలో

శ్రేష్ఠమైన ఎరువులు

ఎరువులమీద వెచ్చించే ద్రవ్యం ఎన్నడూ వ్యర్థంకాదు!

మా ఎరువులు వాడండి - ఎక్కువగా పండించండి - విశేషంగాలాభపడండి

— మా వద్ద ఈ క్రింది ఎరువులు లభించును —

ఎముకల పిండి - ఎముకల జప - నాగలి మార్కు ప్యారీ మిక్చెరు - ప్యారీకంపెనివారి సూపర్ ఫాస్ఫేటు, అమ్మోనియం ఫాస్ఫేటు - మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ - సల్ఫేట్ ఆఫ్ పొటాష్ - ముడతపిండి, ఎండ్రిన్ వగైరా తెగుళ్ళ మందులు -

వీటిని చల్లే స్ప్రేయర్లు—డస్టర్లు

ఆంధ్ర బోరాక్స్ కంపెనీ,

ఆఫీసు : స్టోరాహవుస్‌పేటి - నెల్లూరు: 67 : ఫోన్ : 24 ఫ్యాక్టరీ : కొడవలూరు.

జమీన్‌రైతు

శ్రీ క్రోధి ఆషాఢ బహుళ సప్తమి

శుక్రవారం 31–7–1964

ఆహార సమస్య

ఆహారసమస్య విషయంలోనుండి ప్రభుత్వం పదహారేళ్లయినా బయట పడలేకున్నది. ఏ సంవత్సరానికా సంవత్సరం, ఏ ఆర్థ సుకా ఆడను ఈ సమస్య క్రొత్తగా పరిణమిస్తున్నది; దేశాన్ని, ప్రభుత్వాన్ని కలవరపెడ్తున్నది. మంత్రులు మారుతున్నారు, విధానాలు రూపొందుతున్నవి, ఎప్పటికప్పుడు "బ్రతికి బయట పడ్డాం" అని నిట్టూర్పులు జరుగుతున్నవి, కాని వెనుదిరిగి చూచేవరకు ఆ సమస్య యథాతథంగానే ప్రత్యక్ష మవుతున్నది! ఎన్ని ప్రణాళికలు గడచినా, ఎన్ని ప్రాజెక్టులు కట్టినా, ఎన్ని లక్షలటన్నుల ఆహారపదార్థాలు దిగుమతి చేసుకున్నా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారముంటూ లేదా అనే నిరాశ, నిస్పృహలు కలుగుతున్నవి.

శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు ఆహార మంత్రిత్వశాఖను స్వీకరించినప్పటినుండి, ఆ సమస్య లోతుపాతులను, విభాగాలలోని లోటుపాట్లను అవగాహన జేసుకొని, పటిష్ఠమైన, సమర్థవంతమైన విధానాన్ని రూపొందించుటకు అహోరాత్రులు తపస్సు చేస్తున్నారు. ఒక్క శ్రీ సుబ్రహ్మణ్యంగారేకాదు, ఏ ఆహార మంత్రి వచ్చినా ఇటువంటి వూహలు, ఆలోచనలు, ప్రకటనలు కొదవలేకుండా జరగడం పరిపాటి అయిపోయింది. అందువల్ల ఈ సమస్యకు తుదిరూప ముంటుందనే విశ్వాసంకూడా ప్రజలకు లేకుండా పోతున్నది.

శ్రీ సుబ్రహ్మణ్యం క్రొత్త ఆహార విధానాన్ని ప్రకటించారు. ధాన్యం వ్యాపారానికి ప్రభుత్వం ఆధ్వర్యాన ఒక సంస్థ నెలకొల్పబడుతుంది. రాబోయేపంటకు గరిష్ఠ ధరలు నిర్ణయింపబడుతవి. వ్యవసాయ ఖర్చుల అంచనాకు ఒక నిపుణుల సంఘం నియమింపబడుతుంది. రైల్వే రవాణా విషయంలోకూడా ప్రభుత్వానికి గుత్తాధికారముంటుంది-ఇవీ ఆహారమంత్రి తీసుకోబోతున్న క్రొత్తచర్యలు. దేశంలో ఈ సంవత్సరం బియ్యం వుత్పత్తి 3 కోట్ల 60 లక్షల టన్నులని శ్రీ సుబ్రహ్మణ్యంగారు చెప్పారు. గత సంవత్సరం కంటే వుత్పత్తి 40 లక్షలు పెరిగిందట. గోధుమ ఉత్పత్తి 97 లక్షల టన్నులు; గత ఏటికంటే 20 లక్షల టన్నులు తక్కువ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమూ కొన్ని చర్యలకు పూనుకుంటున్నది. దక్షిణ మండలంలో ఎగుమతుల స్వేచ్ఛను అరికట్టవలెనని, లేకుంటే రాష్ట్రావసరాలకు తీరని యిబ్బంది కలుగగలదని దాని అభిప్రాయం. కాని దీనికి కేంద్రం అంగీకరించక పోవచ్చు. రాష్ట్రప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు రెండుకోట్ల రూపాయలను కేటాయించింది. ధాన్యం నిల్వలను ప్రభుత్వానికి తెల్పుటకు, ధాన్యం స్వాధీనం జేసికొనుటకు అధికారాన్ని కల్గించుకుంటూ వుత్తరువులు జారీచేసింది. రాష్ట్రరాజధానిలో కేషనింగు ప్రవేశ పెట్టుటకు నిర్ణయించింది. జిల్లాలో ధాన్య సేకరణాధికారుల నియామకం జరిగిపోతున్నది.

ఈ చర్యలవల్ల ధరలు ఏమాత్రం తగ్గగలవో వూహించడం కష్టం. ఇలాంటి వాటివల్ల గతంలో సత్ఫలితాలు కలుగలేదు. ఇప్పుడు మాత్రం కలుగగలవనే నమ్మకమేమున్నది? శ్రీ సుబ్రహ్మణ్యం ఆహారమంత్రిత్వశాఖకు అధ్యక్ష్యం వహించడంతోనే దక్షిణ మండలంలో ఎగుమతి నిర్బంధాలను సడలించి, ధాన్య సేకరణను రద్దుజేయడంవల్ల, మద్రాసు మైసూరువంటి రాష్ట్రాలకు మేలేకలిగింది. అక్కడ ధరలు తగ్గాయి. మనకుకూడా ఏదో స్వేచ్ఛ లభించినట్లనిపించింది. కాని ఈ విధానంవల్ల ధరలు మాత్రం తగ్గలేదు. పైగా రాష్ట్రప్రభుత్వం భయసందేహాలు వెలిబుచ్చుతున్నట్లు ఇచ్చే కొరతవిర్పడే ప్రమాదం లేకపోలేదు. మనరాష్ట్రంలో 41 లక్షల టన్నుల బియ్యం వుత్పత్తికాగా, మన అవసరాలకు 36 లక్షల టన్నులు కావలసి వుంటుంది. అంటే మిగులు ఐదారు లక్షల టన్నులే నన్నమాట. కాని, ప్రభుత్వ అంచనా ప్రకారం ఇప్పటికే పదిలక్షల టన్నులకు పైగా ఎగుమతులు జరిగినట్లున్నది. ప్రభుత్వ లెక్కలు సరియైనవైతే, కొరత తప్పకపోవచ్చు. దీనికి మార్గాలన్వేషించడం అవసరం.

ఆహారసమస్య రెండువిధాలుగా వుంటున్నది. ఒకటి వుత్పత్తి, రెండవదిపంపిణీ. ఉత్పత్తి మనకు చాలినంతగా లేదనేది తెలిసినవిషయమే. పంపిణీకూడా లోపభూయిష్టమనేది మనమెరుగనిదికాదు. వ్యాపారుల దురాశవల్ల ధరలు పెరిగిపోతున్నవని ప్రభుత్వాభిప్రాయం. వారివద్ద ఎక్కువ నిల్వలు వుండడంగూడా కొరతకు కారణమని వారి వూహ. కొంతవరకు అది యదార్థంగా వుండవచ్చు. కాని ప్రభుత్వ అధ్వర్యంలోకూడా పంపిణీ సక్రమంగా జరగదు. ధాన్యసేకరణకు కాని, పంపిణీకికాని అవసరమైన, సమర్థవంతమైన సిబ్బంది ప్రభుత్వానికిలేదు. ప్రభుత్వ చట్టాలు, నిబంధనలు ఆహార సరఫరాలో తీరని ప్రతిబంధకాలైతే, చిత్తశుద్ధి నీతిలేని అధికారులుకూడా అవస్థకు కొంతకారణంగా వుండవచ్చు. సేకరణకు, పంపిణీకి ప్రస్తుతం అధికారవర్గం మీద ఆధారపడితే క్లిష్టపరిస్థితి తప్పదు. అందువల్ల కేషనింగు, కంట్రోల్సు ఈ పరిస్థితులలో మందికంటే చెడ్డనే ఎక్కువగా కల్గిస్తాయి. కావున ధాన్యం వ్యాపారంలో ప్రభుత్వందిగి, ప్రయివేటు వ్యాపారులతో పోటీపడి, ధరలు పెరగకుండా చూడట మొక్కటే ఆచరణయుక్తమైన మార్గం.

కోట్లువెచ్చించి లక్షలాదిటన్నులను ప్రభుత్వము కొన్నంతమాత్రాన లాభంలేదు. దానివల్ల ప్రభుత్వధాన్యంనిల్వలు ఎక్కువై పోయి, బయటవున్న ధాన్యానికి ధర పెరిగిపోతుంది. సేకరణతోపాటు, పంపిణీకూడా ప్రధానం. అందుకు యిప్పుడున్న చౌకడిపోలు చాలవు. కొరతవడే కాలంలో ప్రతి పెద్దగ్రామంలో ఒకఅంగడి వుండాలి. వాటికి చాలినంత బియ్యం విలంబనంలేకుండా, సాధ్యమైనంతదగ్గర డిపోనుండి సరఫరా కావాలి. అప్పుడు ధాన్యంసేకరించిన సత్ఫలితం పంపిణీలో ప్రత్యక్షంగా కనబడుతుంది. ధరలపెరుగుదల దానంతటది నిల్చిపోతుంది.

ధాన్యానికి ప్రభుత్వం గరిష్ఠధర నిర్ణయించబోతున్నది. ఇందులోకూడా ప్రభుత్వ విధానం వాస్తవికమైనదిగా వుండాలి. వ్యవసాయపుఖర్చులు పెరిగిపోయి, తన వినియోగపు వస్తువులధరలు మండిపోతున్నపుడు రైతు తనధాన్యాన్ని ప్రభుత్వమునిర్ణయించే తక్కువధరకు యివ్వలేడు. అందుకు ఆతనికి గిట్టుబాటైన ధరను నిర్ణయించాలి. మొదట, ధరనిర్ణయమే ఆకర్షణీయంగావుంటే, రైతు తన ధాన్యాన్ని యెక్కువధరకొరకు నిల్వవుంచుకోవలసిన అవసరం వుండదు. ధాన్యం మార్కెటుకు కొల్లలుగావచ్చి పడుతుంది. ప్రభుత్వంనిర్ణయించే ధర కంటే యెక్కువపెట్టికొన్నా, అమ్మినా కఠినంగా దర్యాప్తునుకునే యంత్రాంగాన్ని నిర్మించుకోగలిగితే, ధరల పరిస్థితి పూర్తిగా అదుపులోకివచ్చితీరుతుంది.

ఇవన్నీ తాత్కాలికపు చర్యలు. ఉత్పత్తి తగినంతగా పెరిగితేతప్ప ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంలేదు. కాకాలలెక్కలు చూపడమేకాని, ఉత్పత్తి చెప్పుకోతగినంతగా పెరగడంలేదు. అధికోత్పత్తి గావించమని వుపన్యాసాలు, పథకాలు, అంచనాలు మినహా, అందుకు తోడ్పడే సహాయ కార్యక్రమాలు పూజ్యం. ప్రభుత్వం రైతుకు ఏ విధంగానూ వుపయోగపడడంలేదు. శాస్త్రీయమైన వ్యవసాయ పద్ధతులు యింకా పల్లెలకు చేరలేదు; ఎరువులు అందవు; విత్తనాలుదొరికి రావు; చీడలు, తెగుళ్ల నివారణకు సకాలంలో సహకారముండదు; కరవు భూసారాన్ని పరీక్షించే వసపాయాలు లేవు. ఇక రైతు ఏవిధంగా అధికోత్పత్తి కావిస్తాడు? ఈఅన్ని అంశాలమీద ప్రభుత్వం ధనమేమో వెచ్చిస్తున్నది. కాని అది సద్వినియోగం కావడంలేదు. దానిని పర్యవేక్షించే నాథుడు లేడు. ప్రభుత్వ అధికాహారోత్పత్తి పథకాలు, ప్రణాళికలు, సహాయ కార్యక్రమాలు కాగితంమీదనుండి పొలంవద్దకు చేరినప్పుడే ఉత్పత్తి పెరుగుతుంది గాని, ఉత్తమాటలతోకాదు! ధాన్యాలదిగుమతికి, వాటి పంపిణీకి, ఆహార విధాన నిర్ణయాలకు వెచ్చించే కాలాన్ని, వ్యయాన్ని, శ్రమను-వ్యవసాయ కార్యక్రమాలకు, రైతుప్రోత్సాహానికి వినియోగించివుంటే, ఈపాటికి మహత్తర ఫలితాలు కలిగివుండేవి. గంభీరమైన ఆలోచనలతో గొప్పపథకాలువేసే ప్రభుత్వం, ఆచరణలో విఫలం కావడంవల్లనే ఆశించిన ఉత్పత్తి అందుబాటు కావడం లేదు. వ్యవసాయ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో; ప్రభుత్వంలోని వివిధ శాఖలమధ్య సమన్వయకృషి లేకపోవడంకూడా ఈ విఫలతకు కారణంగావుంటుంది. భూసంస్కరణలవల్ల వుత్పత్తి పెరుగుతుందనే అనుభవ శూన్యమైనవెర్రిమొర్రి ఆలోచనలుకూడా వ్యవసాయరంగంలో వ్యతిరేక ఫలితాలకు హేతువులుగా వుండవచ్చు.

ఏమైనా అనుభవజ్ఞులైనవారి సలహాలతో వ్యవసాయాభివృద్ధికి, అధికోత్పత్తికి అవసరమైన ఆచరణయుక్తమైన చర్యలకు ప్రభుత్వాలు తక్షణం పూనుకోవాలె. ఆహారధాన్యాలలో దేశం స్వయంపోషక మయ్యేవరకు, విదేశాలనుండి అవసరమైనంత దిగుమతులు చేసుకొని, కొరత లేకుండా చేయాలె. అదొక్కటే ఆహార సమస్యకు తక్షణ పరిష్కారమార్గం.

ఆహారధాన్యాలకంటే, ఇతర జీవితావసర వస్తువులధరలు మితిమీరి పెరిగిపోయినవి. వాటిని అదుపులో పెట్టకుండా, కేవలం ధాన్యంధరలనుమాత్రం తగ్గించే చర్యలు తీసుకున్నందువల్ల, ఆ కృషి పూర్తిగా విజయవంతం కాకపోవడమే కాక, ప్రజలబాధలుకూడా ఏమాత్రం తొలగవు.

కమ్యూనిష్టుల ఆస్తి పంపకం!

కమ్యూనిస్టు పార్టీకివున్న 50 లక్షల రూపాయలుదాకా కిమ్మత్తుచేసే ఆస్తిలో తమకూ భాగం రావాలని "లెఫ్టు" సోదరులు డిమాండ్ చేస్తున్నారు. జ్యోతిబాసు, నంబూద్రిపాద్‌గారలు తొందర పెడ్తున్నారట. "మీకిచ్చేదిలేదు, మీబాబుతో చెప్పకోండి" అనే ధోరణిలో "రైటు" సోదరులున్నారని తెలుస్తున్నది.

ఈ వారం విశేషాలు



64 వీండ్లపాటు అవిచ్ఛిన్నంగా బ్రిటిష్ పార్లమెంటు సభ్యుడుగా వుండిన ప్రపంచ రాజనీతివేత్త విన్‌స్టన్ చర్చిల్, మొన్న సోమవారంనాడు వీడ్కోలు తీసుకున్నాడు. పార్లమెంటు వారి సేవలను ప్రశంసిస్తూ తీర్మానించింది. బ్రిటిష్ పార్లమెంటు వందసంవత్సరాలు ఈవిధంగా చేయలేదట.

స్వచ్ఛంద రాజకీయాస్త్ర సన్యాసం బ్రిటిష్ నాయకుల సొత్తు!

ఈ వార్త విన్నారా? మహారాష్ట్ర మద్యనిషేధ మంత్రిపై విపరీతమైన వల్లమాలినన్ని ఆరోపణలు వున్నందువల్ల వారిని పదవిలోంచి తొలగించవలసిందిగా కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ముఖ్యమంత్రి శ్రీ నాయక్‌ను ఆదేశించిందట.

ఈ మద్యపాన నిషేధమంత్రి శ్రీ నలాసపగర్‌కార్య యీమధ్య వొక ప్రకటన చేసింది. తనభర్త బాగా త్రాగివచ్చి తనను నానాహింసలు పెడుతున్నాడని, వ్యభిచారంకూడా చేస్తున్నాడని పత్రికలలో ప్రకటించింది. ఒకసారి తనను బాదమోది తనచేత యేదో కాగితంమీద సంతకము చేయించుకున్నాడని, ఆమెకు దెబ్బలు తగిలినట్లు డాక్టరు సర్టిఫికేటు యిచ్చిన వైనాన్నికూడా కొన్నిపత్రికలు ప్రకటించాయి.

అసలు ఈ మద్యనిషేధ మంత్రిపై డాలారకాల ఆరోపణలున్నాయట. ఇందుమీదట అధిష్ఠానవర్గం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. కంచే చేనుమేయడమంటే యిదేగదా? మద్యపాన నిషేధ మంత్రులే పానమత్తులైతే యిక వేరే చెప్పాలా? దేశంలో మద్యపాన నిషేధం యిట్లా కొనసాగుతుందో యిదొక చిన్న మచ్చుతునక.

. . .

"నేనిప్పుడు బాగా కులాసాగా వున్నాను. నా ఆరోగ్యం యిప్పుడు బాగా కుదుటపడింది" అని ప్రధాని శ్రీశాస్త్రి ప్రకటించారు. ఇప్పుడుపలాకీగా తనమామూలు బాధ్యతలను మరుగుగా చూసుకొంటున్నారు. కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశం చర్చలలోకూడా పాల్గొన్నారు. వచ్చే మేనెలలో అమెరికాలో పర్యటించనున్నారు. ఇందుకు తగిన కార్యక్రమం త్వరలోనే రూపొందించనున్నారు.

. . .

మంత్రి పదవికన్నా పార్టీపనే ముఖ్యమనే కామరాజుపథకంలోని సజీవబాగాన్ని ప్రత్యక్షంగా ఆచరణలో చూపించాడు కాశ్మీర్ రివిన్యూమంత్రి శ్రీ మీర్‌ఖాసిం. ఆయన తన మంత్రి పదవికి రాజీనామా యిచ్చి పార్టీని పటిష్ఠం చేయడానికి కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్సు జనరల్ సెక్రటరీ పదవిని చేపట్టాడు. వీరి స్థానంలో క్యాబినెట్ మంత్రి నెవ్వరినీ నియమించిలేదుగాని శ్రీ సాదిక్‌గారి కాశ్మీర్ మంత్రిమండలిలో నలుగురు స్టేట్ మంత్రులు నియమితులైనారు.

. . .

శాసనసభ లెక్కువా, హైకోర్టు లెక్కువా? అనే విచిత్రమైన వివాదం అమధ్య ఉత్తర ప్రదేశ్‌లో యేర్పడిన సంగతి పాఠకులకు విదితమే. ఇందుమీదట ఈ వివాదాన్ని రాష్ట్రపతి రాధాకృష్ణన్‌గారు సుప్రీంకోర్టును విచారించమని కోరారు. ఈ వివాదంపై సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభమైంది. దేశంలోని ప్రముఖ రాజకీయశాస్త్రవేత్తలు, న్యాయవాదులు వాదించడానికి సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ గజేంద్రగడ్కర్ తలుపులు తెరిచేవుంచారు. ఈ విచారణ యేరూపం తీసుకుంటుందో వేచిచూడాలి. ప్రజాస్వామ్యంలో కోర్టులనేవి లేకుండా వుంటే మన రాజకీయనాయకులకు పట్టపగ్గాలుంటాయా? అయినా న్యాయశాస్త్రజ్ఞులు తీర్పేమనియిస్తారో చూడాలి.

. . .

పంజాబ్ రాజకీయరంగంలో కైరాన్ పలుకుబడి వొక్కదెబ్బన మాయమైనట్లున్నది. "ఎన్ని దాస్ కమీషన్‌లు వచ్చినా కైరాన్ మాకు యేకైక నాయకుడు, మేమంతా అయనవెమ్మలమే" అని ప్రకటిస్తుండిన పంజాబ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దయాల్‌శర్మ యిప్పుడు పంచ్ కయ్ అనడంలేదు. కైరాన్‌పైవచ్చిన తుపాను తర్వాత మొన్నజరిగిన పంజాబ్ కాంగ్రెసు సమావేశంలో "కైరాన్ తిమ్మిలు" "చర్చిపట్టుపడి" వుండినారు. కైరాన్‌పై యుద్ధం ప్రకటించిన కాంగ్రెసువాదుల ప్రజాతంత్రవాదులను మళ్లీ కాంగ్రెసులో సంలీనం చేసుకునేవిషయమై కాంగ్రెసు హైకమాండుకు సిఫారసు చేసినారు.

పంజాబ్ కొత్త ముఖ్యమంత్రి శ్రీరామ్ కిషన్ చురుగ్గా, నిరాడంబరంగా, నిర్మాణాత్మకంగా పనిచేస్తున్నట్లున్నారు. అప్రతిష్ఠపాలైన పంజాబ్ రాజకీయరంగాన్ని ప్రక్షాళనం చేస్తున్నారు.

అవినీతి ఆరోపణలతో పదవీభ్రష్టులైన శ్రీ కైరాన్ పేరుతో వుండే సంస్థలకు ఆ పేరుతొలగించి జాతీయోద్యమ వీరుల పేర్లు పెట్టమని మునిసిపల్ కమిటీలకు వుత్తర్వులు వెళ్లాయి కూడా.

. . .

బొంబాయిలో చిత్రమైన దుండగాలు జరుగుతున్నాయి. పోస్టులోవచ్చే బ్యాంకు చెక్కులు, డ్రాఫ్టులు మాయంచేసే కొన్ని ప్రత్యేక దుండగులముఠాలు యేర్పడినట్లుంది. వీరితో కొందరు పోస్టల్‌శాఖ వుద్యోగులుకూడా సహకరించి, లాలూచీ పడుతున్నట్లుకూడా తెలుస్తున్నది. వీరంతా ఒక క్రమబద్ధంగా వీటిని మాయంచేసి ఆ చెక్కులను దొంగతనంగా బ్యాంకుల్లో మార్చుకొంటున్నారట. ఒక్క ఈ వారంలోనే యిట్లాంటివి ఆరు పిర్యాదులందాక పోలీసులకు వచ్చాయట. నాలుగువేల రూపాయలకుపైగా విలువచేసే చెక్కులు, డ్రాఫ్టులు మాయమైనాయట. నగర పోలీసు శాఖవారుతీవ్రంగా దర్యాప్తుజరుపుతున్నారు.

. . .

ఢిల్లీలో పురావస్తువిగ్రహాలమ్మే ఒక అంగడియజమాని దుష్టుపక్క ప్రాంతాల దైవదేవాలయాల్లో విగ్రహాల తలలు విరగ్గొట్టి విదేశీయాత్రికులకు పెద్దమొత్తాలకు అమ్ముతున్న విషయం బయటపడింది. వీనికి ఒకసంవత్సరం జైలుశిక్షకూడా పడింది.

—తరువాత 12-వ పేజీలో



★ గోల్డువాటరీయం–పార్టీల పరిణామం
★ ఫాసిస్టుస్పెయిన్‌తో బ్రిటన్ మంతనాలు
★ డీగాల్–'ఫ్రెంచి ప్రాపంచిక పథకం'
★ మలేషియాకు అమెరికా అభయం

మనం నమిళించే వారంలోని ముఖ్యాంశాలు నాలుగు: గోల్డువాటర్ ప్రభావం, స్పెయిన్‌తో బ్రిటిష్ మంతనాలు, డీగాల్ ప్రకటన, మలేషియాకు అమెరికా అభయం.

గోల్డువాటర్ గెల్వడు. కాగా, రిపబ్లికన్ పార్టీ దీటిపోతుంది. అమెరికాలోని రెండు పార్టీలలో వామకార్యక్రమాన్ని పూర్తిగా ఆమోదించనివారసేకులున్నారు. డెమోక్రాటిక్ పార్టీలోని దాక్షిణాత్యులొందరు, రిపబ్లికన్ పార్టీలోని గోల్డువాటరీయులవేపులు కలిసి ఒకపార్టీగానూ, రి. పార్టీలోని వెల్ఫేర్, రాక్‌ఫెల్లర్‌వంటి పుదారాశయులు, లాబీయిస్టులవంటి దక్షులు, కాబట్ లాడ్జ్ వంటి సమర్థులు డెమోక్రాటిక్ పార్టీని శోషించవచ్చును. అందువలన, గోల్డువాటరీయంమాత్రంగా అట్టిపార్టీపరిణామం రావచ్చును. కాని, ఇందులో ఒకటేదీ వున్నది.

డెమోక్రసీలో ఒకపార్టీ కేవలం సంకుచితంగా, మరొకటి ప్రగతిశీలంగావుంటే అత్యధికసంఖ్యాకులు పురోగామి పక్షాన్ని బలపరిస్తే– అది ప్రతిఎన్నికలో నెగ్గుతూ వుంటే– కడకు వీరవక్షప్రభుత్వం వేళానికి శాశ్వతమైపోతుంది. అందుమూలంగా రెండవపార్టీవున్న ప్రయోజనం వేళానికి వుండదు. దురదృష్టవశాత్తూ సంకుచితపక్షానికి రెండు, మూడుసార్లు ఎన్నికలలో వరసగావచ్చినా, ఇక రాడీల ప్రభుత్వం శాశ్వతమై రెండవపార్టీ క్షీణించిపోతుంది. ఆ పరిస్థితి దుర్భరమైపోతే పురోగామి పక్షాన విప్లవం విజృంభిస్తుంది.

అందువలన, డెమోక్రసీలో రెండు పార్టీలలో భేదాలు ఖండి–ఎడమగా వుండవలెనేగాని ఒకదానికొకటి చుక్కెదురుగా వుండరాదు. ఈకారణంచేత గోల్డువాటరీయం మహోక్షిప్తమైనపరిస్థితినితెచ్చిపెట్టింది.

* * *

గోల్డ్‌వాటర్ ఇంకోదిక్కు తెచ్చిపెట్టినాడు. స్వేచ్ఛకోసం, పరిమితినియంత్రించి, సత్యతను మించి కొన్ని చర్యలు జరిగివానుంచవ్యమని ఆయన ప్రవచించినాడు.


పునరుద్ధరించబడిన శ్రీనగర్–బే (లడక్ ముఖ్యపట్టణం) రోడ్డుమీద మంచుగోడలమధ్య ప్రయాణం సాగిస్తున్న ఒక సైనిక జీపు

బాధల డజను

శ్రీ నారపరెడ్డి

ఏమిపండాయతి రాజిది
ఫాగణాసెగలై రగులుకొన్నవి
పల్లెలన్ని భగ్గుమన్నవి
ప్రజలులా యివి బాధలా?

రవ్వనేతకు చీనినేతకు
వగలు రగిలెను భరతదేశపు
జనపదంబుల మంటలెగసెను
వింతలాయివి వంతలా?

పూల్లపూచే తగలబెట్టిరి
లక్షలాది అభాగ్యజనములు
నిలువనీడయు లేకయుండిరి
గోడుగోడున నక్కటా!

గడ్డివాముల నివ్వబెట్టిరి
పశుగణంబుల కడుపుగొట్టిరి
తోటలన్నీ దుమ్ముజేసిరి
మనుజులేనా దనుజులా!

మంచిసెబ్బర లెరుగనేరని
ఈ అమాయక మూకచేతికి
ప్రభుతనెన్నో ఓటునిచ్చిన
ఫలితమా యిది పాపమా?

నెహ్రూపోయినవాడి దేశపు
గతులు తెల్లగ తెల్లవారెను
పుడమితల్లికి రైతుబిడ్డకు
ఎదలుబాపిరిదెంతఘోరము?

రైతుహక్కును రక్షజేసి
కానినత్యము ప్రజలకిస్తే
నెహ్రూఆత్మకు శాంతియగునని
పల్కిరే యిది నత్యమా?

మాతృదేశపు పంటపొలముల
తన దితాత్మను చల్లగ
విల్లువ్యాపిన దేశభక్తుని
పైన సీ యపవాదమా?

జాతినేతకు దేశమంతటి
స్వార్థముంచే బక్కరైతుకు
తనపొలంబును తనస్వార్థం
బండుచే యిక పాపమా?

జాతిహరుల చేతితోనే
ప్రజలరాజ్యాంగమున నవరణ
పెట్టినారకు మస్తిపెట్టిన
ద్రాక్షఫలములు కావునా?

జాతినేతను ధారపోసిన
జనముకుండెడు దుర్మహార్తము
దట్టనవరణ చేయబోరకను
స్వేచ్ఛ కేయింది అంతమా?

పండలేదుల దాన్యభారము
కాపు జాతికి స్వేచ్ఛనిచ్చిన
గాంధికి శతదింతలోనే
అంతరించిన మాటనిజమా?

కేంద్రమంత్రి మండలిలోకి ఇందిరా గాంధీని ఎందుకు తీసుకున్నట్లు?

ఇండియాప్రభుత్వానికీ, ఇవిపేకానికీ– కాశ్మీర్ విషయంలో – ఎంతదగ్గర చుట్టరికం!

లోగడ షేక్ అబ్దుల్లాను విమానాశ్రయంవద్ద కలుసుకున్నవాళ్ళల్లో విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి వున్నందుకు ఎంతటి గాలిమూరం రేగింది? మళ్ళీ, ఇప్పుడు మన విదేశాంగమంత్రి స్వర్ణ సింగును కాశ్మీర్ పంపుతున్నారు!

కాశ్మీర్ మన గృహమంత్రి శాఖలోనిది కాని విదేశ వ్యవహారమంత్రి శాఖలోనిది కాదు.

లోగడ పాకిస్తాన్ ప్రతినిధులతో చర్చలు సాగించడానికి స్వర్ణసింగ్ దక్షత ఉపయోగించినమాట నిజమే. అంతమాత్రాన విదేశీశాఖ మంత్రిగాకూడా అయనను పాకిస్తాన్‌కేగాక, పాకిస్తాన్‌కూ మనకూ పేచీ వుండే కాశ్మీరుకు పంపవలసించేనా?

* * *

అసలీ స్వర్ణసింగుకు విదేశీమంత్రిత్వం ఇవ్వడం సబబా? మంత్రులు తమలో తాము విడోవిధంగా శాఖలు పంచుకుంటే సరిపోతుందా?

ఇందిరగాంధిని లండన్ పంపిందారే గాని ఆమె కామన్వెల్తుసభలో కూర్చొనే లేదు. రెండవ ప్రతినిధికి అందులో తావు లేదట.

ఇప్పటికి, విదేశీమంత్రిత్వాన్ని ప్రధాన మంత్రి ఇచ్చివేయదలచుకున్నప్పుడు ఇందిరగాంధికి దానిని ఇవ్వకపోవడంలో అర్థ మేమిటి?

కేంద్ర మంత్రి మండలిలో ఇందిరగాంధిని ఎందుకు తీసుకున్నట్లు?

ఆమెకు గట్టిగా తెలిసినవి ఇతరదేశాల వ్యవహారాలు. దేశీయ వ్యవహారాలలోనైనా ఆమె దిట్టరి; పిలిలో ఆమెనలహా మంత్రి మండలికి రానేవస్తుంది. విదేశాంగశాఖ అమెకిస్తేనే, ఆమెమ మంత్రిమండలిలోకి తీసుకున్న ఫలంపాటు.

* * *

ఒక జనపంథ నాయకుడు కాశ్మీర్ నుంచివచ్చి,'అక్కడ షేక్ అబ్దుల్లా పలుకుబడి నున్నగిల్లింది!' అన్నాడు. అబ్బ! కొలంబస్ అమెరికాను కనిపెట్టినంత పనిచేశాడు!

కాశ్మీర్‌స్థాయిలో అబ్దుల్లా ఎన్నడూ ప్రకాశించలేదు. ప్రధానిగా కాశ్మీరాన్ని ఇండియాలో కలిపివేసి, నెహ్రూ తర్వాత దేశానికి ప్రధానిగాపో, లేక కాంగ్రెస్ అధ్యక్షుడుగానో ఆయన శోభించవలసింది. ఆ తరుణాన్ని చేతులారా జారవిడిచినాడు.

ఈసారి, ఇండియా–పాకిస్తాన్ మైత్రిగా ఈయనను గుర్తించి కే. వే. మనప్రధాని అపూర్వమైన అవకాశాన్ని కల్పించాడు. ఆ స్థాయిలో ఒక అంగవేశాడు కాని, ఆ స్థాయిలోనే తనస్థితిని వుంచుకోలేకపోయినాడు. కాశ్మీరంలోకి దిగినాడు. అంతే, దిగజారి పోయినాడు.

తనశక్తిఏమింటి ఎవరు పీ ప్రయత్నమూ చేయరాదు. స్వతహాగాతనశక్తి లేనప్పుడు

వారం...వారం...

దేశద్రిమ్మరి

ఆదార్య వినోబాభావే, జయప్రకాశ్ నారాయణ ఇత్యాది పెద్దల ఆశీర్వచనాలు కలిసి రావడానికి ఒక పరిమితి వున్నదిగదా!

* * *

ఆపార పరిస్థితినిసూచ్చి కేంద్రం, రాష్ట్రాలు సబలు జేయడమేనా, జనానికి తిండి దొరికేమార్గం ఏమైనా వున్నదా, లేదా!

ప్రభుత్వ విధానాలపై ప్రతిపక్షాల విమర్శలను మేము పరిగణించము. ప్రభుత్వం ఏకాక్షి. వీరు పుట్టించువులు. మనకేం లాభం?

లోపరపాటు లేకుండా, పరిస్థితిని మరింత క్షీణింపజేయరాదనే కావ్రత్యం కొద్దీ యింతవరకు ప్రభుత్వం నిదానంగా పరిస్థితిని సమీక్షించింది. 'ఖన' ఎక్కడవున్నదో కనిపెట్టినట్లు ప్రకటించింది. మిగతా కొన్నిచర్యలు జరుపుతానన్నది.

దివరకు, కాంగ్రెస్‌వాదులకు అందోళన ఎక్కువైనది. ఈ సమయంలోనా, ఆదీ నెహ్రూ కాలధర్మం చెందిన అతిరకాలంలోనే, కాంగ్రెస్ అధ్యక్షుని అభినందోత్సవాల సందడం? అనికూడా అంటున్నారు. ప్రతిపక్షాల విమర్శలకేమిచెప్పేది? రాజకీయంగా వారు దానిని సొమ్ముచేసుకున్నారు.

అతి దాతుర్యంతో రాజకీ 'నెహ్రూ గతించిన వెంటనే 17వ సవరణను రాజ్యాంగానికి ప్రతిపాదించినవారికి ఈ సందడం ఒకలెక్కా? ఐనా, చొక్కంలో ప్రవ్యం వెచ్చించలేదుగదా? అంతఆవేశ మెందుకు?' అని వ్యాఖ్యానించి తనపార్టీ ప్రచార ప్రయోజనాన్ని పొందించాడు. అది అయన స్వధర్మం. దానికి మనం ఆక్షేపణ తెల్పుకూడదు.

అడక్కా వుండసీయండి. ప్రజలలోకి

—కొనవ 9-వ పేజీలో

★★★ వాల్టాస్ ★★★
లిస్టర్ (6 HP, 12 HP) క్రూడాయిలు ఇంజిన్లు
3.5 కుబేటు ఇంజిన్లు
వెట్ లాండు పడ్‌లర్సు – (కొంపిదుక్కినాగేళ్ళు)
రెండుటన్నుల బ్రిరుబండ్లు – విక్కో ఎలెక్ట్రిక్ మోటార్లు,
స్ప్రేయర్లు – ఇతర ఆధునిక వ్యవసాయ పరికరములు లభించును
వాల్టాస్ కంపెనీవారిచే
—— అధికారము పొందిన డిస్ట్రిబ్యూటర్లు ——
సరస్వతీ ఏజన్సీస్,
16/10, ఉయ్యాలకాలువవీధి – నెల్లూరు

శ్రీ బ్రహ్మయ్యగారి ఎన్నిక కాంగ్రెస్ 'పీరపూజే'!

విశ్వామిత్ర సృష్టి వంటి కాంగ్రెసువాదులతోసంస్థ, ప్రభుత్వంలోని పదవులు నిండిపోయివున్న ఈ కాలంలో; శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య బోటి నిజమైన కాంగ్రెస్‌వాదికి, స్వాతంత్ర్య సమరయోధునికి, దేశభక్తునికి, జీవిత చరమదశలో అయినా ఒక అధికార పదవిరావడం, అనందాన్ని కల్గించే విషయం. తమ సుఖము, తమ కుటుంబ సుఖము, తమభవిష్యత్తు, తమ కుటుంబ భవిష్యత్తు విషయం కించిత్‌కూడా ఆలోచించకుండా, పదవులకు నస్తిచెప్పి, వుద్యోగాలను వదలుకొని పవిత్ర హృదయంతో స్వాతంత్ర్య సమరాంగణంలో దూకి, తమ వున్నతినేకాక, తమ సంతాన వున్నతినికూడా పీకదిమ్మయం చేసి; స్వాతంత్ర్యానంతరం, ఆ ఫలాలను కార్యార్థులు, అవకాశవాదులైన కాంగ్రెస్‌వాదులు అనుభవిస్తుంటే చూస్తూ, నిర్వేదంతో తమ తెలివితక్కువతనాన్ని తామే నిందించుకుంటూ హృదయభారంతో చెప్పుకునే దిక్కులేకుండావున్న అపంక్యార పాత కాంగ్రెస్‌వాదులకు, తమతరంలోనివారిలో ఒక్కరైనా సత్కరింపబడినందుకు పూరటగా వుండగలదు. శ్రీ బ్రహ్మయ్య శాసన మండలి అధ్యక్షుడుగా ఎన్నికకావడం ఒక విధంగా కాంగ్రెస్ పీరపూజే!

శ్రీ బ్రహ్మయ్య 1920 లోనే కాంగ్రెస్‌లో చేరినవారు. కాంగ్రెస్ సంస్థలో చిన్న పదవి మొదలు పెద్ద పదవివరకు పదిచూచారు. కృష్ణజిల్లా కాంగ్రెస్ కు బ్రహ్మయ్య అధ్యక్షుడైతే, కీర్తిశేషులు దాక్షిణ వట్టాటి కార్యదర్శి; ముప్పయి పింద్రపితం రాష్ట్ర కాంగ్రెసుకు పట్టాభి అధ్యక్షుడైతే, బ్రహ్మయ్య కార్యదర్శి. కడకు ఇప్పుడు, ఇంతకాలానికి వీరాభిమాన్య కాంగ్రెసుకు అధ్యక్షస్థానాన్ని అలంకరించారు. ఈవిధంగా శ్రీ బ్రహ్మయ్య జీవితం కాంగ్రెస్‌లో ఒక భాగమైపోయింది; దానితో పెనవేసుకున్నది. కాంగ్రెస్‌లో వివిధ హోదాలలో వివిధపదవులు పొందిన శ్రీ బ్రహ్మయ్య, ఇంతవరకు పొందిన అధికారపదవి తాలూకాబోర్డుఅధ్యక్షతమాత్రమే! ఇప్పుడు ఈ కౌన్సిల్ అధ్యక్షత!

శ్రీ బ్రహ్మయ్య స్వయంగా రైతు. రైతోద్యమంవల్ల అనక్తికలవారు, అందులో పాల్గొన్నవారు. రైతుకాబట్టే రైతు పదజాలంతోనే మాట్లాడుతారు. మొన్న కౌన్సిల్ అధ్యక్షులుగా ఎన్నికైన



కౌన్సిల్ ఆధ్యక్షులైన
శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య

అనంతరం జరిపించబడిన అభినందనలకు జవాబు చెప్తూ "కొత్త గిత్తలను కలపడం ముపలిచ్చుకు సులభం" అన్నారు. శ్రీ బ్రహ్మయ్య జమీ౯రైతు. అంటే చల్లపల్లి ఎస్టేటులోనివారు. అందువల్ల జమీ౯దారీ రద్దు ఉద్యమంలోకూడా సముచితమైన పాత్ర వహించారు. తద్వారా 'జమీ౯రైతు'కు కూడా అభిమానులుగా, ఆత్మీయులుగా వుండినారు. 1947 లో 'జమీ౯రైతు' స్వంతభవనంలో జరుగుతుంటే కేవలం ఉభయసంజేశంతో కాకుండా, రూ 16 లవిరాళంతో ఆశీర్వదించారు.



కౌన్సిల్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడిన శ్రీ మామిడిపూడి ఆనందం

కాంగ్రెస్‌వాదిగా శ్రీ బ్రహ్మయ్యగారి పోరాటం విశాలరంగంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో సైనాస్థానికంగా వారు తీకొన్నదంతా చల్లపల్లి జమీ౯దారుతో. శాసనసభ ఎన్నికలలో చల్లపల్లి రాజాతో రెండుపార్లు పోటీచేసి ఓడిపోయారు బ్రహ్మయ్య. కాంగ్రెసును ఓడించిన అలాంటి చల్లపల్లి రాజా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రికాగా, కాంగ్రెసిను నమ్ముకున్న బ్రహ్మయ్య మాత్రం మామూలు కాంగ్రెస్ వాదిగానే వుండిపోయిన విచిత్రపరిస్థితి యింతవరకు వుండినది. ఇప్పుడు అది తొలగిపోయింది. పార్టీపరంగా బ్రహ్మయ్య-శివరామ ప్రసాద్‌గారలు ఒక్కటే; కాని వారి హృదయాలు, అనుభవాలు మాత్రం పాతవే కదా! మొన్నటి సమితి ఎన్నికలలో పిరిదువురి విన్నపాత్రలు వీనికి నూతన ప్రాయమేమో!

శ్రీ బ్రహ్మయ్యగారు కౌన్సిల్ అధ్యక్షుడుగాకంటే, మంత్రిగా నియమితులైవుంటే ఎంతో సముచితంగా వుండేదేమో! కౌన్సిల్ అధ్యక్షత పెద్దరికానికి చిహ్నంకావచ్చు. కాని బ్రహ్మయ్యగారివంటి రాజకీయవాది స్థానం మంత్రిత్వమేనని మా అభిప్రాయం. వీరైనా 67 వ వీట అయినా శ్రీ బ్రహ్మయ్యగారు గౌరవింపబడినందుకు మా సంతోషాన్ని వ్యక్తంచేస్తున్నాము; వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

కౌన్సిల్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడిన శ్రీ మామిడిపూడి అనందంగారు, అజ్ఞాతానికి అన్నివిధాల అర్హులు. తండ్రికి తగిన కొడుకనిపించుకున్నవారు. తండ్రి శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు

—రెండవ 11-వ పేజీలో

న్యాయపంచాయతీలు: వాటి అధికారాలు

4
శ్రీ చిమ్మిరి నరసింహారావు
బి. ఏ. బి. ఎల్

అబద్ధపు కేసులు, ఆధారరహితమైన కేసులు పెట్టినపుడు నష్టపరిహారం:—ఇట్లాంటి తప్పుడు కేసులు పెట్టినపుడు న్యాయపంచాయతీ రు. 50/-లు వరకు నష్టపరిహారము ముద్దాయికివ్వవచ్చును. అయితే పిర్యాదికి పూర్తిగా అవకాశమివ్వవలెను.

ఒక న్యాయపంచాయతీ ప్రాంతంలో క్రిమినల్ కేసు జరిగినపుడు ఆకేసు విచారించి రిపోర్టు పంపమని క్రి. ప్రొ. కో. 202 సెక్షను క్రింద న్యాయపంచాయతీకి ఆకేసు పంపవచ్చును. న్యాయపంచాయతీ ఆకేసును విచారించి రిపోర్టు పంపవలెను. యువనేరస్తులను, 16 సంవత్సరముల లోవున్నవారిని శిక్షింపక వదలవచ్చును.

ఒక న్యాయపంచాయతీ ప్రాంతమునకు సంబంధించిన వ్యక్తిగాని తన కార్యమును, విధ్వలను నక్రమముగా పోషింపక అశ్రద్ధ చేసినట్లు ఋజువయినయెడల నెలకు రు. 25/-ల మించకుండా జార్యకు గాని, విధ్వలకుగాని భరణము చెల్లించమని వుత్తర్వు చేయవచ్చును.

సరియైన కారణములేకనే అట్టి వుత్తర్వును వుల్లంఘించినయెడల సెక్షను 198 క్లాజు (3) ప్రకారం న్యాయపంచాయతీ పనులు చేయును, లేదా రు 10/-ల దాక జుల్మానాగాని, చెల్లించని ధనమును బట్టి శిక్షగాని చేయవచ్చును. వీనికి క్రి. ప్రొ. కో. 488, 489, 490 సెక్షన్లు వర్తించును.

ఏ న్యాయపంచాయతీ ప్రాంతమును, పార్టీల మధ్య తగాదాలయే యితరకోర్టులో వున్న కేసు సెట్టవచ్చును. అప్లికేషను పెట్టగానే న్యాయాధ్యక్షుడుగాని, వుపాధ్యక్షుడుగాని అలస్యంలేకుండా వివరములను తీసుకొని అప్లికేషను పెట్టిన దాని సంతకము తీసుకొనును. విచారణకు తొలివాయిదా నిర్ణయించి, అప్లికేషను పెట్టినవానికి, న్యాయపంచాయతీ సభ్యులకు నోటీసుయిచ్చును. ప్రతి అప్లికేషన్‌ను రిజిస్టరులో ప్రత్యేకముగా వ్రాసిపెట్టును. న్యాయపంచాయతీ, అప్లికేషను విన్నతర్వాత ప్రతివాదులకు నోటీసు యిచ్చుచూ సౌమ్యములతో రావలసినదిగా నమ్మన్‌చేయును.

అయితే అప్లికేషను విన్నతర్వాత తగు కారణములు చూపించి వమ్మను పంపకుండానే పిర్యాదును కొట్టివేయవచ్చును. దావా నమ్మన్లు తీసుకొన్నవాది ప్రతివాదులు నకాలములో కోర్టుకురాని యెడల దావాను వారికి వ్యతిరేకము చేయవచ్చును.

క్రిమినల్ కేసులలో ముద్దాయికాని,

—రెండవ 11వ పేజీలో

ఒక్క ఎరువువల్ల రెండుప్రయోజనాలు

రైతులకు ఉభయతారకమైనది అమ్మోనియంఫాస్ఫేటు

కేవలం నత్రజని ఎరువులను మన భూములకు ఉపయోగించినట్లయితే చాలా జాగ్రత్తగా ఉపయోగించాలని పరిశోధన ద్వారాను, అనుభవములవలనా తేలింది. కొన్ని భూములకు నత్రజని, భాస్వరపు పెరుపుల మిశ్రమం ఎంతో బాగా పని చేస్తుంది.

ఈ రెండింటి మిశ్రమం వలన ఎక్కువ పంటలను పండించవచ్చునని మనరైతులు అనుభవంద్వారా తెలుసుకొన్నారు. నేలలోని నత్రజనిని, భాస్వరపులోటును తీర్చి చేయడానికి మనరైతులు అమోనియం నల్ఫేటును, సూపర్‌ఫాస్ఫేటునూ విడివిడిగా వాడుతున్నారు. కాని, వీటిని వేరువేరుగా ఉపయోగించడంవలన రైతు ఎక్కువ ఖర్చు పెట్టవలసివస్తూంది. ఎందుచేతనంటే విడివిడిగా ఎక్కువబస్తాలు కావాలి, గ్రామానికి వీటిని చేరవేయడానికి, అప్లైన చల్లడానికికూడా ఎక్కువ ఖర్చులు అవుతాయి. అమోనియం ఫాస్ఫేటు మిశ్రమాన్ని ఉపయోగించడంవలన ఈఖర్చులు తగ్గడమే కాకుండా అమోనియం నల్ఫేటు, సూపర్‌ఫాస్ఫేటులద్వారా విడివిడిగా కలిగే ప్రయోజనాలు ఈఒక్క మిశ్రమంద్వారా కలుగుతాయి.

అమోనియం ఫాస్ఫేటుద్వారా మొక్కలకులభించే ఆహారం వేరేయితర రసాయనిక ఎరువులద్వారా లభించేదానికంటె ఎక్కువ. ఇది నేలలో కరగినప్పుడు అమోనియా, ఫాస్ఫారిక్ ఆమ్లము నేలకు బాగా పట్టుతాయి. వర్షాలవలన, నీరు పెట్టడంవలన ఇతర ఎరువులవలె దీనిసారము మొక్కలు అందకుండా నేలలో యింకిపోవడంకాని, గాలిలో కలిసిపోవడంకాని జరుగదు. అమోనియం నల్ఫేటువలె ఇది తేమను పీల్చుకొనడంగాని, నిలవవుంచడం వలన గడ్డకట్టుకొని పోవడంకాని వుండదు. ఇంకొక సుగుణం వీమిటుంటే, అమోనియం నల్ఫేటువలె ఇది భూమిలో ఎక్కువ ఆమ్ల గుణాన్ని కలిగించదు. ప్రతి 100 పౌనుల అమోనియం ఫాస్ఫేటుకి, 86 పౌనుల కాల్చిన సున్నాన్ని (కాల్షియంకార్బొనేట్) వాడినట్లయితే ఈ స్వల్ప ఆమ్లగుణాన్ని కూడా తొలగించవచ్చును.

రైతులోకం

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థవారి వ్యాసం

రెండురకాల అమోనియంఫాస్ఫేటు మనకు బజారులో లభిస్తూంది. అమోనియంఫాస్ఫేటు, డై అమోనియం ఫాస్ఫేటు అన్నవి వీటిపేర్లు. వీటిలో మొదటిది అమోస్ఫాస్ అనేపేరుతో బజారులో అమ్మబడుతూంది. ఇది మేలిరకపువంట పండించడానికి, ఎక్కువపంట పండించడానికి ఎంతో ఉపయోగిస్తూంది. రెండవది మొదటిదానివలె అంత ప్రశస్తమైనది కాదు.

100 పౌనుల అమోనియం నల్ఫేటును ఉపయోగించినట్లయితే కేవలం 20 పౌనుల పోషకపదార్థాన్ని మాత్రమే మొక్కలు వీసుకోగలుగుతాయి. తక్కినది వృథాయే. కాని 100 పౌనుల అమోనియంఫాస్ఫేటును ఉపయోగించినట్లయితే మొక్కలు సులభముగా 73 పౌనుల పోషకపదార్థాన్ని వీసుకొంటాయి. దీనిని బట్టి ఇతర రసాయనికపు పెరువులకంటె అమోనియం ఫాస్ఫేటు ఎంత ఉపయోగకరమైనదో సులభముగా గ్రహించవచ్చును.

అంతమంది ఎరువుకంపెనీలే అమోనియం ఫాస్ఫేటును రైతులు దానాదికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్, మైసూరు, బొంబాయి ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, బీహారు రాష్ట్రాలలో నత్రజనికి తోడుగా భాస్వరపు పెరువుని వాడినట్లయితే మంచి ఫలితం కనిపించినట్లు పరిశోధనలద్వారా తేలింది.

అమోనియంఫాస్ఫేటు దాదాపు అన్ని పంటలకూ బాగా పనిచేస్తూంది. ముఖ్యముగా నత్రజనికంటె యిక్కువ ఫాస్ఫారిక్ ఆమ్లము కావలసిన వేరుశెనగపంటకు ఇది బాగా వుపయోగిస్తుంది. ఎక్కువగా నత్రజని కావలసిన తృణధాన్యములకు, పెరుపుపంటకు ఈ ఎరువు వేసినతరువాత నత్రజని ఎరువునుకూడా వుపయోగించుతారు. ఇతరఎరువులవలెనే అమోనియం ఫాస్ఫేటునుకూడా అది వుపయోగించే భూమియొక్క సహజ సారము, పంట రకము, అప్రదేశపు వాతావరణము, వ్యవసాయవిధానము మొదలైన అనేక అంశములపైన ఆధారపడివుంటుంది. అందుచేత అన్నిభూములకూ ఒకే పరిమాణంలో ఎరువునువేయడం మంచిదికాదు. దీనిని యింత పాడవలసినదీ అయాప్రాంతాల వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటర్లనడిగి తెలుసుకొనవచ్చును. ఉదాహరణకి కేరళ రాష్ట్రంలో ఒకఎకరం పరివంటకు వుపయోగించే అమోనియం ఫాస్ఫేటు 200 పౌనులు లేక 2½ మణుగులు. ఇక్కడ

—రెండవ 11-వ పేజీలో

గుంటూరు అదృష్టం!

అప్పటలలో జరుగబోయే ఏ. ఐ. సి. సి. (అఖిలభారత కాంగ్రెస్‌సంఘం) వుణ్యమా అని గుంటూరుపట్టణం పంట పండబోతున్నది. సమావేశంయేర్పాటుకు కాంగ్రెస్ పక్షంగా కొన్నిలక్షలు ఖర్చుకాబోతుంటే; దాదాపు 26 లక్షలవ్యయంతో పట్టణాన్ని మునిసిపాలిటీ ముస్తాబు చేయబోతున్నది.

క్రొత్తరోడ్లనిర్మాణం, ఉన్నరోడ్లను వెడల్పుచేయడం, సిటిసౌకర్యాన్ని పెంచడము, విద్యుత్‌కాంతిని వెదజల్లడం, పొంపొర్లను పిర్యాదుచేయడం...ఒక్కమాటలో, గుంటూరును ఒక దేవేంద్రపురంగా తీర్చే మనిపించాలని చేర్మెన్ శ్రీ వాసుమయ్యగారి ఆలోచన. 'ఈ స్కీములన్నీ పూర్తి అయినతర్వాతచూడండి మా నగర పొందర్యాన్ని' అని అంటున్నారు శ్రీ వాసుమయ్య. ప్రభుత్వం ఈ పొందర్యీకరణకు అవ్యలు, గ్రాంటులు కోరినంత మంజూరు చేసిపీయతుంది.

27 ఎకరాల విస్తీర్ణంలోవున్న స్టేడియంలో ఏ. ఐ. సి. సి. జరుగుతుంది. ముఖ్యమంత్రిగారి నివాసం గుంటూరు. కావున ఈ సమావేశ పిర్వాట్ల కార్యకర్తవంతావు వహించక తప్పదు. అందులో శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు కళాప్రియులు. అందువల్ల గుంటూరు ఏ. ఐ. సి. సి. పిర్వాట్లలో మాత్రం ప్రైవేటుతనంగానే వుండవచ్చు.

ఈ దెబ్బతో గుంటూరు పట్టణం బాగుపడిపోతుంది. అన్నివిధాల దిగిజారిపోయిన నెల్లూరుకుకూడా యిలాంటి సమావేశమేదైనా ఒకటివస్తే బాగుంటుంది.

——

నెల్లూరు

* ఇరువురువిద్యార్థులకు ఒకసంవత్సరం వ్యర్థంజేసిన దొనకొండ మిడిల్‌స్కూల్
* ఆత్మకూరు పోస్టల్ యూనియన్ సభ
* రాపూరు భూమితనఖా బ్యాంకు
* వెంకటగిరి సమితి అధ్యక్షునికి సన్మానం

దొనకొండ మిడిల్‌స్కూలు

దొనకొండ మిడిల్ స్కూలులో 19-7-63 తేదీ ప్రవేశపరీక్షలలో సుర్జ హోజా, మహబూబ్ అను విద్యార్థులు కూర్చున్నారు. పుత్తీర్ణులైనట్లు ప్రకటింప బడింది. అప్పటినుండి స్కూలుకు హాజరవుతున్నారు. కాని అడ్మిషన్సుమాత్రంలేదు. అదేమని అడిగితే పర్మిషన్ రాలేదు అని స్కూలు వాళ్ల జవాబు. విద్యార్థుల తండ్రి ఈ విషయాన్ని 21-1-64 తేదీ ఒకసారి, 1-4-64 తేదీ మరొకసారి డిప్యూటీ ఇన్‌స్పెక్టరు గారికి తెలుపుకున్నారు. 7-4-64 తేదీ సంవత్సరం పరీక్షలకు కూడా ఈ విద్యార్థులు హాజరైనారు. కాని 17-6-64 తేదీ కనిగిరి డి. ఇ. ఓ. గారికి ఈ విద్యార్థుల విషయం చెప్పగోగా, 10-7-64 తేదీ తిరిగి ప్రవేశపరీక్షలలో కూర్చొని, మొదటి ఫారంలో చేరుటకు అనుమతించారట. ఈ విధంగా ఒక సంవత్సరం నష్టమైపోయిందని విద్యార్థుల తండ్రి, రిటైర్డ్ సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ షేక్ మస్తాన్ సాహెబు ఆవేదన.

ఈ విధంగా ఎందుకు జరిగిందో విచిత్రంగావుంది. ఆ విద్యార్థులు అప్పుడు మొదటి ఫారంలో చేరుటకు అనర్హులైతే, ఆ విషయం వారికి అప్పుడే చెప్పివేసి వుండవచ్చుగదా! దీనినిగూర్చి విద్యాశాఖ విచారించడం అవసరం. —మా. క. వి.

సౌత్ మోపూరు స్కూలు

అప్పర్ ప్రైమరీ స్కూలు ప్రారంభోత్సవం 16 తేదీ, వెంకటాచలం సమితి అధ్యక్షుడు (అప్పుడు అవిధంగా పిలువవచ్చునా?) శ్రీ రామరెడ్డి దశరథ రామరెడ్డిగారిచే జరుపబడింది. బి. డి. ఓ. శ్రీ ఎం. శంకరయ్య నాటి సభకు అధ్యక్షత వహించారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పములూరు దశరథరామయ్య అహూతులకు స్వాగతంచెప్తూ, రూ. 1116 లు విరాళమిచ్చిన శ్రీమతి వెంకటసుబ్బమ్మను, స్కూలును తెచ్చిన సమితి అధ్యక్షునికి కృతజ్ఞత వెల్లడించారు. ఈ స్కూలును హైస్కూలుగా వించుకోవలసిందిగా గ్రామస్థులను వక్తలు పుద్బోధించారు. —ఒ. వి.

కందుకూరు దౌర్జన్యం

మురారిశెట్టి వెంకటేశ్వర్లు అను కాంగ్రెస్ కార్యకర్తను 15 తేదీ పట్టపగలు పడిబజారులో స్వతంత్రపార్టీయులు కొట్టారని; అతనికి రక్షణ కల్పించినవారిని దిడి అగ్రజాడు పర్యాపలాడారని, కాంగ్రెస్ వాదులు కోయపడుతున్నారని ఒకవిర్యాదు.

పాతకాలపు దౌర్జన్యాధ్యాయాన్ని కందుకూరు యింకా విడనాడలేదా?

ఉపాధ్యాయుల వీడ్కోళ్లు

సర్రవారి ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. కొండారెడ్డి బదిలీ సందర్భంలో 14 తేదీ వారికి వీడ్కోలు అల్పాహారవిందు జరిగింది.

కొత్తపల్లి (పర్తి శాఖ) హెడ్మాష్టరు శ్రీ పి. జాకబ్ పుద్యోగ విరమణ సందర్భంలో విద్యార్థులు, యువజనులు అల్పాహార విందుతో, నూతన వస్త్రాలతో గురుపూజ చేసారు.

ఈదగాలి కాలని

ఈదగాలి 'శ్రీకాంత్' యానాది కాలని లోకకార్యక్షేత్ర సమావేశం శ్రీ ఈగా వెంకయ్య అధ్యక్షతన జరిగింది. కాలనీలో రెండవ బావిని త్రవ్వించవలసిందని; స్కూలుకు భవనాన్ని కట్టించవలసిందని; హాస్టలును ఏర్పాటుచేయవలసిందని; ఈదగాలి చెరువులో భూములు, సర్వేపల్లి రిజర్వాయరు చేపలుయిప్పించుటద్వారాను, అంబరుచర్ఖా కేంద్రాన్ని ప్రారంభించుటద్వారాను, కాలనీవాసులకు స్థిరమైన జీవన సౌకర్యం కల్పించవలసిందిగా కోరుతూ తీర్మానాలు కావించబడినవి.

పొదలకూరు వీడ్కోలు

ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పాపులర్ డాక్టరు శ్రీ సి. ఎల్. నరసారెడ్డిగారు బి. డి. ఎస్. కోర్సుకు గుంటూరుకుపోవు సందర్భంలో 14 తేదీ సమితి కార్యాలయంలో గొప్ప వీడ్కోలు సన్మానం జరిగింది. శ్రీ కాకాణి రమణారెడ్డి అధ్యక్షతవహించారు. శ్రీనివాసరావు, కామేశ్వరరావు, వి. ఎల్. నరసింహమూర్తి, బి. కృష్ణమూర్తి ప్రభృతులు డాక్టరుగారి ప్రజానురంజకతను కొనియాడుతూ, వారుశేవకోరక శీరదని వెలిబుచ్చిరి. —ఆర్. ఆర్. ఎస్.

శిద్ధనకొండూరు కల్లు

మా గ్రామంలోను, చుట్టుప్రక్కలా కల్లుగిద్దంగులు మితిమీరినవి. వీటితో పోలీసు సంబంధమున్నదంటారు. త్రాగుడుతో దొంగతనాలు ఎక్కువగా వున్నవి. పై అధికార్లయినా అరికట్టుటం అవసరం. —ఒక నాయకుడు.

కల్లూరు స్కూలు ఎన్నిక

హైస్కూలు విద్యార్థి సంఘానికి వి. పీటరు అధ్యక్షుడుగా; ఎం. రమణయ్య విద్యార్థి నాయకుడుగా; ఎల్. వి. కృష్ణయ్య వుపనాయకుడుగా; బి. రాజేంద్రప్రసాద్ సాంస్కృతిక సంఘకార్యదర్శిగ; పి.హెచ్. గురవయ్య విద్యార్థి సంఘకార్యదర్శిగా ఎన్నుకోబడినారు.

వెంకటగిరి సన్మానం

సమితి అధ్యక్షుడుగా పోటీలేకుండా

—కొరవ 11.వ పేజీలో

ఒంగోలు

* వల్లూరు సన్మానం
* కాలేజి ప్రిన్సిపాల్
* మంచినీటి సరఫరా
* కమీషనరు
* అధికారవర్గం

మా విలేఖరి

జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రొండా నారపరెడ్డి, ఒంగోలు-మద్దిపాడు-వల్లూరు సమితుల అధ్యక్షులు శ్రీయుతులు పోతుల చెంచయ్య, మోపర్తి పున్నయ్య చౌదరి, అద్దంకి వెంకటకృష్ణయ్యగారలను వల్లూరు పంచాయతీ సన్మానించింది.

ఈ సన్మానసభలో శ్రీ నారపరెడ్డి మాట్లాడుతూ మూసి ప్రాజెక్టును వెంటనే మంజూరుచేయగలమని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, ఇరిగేషన్‌మంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారలు తనకు హామీయిచ్చారని; ఈ ప్రాజెక్టులవల్ల వల్లూరు, పెళ్లూరు, వాసేపల్లిపాడు, అల్లూరు చెరువులక్రింద మాగాణి సాగుకావడమేగాక, అదనంగా 1200 ఎకరాలు సాగుకాగలదని చెప్పారు. శ్రీయుతులు గుండ్లాపల్లి ఆదినారాయణ, అద్దంకి వెంకటకృష్ణయ్య, పున్నయ్యచౌదరి, జె. శ్రీనివాసరావుగారలు కూడా పుపన్యసించారు. శ్రీ శివరాజు లక్ష్మీనారాయణ వందనసమర్పణం గావించారు.

ఈ సన్మానసభకు పి. వి. ఆర్. హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ చివుకుల కోటీశ్వరశర్మ అధ్యక్షత వహించారు.

ఒంగోలు కాలేజి ప్రిన్సిపాల్ పేరు వీధులలోపడింది. వీరి పరిపాలనలో కుల తత్వం, బంధుప్రీతి ప్రాధాన్యం వహిస్తున్నాయని, అధ్యాపకుల నియామకంలో ఇవి స్పష్టంగా కన్పిస్తున్నాయని ఒక కరపత్రంలో ఆరోపింపబడింది. ఇది 1వ నెంబరు కరపత్రమట. అంటే యింకా రాబోతాయన్నమాట!

విద్యాసంస్థ అధిపతిని కరపత్రాలం

—కొరవ 10వ పేజీలో



కార్యదర్శి శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి సమర్పిస్తున్న కావలి కాళిదాసు కళారాధన సమితి సన్మానపత్రాన్ని అందుకుంటున్న సినీనటుడు శ్రీ రాజనాల. రాజనాల ప్రక్కనున్నవారు కావలి ఆర్. డి. ఓ. శ్రీ అళ్ల పిచ్చయ్య.

కావలిలో కళారాధన

రాజనాలకు సన్మానం : ప్రదర్శన పోటీలలో తెనాలికి ప్రథమ బహుమతులు

నాటక కళకు సంబంధించినంతవరకు కావలి పట్టణం ఒక అదృష్టానికి నోచుకున్నది. కావలి కాలేజి పుణ్యమా అని విశ్వోదయ ఆవరణంలో ఓపెన్ ఎయిర్ థియేటర్ వుండడంవల్ల కావలి బొహ్యాహిర నాటక కళకు వాకస్ఫూర్తి విర్పడ్డున్నది.

కావలి కాళిదాసు కళారాధన సమితి వారు తమ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 17 నుండి 20 తేదీ వరకు నాటికలు, ఏకపాత్రాభినయ ప్రదర్శనల పోటీలు ఆ విశ్వోదయ ఆరుబయలు రంగస్థలంలో నిర్వహించారు. 13 నాటికలు, 3 ఏకపాత్రాభినయ ప్రదర్శనలు జరిగాయి. కార్యక్రమం యెంతో ఆలస్యంగా మొదలు పెట్టినా మధ్యలో అప్పుడప్పుడూ పూల వర్షం మాదిరిగా చినుకులు పడుతున్నా, లెక్కచేయకుండా యీ ప్రదర్శనలు తిలకించడానికి నిత్యమూ వేలమంది ప్రేక్షకులుహాజరయ్యారు. ఇది చూస్తుంటే నాటక కళాభిమానం కావలిలో తక్కువేమీ లేదని పిస్తున్నది. ఏకపాత్రాభినయంలో 'దుష్యంతుని విలాపము' మరీ రసహీనంగా వుండింది.

చివరిరోజు కార్యక్రమానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ సి. బి. గుప్త అధ్యక్షత వహించారు. ఈ నాలుగురోజుల కార్యక్రమాల్లో ప్రత్యేకంగా చెప్పదగినది సినీనటుడు శ్రీ రాజనాలగారిని సన్మానించడం. 20తేదీన కావలి ఆర్.డి.ఓ. శ్రీ అళ్ల పిచ్చయ్య అధ్యక్షతన శ్రీ రాజనాల కల్లయ్యకు సన్మానం జరిగింది. రహదారి బంగళానుండి మంగళవాయిద్యాలతో శ్రీ రాజనాలను తోడ్కొనివచ్చి, వారి పాదాలను కడిగి, చందన పుష్పాలతో వారిని వేదికపైకి ఆహ్వానించారు. ప్రార్థనతో కార్యక్రమం మొదలుపెట్టడానికి ముందే రాజనాలగారికి శాలువా బహూకరించి సన్మానించారు. ప్రార్థనానంతరం అధ్యక్షుని తొలిపలుకుల తర్వాత "తదుపరి కార్యక్రమం రాజనాలగారికి సన్మానం" అని ప్రకటించగా సభికులు ఆశ్చర్యపోయారు,

—కొరవ 10 వ పేజీలో

నిమ్మపండ్లకువిదేశీమార్కెటు — గూడూరుకుపండ్లరసపరిశ్రమ

గూడూరు సభలో మల్లెమాల సుందరరామరెడ్డి, డి. ఎస్. రెడ్డి విజ్ఞప్తులు, సూచనలు

బదిలీ అయిన గూడూరు స్టేషన్‌మాస్టరు శ్రీ ఎల్. మూర్‌గారికి నెల్లూరు జిల్లా నిమ్మపండ్ల ఉత్పత్తి ఎగుమతిదార్ల సంఘంచే ఏర్పాటు జేయబడిన వీడ్కోలు సభ నిమ్మపండ్ల వుత్పత్తి, రవాణా సమస్యలు, ఎగుమతి సౌకర్యాలు మున్నగు సమస్యలకు చర్చావేదిక అయింది.

గూడూరు సుందరమహాల్‌లో ఏర్పాటైన ఈ సభకు మునిసిపల్ ఛైర్మన్ శ్రీ పొన్నలూరు కోటారెడ్డిగారు అధ్యక్షత వహించారు. సంఘ గౌరవాధ్యక్షుడు శ్రీ శ్రీ మల్లెమాల సుందరరామరెడ్డిగారు సదస్యులకు స్వాగతమిస్తూ, పాతికేళ్ల నిమ్మపండ్ల ఉత్పత్తి పరిస్థితులను పర్యాలోకనం చేసారు. రవాణా సౌకర్యాలు, మార్కెటింగు సదుపాయాలు పెరగడంలో నిమ్మపండ్ల ఉత్పత్తికూడా బహుముఖంగా అభివృద్ధి చెందిందని; ప్రభుత్వం కొంత శ్రద్ధతీసుకొని, విదేశాలలో ఎచ్చెచ్చట నిమ్మపండ్లకు గిరాకీవున్నదో తెలిసికొని, ఎగుమతులకు సరైన సదుపాయాలు కల్పించగలిగితే, దేశంలో నిమ్మపండ్ల ఉత్పత్తి పదిరెట్లు పెరుగుటయేకాక, ఎంతో విదేశీ మారకద్రవ్యం లభ్యంకాగలదని వెలిబుచ్చారు.

సభాధ్యక్షులు శ్రీ కోటారెడ్డిగారు సంఘాన్ని పటిష్టమొనర్చుకుంటే ప్రభుత్వంలోకూడా కొన్నిపనులు చేసుకునే అవకాశముంటుందని చెప్పారు. స్టేషన్‌మాస్టరు శ్రీ మూర్ సేవలను కొనియాడారు.

శ్రీ డి. ఎస్. రెడ్డిగారు ప్రసంగిస్తూ, గూడూరులో ఒక పండ్లరస తయారీ పరిశ్రమను (కేనింగ్ ఫ్యాక్టరీ) నెలకొల్పగల్గితే, నిమ్మరసాన్ని తయారుచేసి విరివిగా ఎగుమతి చేయుటకు ఎంతైనా అవకాశమున్నదని, దీనికొరకు ఈ ప్రాంత శాసనసభ్యులు తీవ్రంగా కృషిచేయాలని కోరారు.

శ్రీయుతులు పి. సి. రెడ్డి, సి. వెంకట్రామరెడ్డి, ఎం. శ్రీమన్నారాయణ, ఎం. సుబ్రహ్మణ్యం, బి. సుబ్బారెడ్డిగారలు

—కొరవ 10.వ పేజీలో

కూనిరాగాలు *

'లోకలిస్టు'

హిమాలయాలకు వెళ్లాలి!

హిమాలయాలకు వెళ్ళిపోదామనే కోర్కె నాలో అప్పుడప్పుడూ కలవర పెడ్తుంటుంది. టోసి, చర్చేలోగా హిమాలయాల్ని వొకసారైనా చూస్తొస్తే బాగుణ్ణు అనేకోర్కె మళ్ళీ నాలో రేకెత్తింది, గతవారం వర్తమానసమాజం వారేర్పాటుచేసిన సభలో తమ హిమాలయాల యాత్రానుభవాలనుగురించి ఆంధ్రుడు, శ్రీ యన్వంత సిన్హాగారి వుపన్యాసం విన్న తర్వాత!

గతసంవత్సరం త్రివేంద్రం ఆర్టుగ్యాలరీలో శ్రీ రోరిక్‌గారి హిమాలయా వర్ణచిత్రాలు కొన్నిచూశాను. అవి ఇప్పటికీ అప్పుడప్పుడూ నిద్రలోకూడానన్ను తట్టిలేపుతుంటాయి. అంతటి రసమయమైనవి ఆయనచిత్రాలు. ప్రఖ్యాత హిమాలయ చిత్రకారులు కీ. శే. నికోలస్ రోరిక్‌గారు వేలాది హిమాలయ రంగులచిత్రాలు గీశారు. దేశదేశాలు నివాళులెత్తాయి ఆయన వర్ణచిత్రాలకు. ఆ మహనీయుడు రష్యావాడైనా హిమాలయాల్లో కాపురంచేశాడు. ఆయన చిత్రకళద్వారా హిమాలయాలకు అమరత్వంచేకూర్చారు. అమెరికాలో నేటికీ ఆయనపేరుతో 'రోరిక్ మ్యూజియం' అనే యిరవైఅంతస్థుల భవనంవుంది.

హిమాలయాల్లోను, శ్రీ రోరిక్ కుటుంబంతోను కొంతకాలం గడిపివచ్చిన ఆంధ్రరచయిత, చిత్రకారుడు, నాకు మిత్ర

—కొరవ 10.వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

బి. ఎస్‌సి. సీట్ల అలజడి

ఈ సంవత్సరం వి. ఆర్. కాలేజీలో బి. ఎస్‌సి. సీట్లపంపక తతంగంచూస్తే నూతన సాంప్రదాయం ప్రారంభమైందా అనిపిస్తుంది. బి. ఎస్‌సి. లో వున్నసీట్లు 144. వచ్చిన అప్లికేషన్లు 600 కు పైనే. అందువల్ల ఒక పద్ధతి కనిపెట్టారు మన వి. ఆర్. కాలేజీవారు. బాగా మార్కులు వచ్చినవారినిమాత్రమే చేర్చుకొని పరీక్షలలో మంచిఫలితాలువచ్చాయని చాటుకోవడంలో యేంగొప్పంది? తనుక తక్కువమార్కులువచ్చినవారిని తీసుకొని, వారికి బాగా విద్యగరపి, మంచి పరీక్షాఫలితాలుసాధిస్తే అదిగొప్ప! అదిగాక ఎక్కువ మార్కులొచ్చినవాళ్లకు మిగతా పి కాలేజీల్లో నైనాసీట్లులభిస్తాయి. పాపం తక్కువ మార్కులవాళ్ళకు మనకాలేజీతప్ప మరో గతేముందనేపాపభీతికొద్ది, దయారసంతో తక్కువమార్కులవాళ్లకే సీట్లిచ్చి, ఎక్కువ మార్కులవాళ్ళను, మీ పాడు వదముత్తం పొమ్మన్నారు. ఈరీత్యా యీసంవత్సరం కాలేజీచరిత్రలో ఇది విప్లవాత్మకమైన పరిణామం. పరీక్షాలయితేనేం బి. ఎస్‌సి. సీట్ల పంపకంలోమాత్రం తక్కువ మార్కుల వాళ్ళకు యెక్కువ సీట్లిచ్చి, ఎక్కువ మార్కులవాళ్ళకు తక్కువసీట్లిచ్చినారు.

దీనికి తార్కాణంగా వి. ఆర్. కాలేజీలో జరిగిన ఒక సంఘటననుగూర్చి వినండి– బి. ఎస్‌సి. సీట్లకు కాలేజీముందు లిస్టువేసివున్నారు. విద్యార్థులు పలచ పలచగావున్నారు. అందులో ఒకవిద్యార్థి వినుదుగా బోర్డువద్దకెళ్లి యిట్లా అన్నాడు– 'ఇదొకలిస్టా, ఇదొక సెలక్షనా, నాకు 70 కి పైగా మార్కులొచ్చాయి, సీటు మాత్రంయివ్వలేదు, తుక్కురకంవారికంతా సీట్లుయిచ్చారు, కడుపు మండుతూంది' అని పుద్వేగంగా లిస్టువేసివున్న కాగితాన్ని కాస్త చించాడు. అంతలోకే వాళ్ళుపిల్చి వచ్చి నర్దుబాటుచేసారనుకోండి. ఇదీ ఆ దృశ్యం!

ఇది విన్నతర్వాత ఎంతవరకు నిజమని విచారించాము. మార్కుష్టికి యిట్లాంటివి మరికొన్ని కేసులొచ్చాయి. శ్రీ యం. శివకుమారరెడ్డి అనే అబ్బాయికి సూటికి 88 మార్కులువచ్చాయి. 20 తేది అప్లికేషను యిచ్చాడు. 27 తేది వేసిన లిస్టులోసైతం ఈఅబ్బాయికిసీటివ్వలేదు. ఇతను ఎక్కడో చదివినవాడుకాదు, వి. ఆర్. కాలేజి పి. యు. సి. విద్యార్థే. ఇన్నిమార్కులు సంపాదించుకొని కూడా అదే కాలేజీలో బి. ఎస్‌సి.లో సీటుపొందలేకపోవడంకంటే ఘోరం ఏముంటుంది?.

మొదటిలిస్టు 16 తేది, రెండవలిస్టు 21 తేది, మూడవలిస్టు 27 తేది వేశారు. ఏలిస్టు యెప్పుడువేస్తారో ఎవరికితెలియదు; కాలేజి అధికార్లకుకూడా తెలియదు! అప్లికేషన్లు స్వీకరించేందుకు ఆఖరుగడువేదికో ప్రకటించబడలేదు. ఏవిపద్ధతులపై సీట్లు పంపకంజరిపించాలో యెవరికీ అభిప్రాయంలేదు. ఒక రూలాలేదు, నైమాలేదు. అడ్డదిడ్డంగా సీట్లు కేటాయించారు. రెకమెండేషను వున్న వాడిదే రాజ్యమైపోయింది. అది లేనివాడికి ఎన్నిఅర్హతలున్నా అధోగతేఅయింది. ఇదీ క్లుప్తంగా వి. ఆర్. కాలేజి బి. ఎస్‌సి. సీట్ల పంపకంలోని బండారం. రెకమెండేషన్లకు యెక్కడైనా ఒక హద్దూ పద్దూవుంటుంది. మన దృష్టవశాత్తు అదే యిక్కడ లోపించింది. అందుకే యింతఅల్లరి, అలజడి.

మరో చిన్నవిషయం– సీటువచ్చిందని జీతం కట్టారనుకోండి. మరోచోట, మరో మంచికోర్సులో సీటువచ్చి ఆకాలేజీకివెళ్ళ దలుచుకొని; క్లాసులు ప్రారంభించలేదుగదా, అపెండెన్సుతీసుకోలేదుగదా, కట్టిన జీతం వాపసుయివ్వండని దరఖాస్తు పెట్టుకుంటే యివ్వడం ధర్మం, ఇచ్చివంపించడం న్యాయం, అట్ల వాపసుయివ్వాలని విశ్వవిద్యాలయం పుత్తర్వులుకూడా వున్నాయట. కాని ఈ పుత్తర్వులను ఖాతరుచేయకుండా, కనీసన్యాయాన్ని పాటించకుండా కట్టినజీతాన్ని క్లాసులు ప్రారంభంకాకముందే వాపసుయివ్వమని కోరినప్పుడు యివ్వకుండా నానాయిబ్బందులు పెడుతున్నారనికూడా మాదృష్టికివచ్చింది. ఇంజనీరింగ్ లాంటి సాంకేతికకోర్సులలో సీటువచ్చిన పిమ్మట, కట్టినజీతం వాపసివ్వమనికోరినా యివ్వడంలేదు. ఇది మరీఘోరం.

మరొక హృదయంలేని విషయం - నిరుపేదవిద్యార్థులు పలుగుర్ని అడిగి జీతపుడబ్బులు సంపాదించుకొని రావడములో, గడువుకు ఒకపూట ఆలస్యమైనదని యిచ్చినసీటు నిరాకరింపబడిందట. వున్నపరిస్థితి చెప్పుకున్నా దయకలుగలేదట. 20 తేదికాకుండా, 21 తేది ఉ.వచ్చిన ఒక రాపూరువిద్యార్థికి నిరాకరింపబడిందట. మారుమూల గ్రామంలో వున్న విద్యార్థులు తమకు సీటువచ్చిందని తెలిసికొని రావడంలో కొంచెం ఆలస్యమైతే, అతనికి సీటులేకుండా చేయడం పుచితమా? ప్రిన్సిపాల్‌గారు ఇదివరలో ఇలాంటి విషయాలలో ఎంతో వుదారంగా వ్యవహరించేవారు. పేదసాదల కష్టాలను గమనించేవారు. ఈసంవత్సరం పీరుచేతులు కట్టేసుకోవలసిన అవసరం ఏమి కలిగిందో ఆశ్చర్యం.

ఏమైనా; సీట్ల నిర్ణయంలో ప్రిన్సిపాల్ అన్యతంత్రులై పోవడం; నిష్పాక్షికుడు, నిర్మొగమోటి, ఖచ్చితమైనవాడుగా పరిగణింపబడే కమిటీ కార్యదర్శి ఇలాంటి అపసవ్యపు వ్యవహారానికి అస్కారమివ్వడము వారిరువురివల్ల గౌరవభావం కల మాలోంట్లకు బాధకలిగిస్తున్నది.

స్త్రీలకళాశాల

చరిత్రాత్మకమైన ఘట్టాలన్నీ యిట్లనే ప్రారంభమవుతాయి. పి. యు. సి. క్లాసులతో, దాదాపు నూరుమంది విద్యార్థినులతో, ఒక పురాతన నివాసభవనంలో శ్రీమతి దొడ్ల కౌసల్యమ్మగారిపేర అతినిరాడంబరంగా ప్రారంభం కాబోతున్న వృథశ్వ స్త్రీలకళాశాలకు ఉజ్జ్వలమైన భవిష్యత్తు వుంటుంది - తప్పకవుంటుంది - సందేహంలేదు. ఈ స్త్రీల కళాశాలకు తొలి ప్రిన్సిపాల్‌గా శ్రీమతి పిళ్ళారిసెట్టి రత్నావతిగారు వచ్చి బాధ్యత తీసుకున్నారు. అడ్మిషన్లు ప్రారంభించారు. ఒకటిరెండురోజుల్లో క్లాసులుగూడా ప్రారంభంకాబోతున్నాయి. ఇతర స్త్రీ లెక్చరర్ల నియామకంగూడా జరిగిపోయింది. గుంటూరునుంచి ఆర్. సీతాలక్ష్మి ఇంగ్లీషుకి, శ్రీకాకుళంనుంచి శ్రీమతి ఇం ద్ర మాత తెలుగుకు, హిందీకి బి. సుగుణ, ఐచ్ఛికాల కి అనం ప్రభావతి, కెమిస్ట్రీకి బి. సక్కుబాయి, ఫిజిక్స్‌కు కనకదుర్గావతిగారలు నియమితులైనారు.

వి. ఆర్. కాలేజినుండి 105 అప్లికేషన్లు యిక్కడికి బదిలీచేశారు. ఇదిగాక మరో పది-పదిహేనుదాక క్రొత్త దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం 100 మందికిమాత్రం అవకాశమున్నదంటారు. కాని, ఈ సంవత్సరం అందరిని చేర్చుకోకుంటే ఇబ్బందే. లైబ్రరీకి రూ. 5000 లు మంజూరు చేయబడింది. ఫర్నిచర్ వగైరాలకుకూడా నిధులు కేటాయించబడ్డాయి. స్త్రీలకళాశాల కాబట్టి క్రమంగా సంగీతం, చిత్రలేఖనం, శిల్పం, నాట్యం వగైరా లలితకళా శాఖలలో నాల్గో ప్రారంభానికైనా ఈ కళాశాల నెల్లూరు నారీమణులకు విద్యగరిపే ఒక మహాసంస్థగా రూపొంద గలదని ఆశిద్దాం.

బెజవాడ రామచంద్రారెడ్డి గారికి పుత్రికాశోకం

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి కడగొట్టు కుమార్తె శ్రీమతి పద్మావతమ్మ 20 తేది అకాలమరణానికి గురియైనదట. పద్మావతమ్మ శ్రీ దొడ్ల శరత్ కుమారరెడ్డిగారి భార్య, పాండురంగారెడ్డిగారి కోడలు. 1963 జూలై 16 తేది వివాహం కాగా, 1964 జూలై 20 తేది మృత్యువాత పడినది. మరణానికి మూడు రోజుల ముందు శస్త్రచికిత్సద్వారా జననమందిన ఆడబిడ్డ బాగున్నది.

బహు సంతానవంతులైన శ్రీ రామచంద్రారెడ్డి దంపతులకు ఈ వృద్ధాప్యంలో కడుపుశోకం కలుగడం విచారకరం. పుత్రికాదుఃఖ శోకాబ్ధిలో మునిగివున్న వారికి మాసానుతాపం తెలియజేస్తున్నాము.

ఆశ్చర్యం కల్గించిన మంత్రి ఆలపాటి

పూర్వకాలంలో తమ రాజ్యంలో ని మంచి చెడ్డలను స్వయంగా తెలిసికొనుటకు విక్రమాదిత్యునిలోటి రాజులు మారువేషంలో ప్రజలమధ్యకు పోయేవాళ్లట. ఇప్పుడు మన ప్రజా మంత్రులుకూడా అప్పుడప్పుడు ఆ సాంప్రదాయాన్ని అనుసరిస్తుంటారు. ఆమధ్య పోస్టల్ శాఖా మంత్రిగా కీర్తి శేషులు కిద్వాయ్ ఒక నగరంలో పోస్టాఫీసుకుపోయి క్యూలో నిల్చొని అచ్చటి పరిస్థితిని తెలుసుకున్నాడు. ఇటీవల ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రిణి శ్రీమతి సుచేత కృపలానీ ఒక రేషన్ షాపుకుపోయి అక్కడి పరిస్థితులు గమనించింది. మొన్న మన దేవాలయాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య రెండోమనిషికి తెలియకుండా నేరుగా నెల్లూరు రంగనాయకులపేట ఆలయానికి వచ్చిదిగి, లెక్కపక్కా అంతా రెండు గంటలసేపు పరిశీలించిపోయారు. వారితో కూడా దేవాలయశాఖ కమీషనర్ శ్రీ నారాయణ శెట్టిగారుమాత్రం వుండినారు. ఇదే విధంగా శ్రీ వెంకటరామయ్య తిరుపతిలో మహంతుల మఠాన్ని, కాళహస్తి ఆలయాన్ని కూడా హఠాత్తుగాపోయి పరిశీలించివచ్చారట.

28 తేది రంగనాయకుల ఆలయాన్ని సందర్శించినతర్వాత, శ్రీ ఆలపాటి, ట్రావెలర్సు బంగళాలో కొందరు పత్రికా విలేఖరులను కలుసుకొని;24 తేదినుండి ఆలయం లెక్కలు వ్రాయలేదని; 65 పుట్ల మక్తా ధాన్యం వసూలుకాకుండా నిల్చిపోయి వున్నదని; రూ. 273-33 లు రొక్కం లేదని; అద్దుకు సంబంధించిన ఆ నేక ఓచర్లు లేవని వెల్లడించారట.

హఠాత్తుగా మంత్రిగారు – కమీషనరు ఆలయానికి రావడంతో, ఎగ్జిక్యూటివు ఆఫీసరు హడలిపోయినట్లున్నది– అడిగినవి చూపించడంతప్ప, సంజాయిషీ చెప్పుకునే మనస్థిమితంకూడా అతనికుండినట్లులేదు. మంత్రిగారు రంగనాయకులపేటకు రాకముందు వేణుగోపాలస్వామి ఆలయానికి కూడా పోయారని, కాని అచ్చట ఎవ్వరూ లేరని తెలుస్తున్నది. మంత్రిగారి ఈ హఠాత్ రాకకు కారణం ఏదైనా ఫిర్యాదు అందివచ్చునేమోనని కొందరి అనుమానం. కాని రాష్ట్రంలో దేవాలయపాలనకు 'షాక్ ట్రీట్‌మెంటు'గా మంత్రిగారు ఇలాంటి హఠాత్పర్యటనలను పుద్దేశించి వుండవచ్చునని, రంగనాయకులపేట రాకకు ప్రత్యేక కారణం వుండకపోవచ్చునని అంటారు. ఆలయ అధికార అనధికార పాలకులలో చాల కాలంగా విభేదాలు, ద్వేషాలు వుంటున్నవి కాబట్టి మంత్రిగారి పర్యటనను మనం ఏ పుద్దేశ్యాన్నయినా పూహించుకోవచ్చు.

శ్రీ గోపాలరెడ్డిగారి కావ్యపఠనం

5-8-64 తేది సాయంత్రం 6 గంటలకు జమీన్‌రైతు భవనంలో, ఆంధ్ర సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు తాము తెనిగించిన శాగూరు రచనలను పఠిస్తారు.

నందగోపాలరెడ్డి బదలీ

నెల్లూరు దేవాలయశాఖ అసిస్టెంటు కమీషనరు శ్రీ దేవిరెడ్డి నందగోపాలరెడ్డిగారు గుంటూరుకు బదలీచేయబడి, వారి స్థానంలో బాపట్లనుండి శ్రీ నూరయ్యగారు నియమించబడినారు.

గజిటెడ్ హోదాగల అధికారిని వారి స్వంతజిల్లాలో నియమించకూడదనే నియమం ఒకటున్నది. అది ఎంతదూరదృష్టితో, వివేకంతో, పాలనాపటిష్టతాశయంతో ఏర్పరుపబడినదో, ఆ నిబంధనకు విరుద్ధంగా జరిగే ఇలాంటి నియామకాలవల్ల రుజువవుతుంటుంది.

చీకటిలో కామాక్షమ్మ!

ప్రఖావంగల దేవతగా వేలాదిభక్తులను ఆకర్షించే జన్నవాడ కామాక్షితాయి ఇరవై రోజులనుండి చీకటిలో వున్నదట. అంటే దేవస్థానంలో విద్యుద్దీపాలు లేవన్నమాట. ఇటీవల, కనెక్షన్ల ఆబందరవల్ల ఒక వ్యక్తి స్విచ్‌వేయబోయి, షాక్ తగిలి దేవాలయంలోనే దుర్మరణం పాలయ్యాడని, దేవాలయంలోని తీగలను సరిచేయించేవరకు విద్యుద్భాక సరఫరాను నిలుపుదలచేసిందని; ఇంతవరకు అవి బాగుచేయించబడడంకాని, సరఫరా పునరుద్ధరింపబడడం కాని జరగలేదని; భక్తులు చీకట్లో ఇక్కట్లు పడుతున్నారని తెలుస్తున్నది.

దేవాలయంలో ఈ ప్రమాదం జరిగిన సమయంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు లేడట. అప్పుడు లేకపోతేపోయాడు, తర్వాతైనా వెంటనే లోటుపాట్లను సరిదిద్దించి, లైట్లు వేయించకూడదా? ఏమోకాని, వీరిపట్ల మాత్రం ఎవ్వరికీ సద్భావంలేదు. ఆలయ పాలనకూడా అసంతృప్తికరంగా వున్నదంటారు. ఇటీవల ఈ దేవస్థానం మేనేజింగ్ ట్రస్టీగారుకూడా రాజీనామా యిచ్చారట.

గృహవసతి, నీటిసౌకర్యము, తగిన ప్రచారమువుంటే ఈ దేవాలయ ఆదాయం ఎంతగానో పెరిగే అవకాశముంటుంది. ఇది కేవలం స్థానిక ప్రాధాన్యంకల ఆలయం కాదు. రాష్ట్రంలోనూ, రాష్ట్రేతరంగానూ కూడాప్రసిద్ధిచెందినది. ఇటీవల ఒక మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగారికుటుంబంవచ్చి అమ్మణ్ణిని సేవించిపోయారు. ఇదేవిధంగా నిత్యం ఎందరో వస్తుంటారు. ఇలాంటి ఆలయానికి అచ్చటే నివాసముంటూ, భక్తి శ్రద్ధాసక్తులు కలిగినవ్యక్తిని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా నియమించడం బాగుంటుంది.

గ్రామోద్యోగుల సభ

ప్రభుత్వం ఏర్పరచే జిల్లాకౌన్సిల్‌కు, జిల్లా గ్రామోద్యోగసంఘ అధ్యక్ష కార్యదర్శులుకాక, మరొకముగ్గురు సభ్యులను ఎన్నుకొని కలెక్టరుగారికి సూచించుటకు, జిల్లా గ్రామోద్యోగసంఘ జనరల్ బాడీ సమావేశం ఆగస్టు 17 తేది మ. 3 గంటలకు నెల్లూరు సెంట్రల్‌బ్యాంకు భవనంలో జరుగుతుందని, అందరూ తప్పక హాజరు కావలసిందని శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డిగారు ప్రకటిస్తున్నారు. ఈ సమావేశంలోనే నూతనకార్యవర్గ ఎన్నికకూడా వుంటుందట.

తాలూకా సంఘాలన్నీ కూడా 15-8-64 తేది సభలుజరిపి, డివిజనల్ కౌన్సిలుకు సభ్యుని నిర్ణయించి, సదరు తీర్మానాలను వెంటనే తమకు పంపవలసిందిగాకూడా శ్రీ చంద్రశేఖరరెడ్డి కోరుతున్నారు.



యస్వంత సిన్హా

'మనమూ వొకసారి హిమాలయాలను చూసొస్తాం'' అనే ఆసక్తిని సభికులలో రేకెత్తిస్తూ మాట్లాడారు శ్రీ యస్వంతసిన్హాగారు, గతవారం గురు, శుక్రవారాల్లోవర్ధమాన సమాజంవారు టౌన్‌హాలు గ్రంథాలయంలో యేర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ.

శ్రీ యస్వంత్ సిన్హా చాల విచిత్రమైన మనిషి. డెబ్బయ్యోపడిపయస్సులోవున్నా వొక వింత చలాకీ హారిలో గోచరిస్తుంది. శ్రీ సిన్హా అంగ్రపులు, అయితే భారతీయుడుగా జీవిస్తున్నారు. మిలిటరీలో కొంతకాలం పనిచేశారు. కలియుగ భీమ కే. వే. కోడి రామమూర్తిగారి సర్కస్ కంపెనీలో కొంతకాలం తిరిగారు. సాము గరడీలు నేర్పుతూ మరికొంతకాలం జీవించారు. కాంగ్రెస్‌వుద్యమంలోనూ కృషిచేశారు. ప్రధానంగా యాత్రికుడుగా ఆయనజీవితం అమూల్యమైంది. దేశమంతా బాగాతిరిగి నట్లున్నారు. మొన్నటిసభలో తన హిమాలయ యాత్రానుభవాలనుగూర్చి వొక ప్రత్యేకమైన హాస్యమయ ధోరణిలో ప్రసంగించారు. మానస సరోవర యాత్రను గూర్చి తన్మయీభావంతో, పరవశులై యెన్నోవివరాలు చెప్పారు. వీరి మొదటి రోజు సభకు స్త్రీలు కూడా విశేషంగా వచ్చారు. నెల్లూరు స్త్రీజనానికి యాత్రపట్ల విశేషంగా ఆసక్తివున్నదేమో బహుశా.

రెండవరోజు సభలో యోగాసనాలు కూడా ప్రదర్శించారు. యస్. పి. సి. కి బదులుగా విద్యార్థి దశనుండి కొన్ని యోగాసనాలు సాధనచేయించడం జాతీయ సంప్రదాయానుగుణంగా వుండడమే కాకుండా జాతి ఆరోగ్యాభివృద్ధికి సైతం దోహదకారి గావుంటుందని వీరి వుద్దేశ్యం.

మొదటిరోజు సభకు వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి; రెండవ రోజుసభకు శ్రీ ముంగమూరి వెంకటసుబ్బారావుగారలు అధ్యక్షత వహించారు. వర్ధమానసమాజ కార్యదర్శి శ్రీ పి. వి. రమణారెడ్డి వందనసమర్పణం గావించారు.

సుబ్బరాయుడుతోటలో "సుబ్బరాయుడు"

విచిత్రం, సుబ్బరాయుడుగారి తోటలో సాక్షాత్తు ఆ సుబ్బరాయుడే వెలిసివున్నాడని, నెల్లూరు ఆడంగులంతా గుంపులు గుంపులుగా చూస్తున్నారనీ, చుట్టూ ప్రదక్షిణాలు, పూజ-పునస్కారాలు చేసి వస్తున్నారనీ ఒకవదంతి బయలుదేరింది. ఇంతకూ విషయం ఏమిటయ్యాఅంటే; కామాటివీధికొనన కుక్కలగుంటలో మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ వేలూరి సుబ్బరాయుడు తోటలో ఒక గుమ్మడిచెట్టు; ఆ గుమ్మడిచెట్టుకు తీగలు; అందులో ఒకతీగ పెడల్పుగా అయిపు పాములాగా పడగ లెత్తుతున్నట్లు ఆయిదారడుగుల యెత్తున లేచివున్నాయి. గుమ్మడిచెట్టుకేంది నాగుపాముతేంది, ఇదేదో దైవమహాత్మ్యమని, ఆ తోటలో అద్భుతం అదిశేషుడే వెలిశాడనీ నెల్లూరు నెరజాణలు, ఆడంగులు, పిల్లా మేకా అంతా తండోపతండాలుగా వెళ్ళి చూస్తున్నారు. ఒకపూజారికూడా ప్రత్యక్షమయ్యాడక్కడ–ప్రక్కన ఒక హుండీ పట్టుకొని!

ఇది నిజంగా అసాధారణమైనవిషయం.

—కొరవ 7-వ పేజీలో

గూడూరు సన్మానవిందులో కళాశాల ప్రస్తావన

"3 లక్షలు వసూలుచేసి నాచేతి కివ్వండి. నేను కళాశాల తెస్తాను"–శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డి.

శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డి, శ్రీ సిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డిగారల గౌరవార్థం; సౌమ్యుడు, సహృదయుడైన శ్రీ బండి వేణుగోపాలరెడ్డి గోగినేనిపురం ప్రక్కనున్న పొన్నలూరు నగరంలో 27 తేది రాత్రి గొప్ప విందుచేసారు. వచ్చుటవరలినట్లున్న నేత్రానందకరమైన 'లాజా', అహ్లాదకరమైన చల్లనిగాలి, కర్ణపేయమైన సంగీతం, మధురమైన ద్రాక్షపానీయం, ఆత్మీయమైన శ్రీ వేణుగోపాలరెడ్డిగారి పరామర్శ, పెద్ద–చిన్నలతోకూడిన అతిథిగణంతో జరిగిన ఈ 'బఫే' విందు బ్రహ్మాండంగా వుండినది.

విందుకుముందు అభినందనసభ జరిగింది. సర్వప్రియుడైన డాక్టరు బెజవాడ రామచంద్రరావుగారు అధ్యక్షత వహించారు. పొన్నలూరిని, సిద్దారెడ్డిని, సభాధ్యక్షుని వస్త్రిదు పూలమాలలతో సత్కరించి, ఆహూతులందరికీ స్వాగతం చెప్పాడు శ్రీ వేణుగోపాలరెడ్డి. శ్రీయుతులు నెలబల్లి సుబ్బారెడ్డి, గండవరం రామచంద్రారెడ్డి, మల్లెమాల సుందరరామరెడ్డి, కోడూరు సుబ్బరామరెడ్డి, అల్లారెడ్డి శ్యామసుందరరెడ్డిగారలు వీరరాఘవరెడ్డి–వెంకటకృష్ణారెడ్డిగారలను అభినందిస్తూ మాట్లాడారు. వక్తలందరూ గూడూరు కళాశాల విషయాన్ని ప్రస్తావించి, వచ్చే సంవత్సరానికైనా కళాశాల స్థాపించబడుటకు దీక్షతో కృషిచేయవలసిందిగా ముఖ్యఅతిథులిరువురికి వినతిచేశారు. ఆ విషయంలో హామీ యివ్వవలసిందిగాకూడా కోరారు. మైకావ్యాపారం క్షీణిస్తున్న దృష్ట్యా, ప్రత్యామ్నాయంగా యితర పరిశ్రమలు నెలకొల్పి, నిరుద్యోగ సమస్యను నివారించి, గూడూరును పారిశ్రామిక నగరంగా అభివృద్ధిచేయుటకు తీవ్రప్రయత్నం చేయవలసిందిగా విజ్ఞప్తిచేశారు. శక్తిహీనమైన విద్యుచ్ఛక్తి సరఫరా విషయంకూడా ప్రస్తావించి, తన్నివారణకు ప్రయత్నించవలసిందిగా కోరారు.

శ్రీ వీరరాఘవరెడ్డి సన్మానానికి కృతజ్ఞతతెల్పుతూ, కళాశాలవిషయం ప్రస్తావించి గతంలో జరిగినకృషిని సమీక్షించారు. తాము లక్షరూపాయలు వాగ్దానం చేసి, అందులో 50 వేలు బ్యాంకిలోకట్టి, అవిరామంగా కృషిచేసినా ఎవ్వరూ సహకరించలేదని; ఇప్పుడు కళాశాలకు తాను చేయిగలిగించేదిలేదని; శ్రీ శ్యామసుందరరెడ్డివంటి యువకులు ముందుకువచ్చి, మూడులక్షలు వసూలుచేసి తనచేతికిస్తే, ప్రభుత్వఅడ్డంకులేమీలేకుండా కళాశాల తేగలనని చెప్పారు. శ్రీ వెంకటకృష్ణారెడ్డి కాలేజివిషయాన్ని వదిలేసి, ధన్యవాదములుమాత్రం చెప్పారు.

ఈ విందు సమావేశంలో గూడూరు కాలేజీకి గట్టి పునాదులు పడతాయని; ఇరువురు శాసనమండలి సభ్యులవుండేగాక, ఇతర పెద్దలనుండికూడా విరాళాల వాగ్దానాలు టకటక వినిపిస్తాయని ఆశించిన సభ్యులకు తీరని ఆశాభంగం కలిగింది. గూడూరుకు కళాశాల ప్రాప్తం వున్నదో లేదోమరి! —మా. వి.

సమితుల పునః పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

వున్న సమితులకు మాత్రమే పరిమితం కాబోదని, ఇక అన్ని సమితులకు సంబంధించిన లోటుపాట్లు సర్దుబాటుచేయవలసినదనే ఒత్తిడి రావచ్చునని, అప్పుడు ఇది తిరుగా పెద్ద సమస్య అయిపోగలదని మంత్రులు కొందరు వెలిబుచ్చారట. ఒకవేళ పునఃపరిశీలన జరిపించాలనుకుంటే, ఏ మంత్రికి సంబంధించిన జిల్లావిషయం ఆ మంత్రికి అప్పగించడం బాగుంటుందని కూడా సూచించారట. ఒకవేళ పునఃపరిశీలన జరిపి కొన్ని సర్దుబాట్లుచేసినా, అది కొందరికి అసంతృప్తికరంగా వుండవచ్చునని, అప్పుడైనా కోర్టులకుపోయే అవకాశం ముండకపోదని, అందువల్ల తిరుగా ఎవరైనా కోర్టులకుపోయి, కోర్టు ఏదైనా ఆదేశిస్తే, అప్పుడు తదనుగుణంగా సవరించడం అభిలషణీయమనే అభిప్రాయం వ్యక్తంచేయబడిందట. గతంలో మంత్రులకు అప్పగించినందువల్ల కలిగిన అనుభవం దృష్ట్యాను, పునః పరిశీలనకు కొందరు మంత్రుల వ్యతిరేకతదృష్ట్యాను, ముఖ్యమంత్రికూడా పునః పరిశీలనను విరమించుటకే అంగీకరించారని, తత్ఫలితమే మంత్రివర్గ నిర్ణయమని చెప్తున్నారు.

అందువల్ల ఎన్నికలు జరగకుండా నిల్చిపోయిన క్రొత్తసమితులన్నిటికీ అగస్టులో ఎన్నికలు జరిగిపోతాయి. ప్రభుత్వం 6 తేది గజెట్లో నోటిఫై చేస్తుందని, 22 తేది ఎన్నికలు జరగవచ్చునని భావించబడుతున్నది. జిల్లాపరిషత్తుల ఎన్నిక కార్యక్రమంకూడా ఆగస్టు ఆఖరులో వుండవచ్చునంటున్నారు.

మొత్తానికి, పునర్విభజనలో కొన్నిసమితులలో అక్రమాలు జరిగాయని తాను గుర్తించి, వాటిని సవరించి తిరుగా వివాదాలుతలయెత్తకుండాచేయడం సముచితంగా వుండగలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వ్యక్తిగతంగా అభిప్రాయపడినా, కడకు తన సహచరుల ఒత్తిడికి వారు లొంగిపోకతప్పలేదు. ముఖ్యమంత్రి తాను అభిప్రాయపడినట్లు పునఃపరిశీలన జరిపించి, మరీ అక్రమాలు జరిగిన వాటి విషయంలోనైనా న్యాయం చేకూర్చివుంటే, వారి ప్రతిష్ఠ, వారి ప్రభుత్వప్రతిష్ఠ యినుమడించివుండేది.

జిల్లాపరిషత్తులు, పంచాయతీసమితుల చట్టానికి శాసనసభగావించిన సవరణకు గవర్నరు ఆమోదంతెలుపడమే తరువుగా, తమతమ సమితుల పునర్విభజనలో జరిగిన అక్రమాలను హైకోర్టుదృష్టికితెచ్చి న్యాయం పొందాలని ఎదురు చూస్తుండిన కొందరు, ప్రభుత్వ పునఃపరిశీలన కార్యక్రమ ఫలితాలకొరకు యెదురుచూస్తుండినారు. ప్రభుత్వం పునఃపరిశీలన ప్రయత్నాన్ని విరమించిందికాబట్టి, చట్టసవరణకు గవర్నరు 26 తేది తన ఆమోదముద్ర వేశారుకాబట్టి, ఇక కొందరు తిరుగా కోర్టుల కెక్కవచ్చునని వూహించబడుతున్నది. కొందరు కోర్టులకుపోయినా ఒకవేళ కోర్టుఉత్తర్వులమూలంగా అయా సమితులఎన్నికలు నిల్చిపోవచ్చుగాని, మును పటివలె మూకుమ్మడిగా అన్నిసమితులకు ఎన్నికలు జరగకపోవడమంటూ వుండకపోవచ్చు.

సమితుల పునఃపరిశీలన కార్యక్రమం ప్రారంభంకావడంతో, బహుశా కలెక్టరు ప్రభుత్వంకోరినవివరాలను పంపకముందే, నెల్లూరుజిల్లాకు సంబంధించి శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు మ్యాపులు తదితర వివరాలతో హడావిడిగా హైదరాబాదుకుచేరుకొని, ముఖ్యమంత్రి తదితరులను కలుసుకొని తమ వాదాన్ని వివరించి, పునర్విభజనను తాయవరచవలసిందిగా కోరినట్లుంది. వీరు పంచాయతీరాజ్ కమీషనరు వగైరాలనుకూడా కలుసుకున్నారట. ఎంతవరకు నిజమోకాని, గూడూరు సమితి అధ్యక్షుని స్వగ్రామమైన వరగలి గూడూరుకంటే కోటకే దగ్గరగా వుంటుందని వీరు వివరించారని, కాని ప్రభుత్వంవద్ద మ్యాపులను పరిశీలించుట ద్వారా ఈవాదంలోని అసంబద్ధతను తదధికారులు గమనించారని చెప్తున్నారు. శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిని కలుసుకున్నపుడు, గూడూరు కోట వగైరాలకు సంబంధించి ఏవైనా సర్దుబాట్లుజేసినా తమకు ఆక్షేపణలేదని, మిగతావాటిజోలికి పోవద్దని కోరినట్లు, ఈ క్రొత్తవాదం ముఖ్యమంత్రికి కొంత ఆశ్చర్యాన్ని కల్గించినట్లు కూడా చెప్తున్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారి పోకముందు, శ్రీ చంద్రశేఖరరెడ్డి, మరికొందరు శాసనసభ్యులతోకలసి ముఖ్యమంత్రి వగైరాలను కలుసుకున్నప్పుడు వారినుండి శ్రీ చంద్రశేఖరరెడ్డికి సుముఖమైన వాతావరణం కనుపించలేదని, అందువల్లనే పునఃపరిశీలనలో కోటసమితి రద్దయి, నాయుడుపేట సమితి తిరుగా ఏర్పడుతుందని వారు నెల్లూరులో కొందరికి చెప్పడంకూడా జరిగిందని అంటున్నారు. వీరు మంత్రులను, వున్నతాధికార్లను కలుసుకున్న సమయంలో ఒక్క గూడూరు సమితికి సంబంధించేకాక; ఆత్మకూరు, వరికుంటపాడు వగైరాలకు సంబంధించికూడా మార్పుండగలదని వూహించబడుతుండినది.

పునఃపరిశీలన విరమించబడి, పునఃర్విభజనైనసమితులకు ఎన్నికలు జరుపుటకు ప్రభుత్వం నిర్ణయించిందికాబట్టి, నెల్లూరు జిల్లాలో నిల్చిపోయిన 11 సమితులకు (సూళ్లూరుపేట, కోట, గూడూరు, రాపూరు, పొదలకూరు, ఆత్మకూరు, వింజమూరు, ఉదయగిరి, కావలి, బుచ్చి, కోవూరు) ఈ నెలాఖరులోగా ఎన్నికలు జరిగిపోగలవు.

పెనాల్టీల విధింపు

(మొదటి పేజీ తరువాయి)

న్యాయం చేకూర్చగలనని రివిన్యూమంత్రి హామీయిచ్చినట్లుకూడా తెలుస్తున్నది.

రివిన్యూమంత్రి చెప్పిన ఉత్తరువు నెల్లూరుకలెక్టరుకు చేరిందోలేదో తెలియదు. ఏమైనా ఇక ముందుజరిగే జమాబందులలో ఎక్కువ పెనాల్టీలు విధించకుండడం కాక, ఇప్పటికే విధించబడిన వాటివిషయములో వాటిని రద్దు చేయడం అవసరం. లేకుంటే అంతపెద్ద మొత్తాలు రైతులు చెల్లించలేరు. అది తీవ్రఅలజడికి దారితీస్తుంది. ఈ పెనాల్టీల విధింపు విషయంలో శాసనసభ్యులందరూగూడా తగిన కృషి చేయుడం బాగుంటుంది. శ్రీ ఆనం సంజీవరెడ్డి ఈ విషయములో యిదివరకే ఒక పత్రికాప్రకటన చేసివున్నారు.

హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకొనే హక్కు ప్రజలకుంది. ఈ విధంగానే ఇతరమంత్రుల ఆశ్రితులకుకూడా ప్రభుత్వ ఆర్థికసహాయం లభించిందని విని కిడిగావున్న సందర్భంలో ఈ విషయాల గూర్చి సమగ్రమైనవిచారణ అవసరం.

రెండవ విషయం: ప్రభుత్వంకాని, ప్రభుత్వం నెలకొల్పిన కార్పొరేషన్లుకాని, ఋణాలు, ఇతరరూపాల్లో ఆర్థికసహాయం చేసేటప్పుడు, తాముకూడా కొంతపెట్టుబడిపెట్టి, మిగతా అవసరాలకోసం ప్రభుత్వంనుండి ఋణం తీసుకోవడం సామాన్యంగా జరుగుతుంది.

మంత్రి చెన్నారెడ్డిగారి భార్యా సుతుల యాజమాన్యంలోకల ఈ సంస్థలకు అసలువున్న పెట్టుబడి ఎంత? ఏ రేపైనా స్వయంగా పెట్టుబడిపెట్టారా? లేక భూమి కొనడానికి, ఫ్యాక్టరీ భవన నిర్మాణానికి, అందులో యంత్రాలకూ ఋణాలు తీసుకున్నట్టే, వాటి నిర్వహణకోసం మరికొంత సహాయం కావాలని ప్రభుత్వాన్ని అర్థించవచ్చును. ఆసలు ఈ డెవలప్‌మెంటు కార్పొరేషను ఏఏసంస్థలకు ఎంతెంత ఋణాలు యిచ్చింది, ఏకారణాలపైన, ఎలాంటి షరతులకు లోబడి యిచ్చిందో కూడా దర్యాప్తు జరపాలి.

ఈ దర్యాప్తు శేషాచలపతిగారు తమ విజలెన్సు కమిషనుద్వారా జరిపించడం అవసరం. అలాచేయమని ప్రభుత్వం కమిషనును కోరడమే సహజం. ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు తమ మంత్రివర్గం కీర్తి ప్రతిష్ఠలకోసం యిలాంటి దర్యాప్తు జరిపించడం అవసరం. ఇటీవల ఖాదీబోర్డువారు గత రెండుసంవత్సరాలలో కొన్ని లక్షలు ఋణాలు యిచ్చారనీ వీటిలో చాలాభాగం వసూలు కావలసి యున్నాయనీ, ఈ చెన్నారెడ్డిగారే కొన్నాళ్ల పూర్వం విధానమండలిలో వేరొకప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు. కనుక ఈ విషయంలోకూడా విచారణ జరగాలి.

మంత్రుల భార్యలు హఠాత్తుగా పారిశ్రామికవేత్తలై పోవడం ఏమంత అరుదు కాదు ఈ రోజుల్లో. ఒరిస్సాలో, పంజాబ్‌లో ఇలాంటివి చాలా వుదంతాలు జరిగాయి. అవి ఇంకా పెద్దఎత్తునకూడా జరిగాయి. అదే అడుగుజాడల్లో, కాస్త చిన్న ఎత్తున మన మంత్రుల భార్యలు, వారికి అనుకూలురు, ప్రజాధనంతో తమ ఆర్థిక అభ్యున్నతికి కృషిచేసుకుంటున్నారు. అది లోనే అరికట్టకపోతే, ఈ జాఢ్యంముదిరి, ప్రజాస్వామ్యానికే ముప్పను తేవచ్చును.

నెల్లూరు ముచ్చట్లు

(6వ పేజీ తరువాయి)

ఒకరకంగా వింతే. నేనూ వెళ్ళి చూశాను. తీగ వెడల్పుగా నాగుపాములుగా వుండడం నిజమే, అడంగులు రావడమూ నిజమే, పూజారి వుండడమూ నిజమే, పూజలూనిజమే, హుండీవుండడమూ నిజమే - ఇవన్నీ నిజమే. అయితే అదృష్టవశాత్తు నా ప్రక్కన వృక్షశాస్త్రజ్ఞుడు వి. ఆర్. కాలేజి లెక్చరర్ శ్రీ పద్మనాభరావుగారుకూడా వున్నారు. 'ఏమండీ మీవృక్షశాస్త్రం ప్రకారము ఇదంతా ఏమి ఉంటారు?' అని వారినడిగాను. ఆయన దీన్నిగురించి శాస్త్రమేమి చెప్తున్నదీ విపులీకరించారు. ఆ శాస్త్రాంశాలను వచ్చే వారం ముచ్చటిస్తాను. ఈలోగా ప్రజల్లో వున్న మూఢవిశ్వాసాలను అట్లనే వుండనిస్తాం. మూఢవిశ్వాసాలనేవి అంత త్వరగా పోవుగదా!

మరదాను: ఇలాంటి గుమ్మడినాగుల వింతే కొన్నేళ్ల క్రితం పాతపోస్టాఫీసు రోడ్డులో కృష్ణసినిమా ఆవరణంలోకూడా జరిగినట్లు జ్ఞాపకం. అప్పుడూ జనం పోర్లబడిచూదారు.

భలేపని చేశాడు, వెంకటాచలం అధ్యక్షుడు!

వెంకటాచలం సమితిఅధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి భేషైన పని చేశాడు.

తన స్వగ్రామంలో వున్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఇటీవల కూడా దాదాపు నాలుగువేల రూపాయల మందులు వచ్చాయి. కాని నిత్యం మందులు లేవనే మాటే; చీటీ వ్రాసిచ్చి తెచ్చుకోమనడమే; కడకు హాస్పిటల్ వుద్యోగులకుకూడా ఇంజక్షన్ జామందులులేవు! ప్రతిఒకరినుండి ఫిర్యాదులు, ప్రతిఒక్కరిలో అసంతృప్తి. ఔట్‌పేషంట్ల సంఖ్య చాల తగ్గిపోయింది, డెలివరీల సంఖ్య మట్టిగిందిపోయింది, ఇజాపేషెంట్లూ అరుదైనారు. స్వగ్రామం కాబట్టి దశరథరామరెడ్డికి ఈ పరిస్థితి చికాకు, చిరాకు కల్గించింది. డాక్టరు గారికి స్వయంగా చెప్పాడు; కంఠశోషే ఫలితమైంది. వదంతులనుబట్టి కారణం వూహించుకున్నాడు. 27 తేది, హాస్పిటల్‌ప్రక్కనే లాటసాటిగా సాగుతున్న ఒక మందుల అంగడికి పోయి, మునసబు సమక్షంలో, మందులన్నిటినీ స్వాధీనం జేసుకొని, ఒక పెట్టెలోపెట్టి సీలుజేసి, కొందరివద్ద స్టేట్‌మెంట్లు రికార్డుజేసి, పై అధికార్లకు రిపోర్టు చేసాడు. ఈ రిపోర్టు పర్యవసానం ఏమవుతుందోకాని, ఆ డాక్టరుగారు మాత్రం గుట్టుగా అక్కడినుండి బదలీ చేయించుకున్నారని వదంతి.

ఈ మందుల అవినీతి వ్యవహారాలకు అతీతమైన హాస్పిటలు ఒక్కటైనా వుంటుందో లేదో అనుమానమే. రోగుల బాధానివారణకు, ప్రాణదానానికి వుద్దేశింపబడిన మందులను వారికి వుపయోగించకుండా అమ్ముకోవడం కసాయితనానికి తీసిపోదని. ఇలాంటి వాటివల్ల ప్రభుత్వ ఆస్పత్రులకు పోవాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. ఆస్పత్రులలో జరుగుతున్న ఈ అవినీతిని నిర్దాక్షిణ్యంగా అరికట్టడం అవసరం.

ఈ విషయంలో శ్రీ దశరథరామరెడ్డి తీసుకున్న చొరవ, సాహసము సంస్తవనీయమైనవి; ఆదర్శప్రాయమైనవి. ఇంతమంచిపని చేసినందుకు దశరథ్యను అభినందిస్తున్నాము.

బల్లవోలులో పట్టపగలు ధాన్యందోపిడి

గూడూరుతాలూకా బల్లవోలులో 28తేది వుదయం 7 గంటలప్పుడు మద్దాళి రామమూర్తికి సంబంధించిన 14 పుట్ల ధాన్యం దోపిడి చేయబడినట్లు రిపోర్టుచేయబడింది. రామమూర్తి 24 పుట్లధాన్యాన్ని కూటుకట్టివుండినాడని, అందులో 14 పుట్లను ఎత్తుకపోయారని అంటున్నారు.

పంచాయతీఎన్నికలవైషమ్యాలతో, ఓడిపోయిన దువ్వూరు వెంకటసుబ్బారెడ్డి సోదరులు ఈ పనిచేయించివుంటారని తద్వ్యతిరేకవర్గంవారు అనుమానం వ్యక్తంచేస్తున్నట్లు, ఐ. పి. కో. 379 క్రింద కేసు రిజిస్టరుచేయబడినట్లు తెలుస్తున్నది. గూడూరు ఎ. ఎస్. పి. శ్రీ కె. గజాననజా, కోట యస్. ఐ. శ్రీ పి. సత్యనారాయణరావు బల్లవోలుకు పోయివచ్చారని, దర్యాప్తు జరుగుతున్నదని తెలుస్తున్నది. ఈ సందర్భంలో ఇంతవరకు అరెస్టులేమీ జరిగినట్లు లేదు.

మద్దాళి రామమూర్తి ప్రస్తుతం వేమారెడ్డి రామచంద్రారెడ్డి వర్గీయుడని; ఇదివరలో ఈ వర్గంలోనేవుండి తర్వాత చంద్రశేఖరరెడ్డిగారి వర్గానికి మారిన ఈ వెంకటసుబ్బారెడ్డిని ఈసారి పంచాయతీలో ఓడించారని; ఆ ద్వేషంతో ఈ దోపిడి జరిగివుంటుందని ఆ వర్గంవారి అనుమానం. ఇటీవల ఈ దువ్వూరు వెంకటసుబ్బారెడ్డి ఎక్కడో ఎరువుకొని తెచ్చుకోబోతే, రామచంద్రారెడ్డి వర్గీయులు వార్లమ్మంగా అడ్డగించి, తోలుకోకుండాచేశారని, ఆ వైషమ్యాలుకూడా ఇరువర్గాలమధ్య వున్నవని అంటున్నారు. వెంకటసుబ్బారెడ్డివర్గంకూడాదోపిడీకిసంబంధించినట్టి ఆరోపణతో పోలీసుకు వేరొకరిపోర్టు యిచ్చివున్నదంటారు.

పోలీస్ విచారణ ఏమి తేల్చుతుందో చూద్దాం. —మా. వి.

సిటిమట్టం

నెల్లూరు అనకట్టపైన	1. 7 అ.
సంగం అనకట్టపైన	1. 6 అ.

జనవాణి

నెల్లూరు బస్‌స్టాండు బండెలద్ది

పూర్వకాలం రాజులు పిలిచిన ఊళ్లలో అప్పుడప్పుడూ వారు మనిన చిహ్నాలు అగుపడుతుంటాయి— రాతిగారు స్నానమాడిన కోనేరని, రాజుగారు జలక్రీడలాడిన కొలనని, ఇది గుఱ్ఱాలద్దొడ్డని, ఇది మల్లులు ఱుస్తీపట్టిన గరిడీయని, ఇది పట్టపురాణి పూజామందిరమని— ఏవేవో వాటిపేర్లంతా చెప్పతుంటారు — పడిపోయిన రాళ్లగుట్టలను, శిథిలమైన నివాసములనూహించి.

అలాగే తెల్లదొరలు మనలను పాలిన కాలంలో, ఇప్పుడు నెల్లూరులోవున్న ఆత్మకూరు బస్‌స్టాండులోపల, ఒకవైపున కట్టబడివున్న ఒక బండెలద్దివున్నది. దాల వరకు శిథిలమైపోయింది. అందులో యెంత కాలాన్నుండో బండెలేదు, గాడ్దులేదు. దిక్కులేనివారు పడి దొర్లాడుతుంటారు.

ఈ బండెలద్ది యిచ్చట వుండటం దాల అనర్థం. బస్సులు స్టాండులోపలికి పచ్చేటప్పుడు యీ బండెలద్ది దాల అడ్డముగా వుంటున్నది. దీని వల్ల బస్సులు తిరుగలేక, తిరుగలేక పడుములుపడిగి లోపలికి వెళ్లుతవి. ఈ అసౌకర్యంవల్ల ప్రమాదాలుకూడ జరిగివున్నవని తెలుసు. కాని నిరుపయోగమైన యీ బండెలద్దిని యింకా యిక్కడ యెందుకువుంచారో తెలియకున్నది.

నెల్లూరు —ఒక డ్రైవరు.

★

సెకండరీ పాఠశాలలు

సెకండరీపాఠశాలల్లో ఐది దినముల సంఖ్య 220 కి పెంచుతూ ప్రభుత్వంచేసిన నిర్ణయం పెద్ద నంచలనంకల్గించింది. ఇందువల్ల విద్యార్థుల విద్యాస్థాయి మెరుగవుతుందని ప్రభుత్వం భావిస్తున్నట్టుతోస్తుంది.

ఇదివరకు ఐదిదినములసంఖ్య 180 మాత్రమే. విద్యాప్రమాణం వుపాధ్యాయులకు, విద్యార్థులకు పని ఎక్కువచేసినందువల్ల పెరగదు. మానసికశాస్త్రరీత్యా అది తప్పుకూడా.

కొందరంటారు ఐది దినములసంఖ్య పెంచినందువల్ల క్రమశిక్షణా రాహిత్యానికి పరిష్కారమార్గమని. ఇదీ అంత సమంజసంగాకనిపించదు. విద్యార్థి రోజుకు 5 గంటలకాలంమాత్రమే వుపాధ్యాయుల దృక్పథ్లో, పాఠశాల వాతావరణంలో వుంటున్నాడు. ఈ కొత్తవుత్తర్వుప్రకారం మరొక అర్ధగంటకాలం ఎక్కువవుంటాడు. మిగిలినకాలమంతా తలిదండ్రులు, బంధువులపరివారము, స్నేహితులమధ్య వుంటున్నాడు. దీన్ని యివరైనా అంగీకరించక తప్పదు. ఈవరిస్థితి కాగుపడాలంటే ఎంత వ్యయానికైనాసిద్ధి ప్రతిపాఠశాలకు ఒక వసతిగృహంయేర్పరచి, పాఠశాలలోదదివే ప్రతివిద్యార్థి విధిగా హాస్టల్లోచేర్చబడితే బాహ్యపరిస్థితులకు కొంచం అతీతంగా వుండగలుగుతాడు. ఇతర ఆనారోగ్య వ్యానంగాలులేకుండా క్రమశిక్షణాబద్ధుడై వుండేందుకు అవకాశముంటుంది.

ఇక వుపాధ్యాయుల విరామసంగతి— ప్రస్తుత విద్యావిధానంప్రకారం వుపాధ్యాయుడు నెలనరి 'స్లిప్ బస్తులు' జరిపి వాటిని దిద్దవల్సివుంటుంది. ఇది విద్యార్థికి ప్రయోజనకారిగావుండాలంటే పిల్లల అవాబువత్రాలను క్రమంగాదిద్ది, లోపాలను వారికి వివరించాలి. కాంపోజిషన్‌వుత్తకాలు, రికార్డులు, చెక్కువుత్తకాలు యివన్నీకూడా దిద్దాలి. వీటన్నిటికన్నాకూడా క్లాసుపివరేషన్ వుండనేవుంది. ఇదివరకు శని,ఆదివారాలు బడివుండేదికాదు. ఆ వ్యవధిలో కాంపోజిషన్‌వుత్తకాలు, రికార్డులుదిద్దే అవకాశముండేది. ఇప్పుడు శనివారంకూడా వుంది. ఇందువల్ల శనినిలో బాహ్యం బరుగుతూవుండడం, తీరుబడివున్నపుడు అది కారులతృప్తికోసం అక్కడక్కడ ఎరసిరాగుర్తులతో వుత్తకాలు నింపడం పరిపాటయింది. ఇందువల్ల విద్యార్థులను యింత వరకు న్యాయంకల్గుతుందో అ భగవంతుడికే ఎరుక.

విద్యార్థులలో విద్యాస్థాయి తగ్గిపోడానికి బడిదినాలసంఖ్య దాలకారణంగాని, ఈ క్రిందకనుపర్చినవి దాలవరకు కారణాలవుతాయి.

1. వివరీతమైన సిలబసులు: ప్రతి పాఠ్యపుత్తకంలోను బోధించాల్సిన పాఠాల సంఖ్య జాస్తయినందున బోధన సక్రమమైనపద్ధతిన జరగడంలేదు.

2. గైడువుత్తకాల వుపయోగం: వీటిపై ఆధారపడి విద్యార్థులు తరగతులందు శ్రద్ధ చూపడం తక్కువవుతుంది.

3. మాతృభాష మొదలైన ముఖ్యమైన పాఠ్యభాగములను బోధించడానికి అర్హత లేని (Un-Qualified) అనుభవంలేని వుపాధ్యాయుల నియామకం.

4. బోధన పరికరముల కొరత: చాల పాఠశాలల్లో కనీసం చేశబాలుకూడాలేవు.

5. తరగతిబలగము యెక్కువకావడం.

6. ఉపాధ్యాయుల అకారణ అనమయ బదలీలు.

7. పాఠశాల నిర్వహణమందు గ్రామ ప్రముఖుల అసమంజసమైన జోక్యము.

కనుక ఈ లోపాలన్ని పవరించబడితే విద్యాప్రమాణం పెరగడానికి యింతైనా అవకాశముంటుంది. కేవలం బడిదినాల సంఖ్య పెంచినంతమాత్రాన ఫీమికాదు. చెన్నపల్లిపాళెం. జి. ఏసుపాదం.

★

గ్రేడు II హిందీపండితుల దుస్థితి

గ్రేడు II హిందీ పండితుని కనీస యోగ్యతలు—

1. హిందీయోగ్యతః ప్రవీణ-ప్రచారక్.

2. సామాన్యయోగ్యతః మూడవ ఫారము.

3. జీతంః రూ 80-4-100-5-150 లు.

4. పీరియడ్లుః వారానికి పనిచేయాల్సిన పీరియడ్ల నియమంలేదు.

అంటే మిడిల్‌స్కూలులో వారానికి నాలుగుపీరియడ్లున్నా గ్రేడు II పండితుని నియమిస్తారు. పైచెప్పిన జీతమిస్తారు. (ఉదా. గూడూరు జి. వ. స్కూలులో గ్రేడు II పండితునకు 30 పీరియడ్లు) పని పెరిగినా జీతంమాత్రం పెరగదు.

గ్రేడు II హిందీపండితుడు, హిందీ యోగ్యతతోబాటు ఎస్. ఎస్. ఎల్. సి.; పి. యు. సి; బి. పి. పాసైనా గ్రేడు II గ్రేడు II గానే వుండాల్సిందే. యోగ్యతలు పెరిగినా జీతంపెరగదు. కనీసం ఆద్యాన్ను యింక్రిమెంట్లుకూడా యివ్వరు.

హిందీపండితులకు వరకం వేశేలేదు. అలనాడు ఇంగ్లీషువారు ఇంగ్లీషుభాషను మవచేశంలో ప్రవేశెట్టి మనలను గుమాస్తాలుగా తయారుచేసినారు. ఈ నాడు దక్షిణభారత హిందీ ప్రచారకసభ, మదరాసువారు హిందీప్రచారంపేరుతో హిందీ పండితులను తయారుచేసి వరకకూపంలో త్రోస్తున్నారు. వేలసంఖ్యలో ప్రతిపీడా హిందీపండితులు తయారవుతున్నారు.

పి. యు. సి., బి. వీ., ఎం. పి. డిగ్రీ లున్న హిందీవారిని ప్రచారకసభవారైనా తీసుకొని, తమ సభలోగాని, తమ అధీన మందున్న విద్యాలయాల్లోగాని నియమించి, తగిన వేతనమివ్వకూడదా? ఎక్కువ యోగ్యతగలవారు మాకెందుకూ, ప్రభుత్వాన్నడగండి అంటారు.

సారాంశం: హిందీ బదవడమంటే హిందీ చెప్పడానికే. అదీ ఎంతకు? నయాపైసకు! ఇదీ నేటి హిందీపండితుల స్థితి!

గూడూరు. తాటి సుబ్బయ్య ఎం. పి.

★

"జనగణమన"

విశ్వకవి రవీంద్రుని చే విరచితమై, అశేష కారతావని జాతియగీతమైన "జనగణమన"ను సినిమాతియేటర్లలోకూడా పాడించడం ముదావహమే. దేశభక్తిని యింత జవకచేసినింది ప్రభుత్వం! ఈ రూపేణా సినీప్రేక్షకజనాన్ని దేశభక్తి ప్రపూరితులుగాచేయాలని ప్రభుత్వం పులాటపడింది. అయితే ఆశించినఫలితం వమ్మయిపోయింది. బలవంతాన దేశభక్తిని తమనెత్తిన రుద్దుతున్నట్లు ప్రేక్షకులు భావిస్తున్నారు.

మొదట ఒక స్లయిడువేస్తారు— జాతియ గీతం ఆలాపించునపుడు (బుద్ధిగా) లేచి నిలుచుండమని, హాలులో పొగత్రాగరాదు అన్నట్లుగా. కాని సినిమా ఆఖరుఘట్టాల లోనే అందరు లేచినిల్చుని గేటుబయట వుంటారు. తెలుగు సినిమా ముగింపులు మనవాళ్లకు బాగా అవగతంకనుక, సినిమా పూర్తిగాకముందే, 'శుభం' పలుకకముందే, ముగింపును పూహించి వెళ్లిపోతారు త్రోసుకొంటూ. "జనగణమన"

—కొరవ 10-వ పేజీలో

కాల మహిమ

శ్రీ సురభి నరసింహము

ఎన్నియుగములు గడచిపోయినో?
ఇంకెన్ని యుగములు మరలిపోవునో?
ఎవ్వరెఱుగుదురోయి దిత్కమ!
ఎన్నశక్యమె! కాలమహిమము॥

ఎన్నిశోకులు అరిపోయినో?
ఎన్నిరీతులు మారిపోయినో?
కాలగర్భమునందు దాగిన
కథలనెవ్వరు చెప్పగలరిల?

ఎన్నిపూవులు విరిసి మురిసెనో?
ఎట్టితావులు చెనలవర్చెనో?
ఒక్కనిమునుమె, ఒక్కయుగమై!
రిక్కవోలిక రాలిపోయెను॥

రాజరాజుల పాలనమ్ములు,
రాగజీవుల భావనమ్ములు,
సాగెనెన్నియు తరతరమ్ములు,
అగెనవియును కాలనియతికి॥

ధీరహృదయులు, దివ్యపురుషులు,
దీప్తినొందిన శుభదివమ్ములు,
ఎందునిలిచెనో? ఎవటకలిసెనో?
ఎఱుగసగునే! కాలతత్త్వము॥

ప్రళయ వరుపుల బరువుబాధలు,
మతులకలచెడి ముగ్ధగాథలు,
కాలకరవాలంపుటండుల
ఎన్నిపొంగెనో! ఎన్నిత్రుంగెనో?

మతికి శాంతియు, మహికి కాంతియు,
నతమనఃకల్గును సమయరీతిని,
మనలపిలెడి క్షణసమూహమె
మనకుతెలియని యేండ్లగడవును॥

పెనుతుపానులు పెచ్చురేగిన,
కనుల నశ్రువు లేఱులైనను,
కాలదక్రము సాగిపోవును
కరుణకలదో! లేదో! ఎఱుగము॥

ఎండవానలు, మెండుగాలులు,
వేడియూర్పులు, వింతకూర్పులు,
మాటిమాటికి మారుచుండును
మహితగాథలు దాచుచుండును॥

ఎల్లజీవుల జీవితమ్ముల
కాలపురుషునిచేతి దండము
కొలుచుచుండును, వినుగునొండక
కలవరింతల గూర్చుచుండును॥

వ్యధలె కథలై, కథలె సుధలై,
మధురదాబోర్మికలనురేపగ,
మంచిహృదయమె, మంచిసమయము,
మనుజకోటి వరప్రసాదము॥

అలలయురవడి నెగిరిపొంగెడి
కాలవాహిని వృత్యమందున,
రాగదోలలు, సుడులరవళులు,
ఊగుచుండును, మ్రోగుచుండును॥

సాధనంగతి కళాధార,
నన్నుతంబగు కాలయాపన!
విధుబుమానిన వ్యర్థజీవికి,
విభుబుంగము కాలగమనము?

కలసివచ్చెడి కాలమందున
గర్జిభోదయ మనతకెక్కును,
కలదివైచెడి కాలమందున
కడకు చీమయు విషమ్మగక్కును॥

లోకమంగళ ధ్యేయనిరతియు,
కార్యసాధన క్రమరీతియు,
భావనందోహమ్ము విరియగ,
జీవితమ్మున కృపసొమ్ము॥

గతము తలపట వెఱ్ఱితనమని
హితము నరయుచె మేలిగుణమని,
కాలమెప్పుడు హెచ్చరింపను
కలత వలదని పలుకరించును॥

అగుమాగుము కాలమా! యని
అలమటించుట హాస్యమేయగు,
చేయదలిచిన దిన్నవనియును
చేసివైచుట మనకుధర్మము॥

కాలగతిలో మెలగుజీవులు
ఎల్లపుడు దానులె కాలనియతికి,
ఎల్లప్రాణులు జగతినణువులు
ఎల్లశక్తులు సిబిబడగలు॥

ఎట్టికార్యము చేసియుంటిని!
ఏమికార్యము చేయనుంటిని!
అనుచు కాలము గడపినవ్యక్తె
అమృతమ్మగు ఫలువతెలియును॥

పండుటాకులు రాలిపోవుట,
పల్లవమ్ములు మొలకలెత్తుట,
కష్టసుఖములు కలుగుచుండుట
కాలగతిలో సహజధర్మము॥

కాలనర్తన మింద్రజాలము,
కనులగప్పును ఘనులశ్రేష్ఠను,
కాలవర్తన మరయశాలము,
గమ్యమేమిటొ తెలియశాలము॥

దానపీరులు, ధర్మధీరులు,
దయాశూరులు, కళామూర్తులు
ఎచటశేగిరో? ఎచటదాగిరో?
ఎఱుగశక్యము కాదుయేరికి॥

ఒక్కనాటి 'అమీరు' శ్రేకము
ప్రక్కరోజు 'ఫకీరు'గానగు
ఒక్కనాటి కళావిభవము
ప్రక్కరోజున కలలదృశ్యము॥


ఆదరమ్ములు, ఆగ్రహమ్ములు,
అధికారిక గర్వబలములు,
కాలగతిలో బుద్బుదమ్మై
కలవరింతల గూర్చుచుండును॥


రాగశోకల, శోకవిపుల
సమవిధంబున చూడగల్గిన,
కాలగమనము కథలచెప్పెడి
కావ్యవనమై కళలజూపును॥

కాలవాహిని సీదులాడుచు
గమ్యమెఱుగని ఓఱమిత్రమ!
తెలిసికొంటివి! కాలమహిమను,
తెనువబూనుము, తెన్నుజూడుము॥

ఓయిమిత్రమ! సడువు మింపుకు,
జీవితమ్మున భయమునొందకు,
జయమునొందుము విజయగీతిక
జగతివెలయగ యశమునొందుము॥

——





పరిశ్రమ భవిష్యత్తు

కేంద్రప్రభుత్వం సినిమా పరిశ్రమాభివృద్ధికి దోహదకారిగా వుంటున్నదో లేదోగాని, అధికవసూలుమాత్రం ఈ సినిమా పరిశ్రమను గుంజివేస్తున్నట్టున్నది. విదేశీ మారకద్రవ్యం సంపాదించే విషయమటుంచినా, దేశంలో కేంద్రప్రభుత్వాదాయంలో రెండవదిగా వుంటున్నది.

మనదేశంలో 1963 సంవత్సరంలో 299 కథాచిత్రాలు తయారైనవి. 1962 సంవత్సరంతో పోల్చిచూస్తే చిత్రనిర్మాణం తగ్గుముఖంపట్టిందా అనిపిస్తుంది. 1962 లో నిర్మాణమైనచిత్రాలు 320. దేశస్థాయిలో చిత్రనిర్మాణవిషయంలో మద్రాసు మొదటిదిగా నిలుస్తుంది. మద్రాసులో 142 చిత్రాలు తయారుకాగా, బొంబాయిలో 113 చిత్రాలు, కలకత్తాలో 44 చిత్రాలు తయారైనవి.

ఇక భాషలవారీగాచూస్తే హిందీచిత్రాలు 88, తమిళం 55, తెలుగు 46, బెంగాలి 38, కన్నడం 22, మరాఠి 15, మలయాళం 13, గుజరాతి 6, పంజాబి 4, రాజస్థాని 3, అస్సామి 3, ఒరియా 2, భోజపురి 2, ఇంగ్లీషు 1, కొంకణి 1 నిర్మాణమయ్యాయి.

1962 లో నిర్మాణమైన తెలుగుచిత్రాల సంఖ్య 54 మంది 1963 లో 46 కు దిగజారింది.

ఇక సినిమాలద్వారా విదేశీమారకద్రవ్యం సంపాదించేవిషయమై కేంద్రప్రభుత్వం అధ్వర్యంలో యిటీవలనే 'భారతీయ సినిమా ఎగుమతి కార్పొరేషన్' అనేసంస్థ యేర్పడి, ఎగుమతి మార్కెట్టులో భారీయెత్తున డిస్ట్రిబ్యూటర్లుగా యేర్పరచాలని చూస్తున్నది. అమెరికాలో 6 భారతీయ సినిమాలు ప్రదర్శించేందుకుగాను ఎన్నిక చేసింది. ఈర్పుబరోపాదేశాల్లో మరో ఆరు చిత్రాలు ప్రదర్శించేందుకు యిన్నికచేస్తున్నది. ఇంకా యితరదేశాలలోకూడా ప్రదర్శనమార్కెట్లపై అన్వేషణ జరుపుతున్నది.

ప్రస్తుతం భారతీయసినిమాల ఎగుమతి ద్వారా 1 కోటి 70 లక్షల రూపాయలదాకా ఆదాయంవస్తున్నది. అయితే దేశీయంగా సంవత్సరానికి 50 కోట్ల రూపాయల ఆదాయమువుంటూ, 300 చిత్రాలదాకా నిర్మాణము జరుగుతూవుండే ఈ భారీపరిశ్రమ ద్వారా ఇంతస్వల్పమైనవిదేశీమారకద్రవ్యం రావడం విమంత గొప్పేమికాదు. అభివృద్ధి పథాత్ర దేశంలో నిర్మాణమవుతున్న చిత్రాలన్నీ వెంటనే ఎగుమతికావు. కొన్ని విదేశీ చిత్రాలస్థాయినందుకొంటున్నవి. విదేశ మార్కెట్లు అన్వేషణకు బోలెడంత అవకాశముంది. ఇంతేగాకుండా విదేశీ సాంకేతిక నిపుణులతో సమిష్టిగా ఈ వినోదాత్మక మీడియమ్‌ను మరింతగా అభివృద్ధిచేసుకొనవచ్చును. అయితే ప్రధానంగా ఒక అవరోధాన్నే దాటవల్సివున్నది. మనదేశం యింకా 2,500 లక్షల అతగుల ముడిఫిలిను దిగుమతి చేసుకొంటున్నది. దీనికై 1 కోటి 75 లక్షల రూపాయలు ఖర్చుచేయవల్సివస్తున్నది. చిత్రనిర్మాణానికయ్యే మొత్తంఖర్చులో ఈ ముడిఫిలింకింద పెట్టుమొత్తమే ఖర్చుచేయవల్సి వస్తున్నది. ఈరంగంలో ప్రత్యేకమైన వ్యవహారాలు ప్రభుత్వం అలోచించవల్సివుంటుంది. అప్పుడే సినిమాపరిశ్రమకు దేశంలో భవిష్యత్తు వుంటుంది. చుట్టిచేబారుతుంది.

—శ్రీకృష్ణ కోలా.

లోకవృత్తం

(3 వ పేజీ కొరవ)

పైనిజెప్పిన గోల్డ్‌వాటరీయవాక్యం వలన కానవాన్ని అమలుజరపడం అసిధారావ్రతమై పోతుంది. బుద్ధిమంతులెవ్వరూ ఆ వాక్యాన్ని మెచ్చరు. అమెరికాలో బుద్ధిమంతులసంఖ్య హెచ్చుగానే వున్నదిగనక, గోల్డ్‌వాటర్ వల్కిన ఈ వలలుకువలన ప్రమాదం విశేషంగా వుండదని ఆశింతాం.

• • •

స్పెయిన్ పరిపాలకుడు వద్ధి ఫాసిస్టు నియంతమైన ఫ్రాంకో అని లోక ప్రసిద్ధంగదా! అట్టివానితో మంతనాలు సాగింది, కొన్ని చిన్న యుద్ధనౌకలను స్పెయిను విక్రయానికి బ్రిటిష్‌ప్రధాని ఒప్పుకున్నాడు. ఇది పసికిరాదని లేబర్‌పార్టీ నాయకుడు ఆక్షేపించాడు. ఆ అభ్యంతరాన్ని బోరిపార్టీవారు అపహాస్యంచేసినారు. ఫాసిజం మనకు గిట్టకపోతే, అట్టిరాజ్యంతో పొత్తే వసికిరాదా? కమ్యూనిజం గిట్టకున్నా, కమ్యూనిస్ట్ రాజ్యాలతో పొత్తు వదులుకుంటున్నామా, పొత్తిగా?—అని ఆ అపహాస్యపు తాత్పర్యంకాబోలు!

ఇంతలో ఇండియానంగతి లేబర్‌పార్టీ నాయకునికి జ్ఞానోదయం వచ్చింది. ఇండియాను చైనా దండయాత్రనుంచి రక్షించబూనుకున్న మనం ఆ దేశం అడిగిన యుద్ధనౌకలను ఎందుకివ్వకూడదో?—అని అయన ఎత్తి పొడిచివాడు. దానికి సమాధానం ఈ పాటికి సిద్ధమై వుంటుంది. యుద్ధం తాత్కాలికంగా అగింది గనకనూ, పెంటనే ఇండియాకు మిలిటరీ అవసరాలకు కావల సినవి వేరే వస్తువుల వట్టిక తయారైనందువలనూ, ఆ నౌకల వట్టయి అరగకపోదు! మాటలకేమి కొదువ?

• • •

స్పెయిన్‌తో ఫ్రాన్సుకూడా మంతనాలు సాగించివున్నది. స్కెంది నియంతకు తత్వాలగొడవ విశేషంగా పట్టదు. తానొక గొప్పశక్తిగా పరిగణించ బడడం ముఖ్యం. ఇటీవల స్పెయిన్‌పొందిన పారిశ్రామికాభివృద్ధివలన కలిగినలాభం ఫ్రాన్సు కొంత పొందగల్గడం మరీ ముఖ్యం. యూరప్ అనేది ఒక ప్రత్యేక రాజకీయ శక్తిగా పరిణమించడం స్కెంది నియంత లక్ష్యం. అందుకై అయన ఏమైనాచేస్తాడు.

• • •

స్కెంది నియంత అభిప్రాయాలు అమెరికా గిరి-గీతను లక్ష్యపెట్టేవికావని మన మెరిగినదుము. ఇక, ఇప్పుడు, అయన స్వరాజ్య పతాకను ఎగురవేశాడు. ఇదీ 'స్కెంది ప్రావిన్సియల్ పతాకం'—అని అయన ఒక గంభీరమైన ప్రకటనను లోకానికి అందించాడు. దీనిని పరిశీలించాం.

ప్రకటనలోని కేంద్రబిందువు: 'ప్రపంచంలో రెండు ముఖాలున్నవని, అందులో ఒకదానికి అమెరికా, మరొకదానికి రష్యా నాయకత్వం వహిస్తున్నవని అపుకోవడం తప్పు. అది వాస్తవంకాదు. అందువలన మనం (ప. యూరప్) అమెరికాకు లొంగి వుండవలసిన కారణాలు క్రమేపీ అదృశ్యమై పోతున్నవి.' ఈమాట నిజం. అంచే, రాజకీయాల ప్రాబల్యాన్ని కాంక్షించే అమెరికా మిత్రమండలి, రష్యా మిత్రమండలి అనే ముఠాలు శేవనికావు. అవి యుద్ధాన్ని వద్దనుకున్నవి. శాంతియుతంగా జగడం మాడడం, వివాదాలను సమాధానపడడం వాటి ప్రస్తుతపైఖరి. అందువలన ఇటు అమెరికా తన పలుకుబడిలోని ప్రాంతాల కలయిక వలదవడినా సహించగలదు; ఈ కలయికలో అమెరికా పెత్తనం వున్నదనీ, అది పోవాలనని డీగాల్ ప్రతిపాదన; అట్లే అటు రష్యా పిడికిలి తన పలుకుబడిలోని రాజ్యాలపై నడలవద్దును.

అట్లని అమెరికాతో సమ్మేళనం దిగజారిపోవునా? కానే కాదు. 'పోలియట్ రష్యావలని ప్రమాదం వున్నన్నాళ్ళూ, అట్లాంటిక్ మహాసముద్రపు రెండువైపుల వారి వున్మత్తిశేయస్సు అమెరికాతో సమ్మేళనంలోవున్నది'— అని డీగాల్ ప్రకటనలో స్పష్టంచేయబడినది.

సోవియట్ రాజ్యాన్నిగూర్చి స్కెంది నియంత వెలిబుచ్చిన అభిప్రాయం గమనింపదగివున్నది: 'మనకాలంలో కన్పించే ఆకరుసామ్యాం సోవియట్ రాజ్యం. ఒక విశాలమైన ఆసియాప్రాంతంనుంది దీనిని నవాలిచేసే చైనారాజ్యం వుద్భవించింది. ఇంకేగాక దీనియారపియా వుపగ్రహాలు విడిపోతున్నవి.' ఈ అందవా సత్యదూరం కాదు. రుమేనియా చైనాతో చాల ముఖ్యమైన అర్థికఒప్పందాన్ని చేసుకున్నది. రష్యారాజకీయాలు తనకు సరిపడకపోవడమే ఇందుకు హేతువనిఅంటారు. ఐరాస అధ్వర్యాన జరిగిన ప్రపంచవాణిజ్యసభలో తానూ ఒక వెనకబడినదేశమని రుమేనియా చెప్పుకున్నసంగతి పాఠకులెరుగుదురు. శాంతియుత సహజీవనంపాగిశే, యుగోస్లావియావలె, మిగిలిన ఎర్రటి యూరప్‌దేశాలు స్వేచ్ఛను పొందగలవని పరిశీలకుల వూహాగానం. అల్బేనియా యిదుయిదిరిగి చైనాతో కలిసిపోయిన సంగతి చదువరులకు దిబరపరిచయమేగదా!

జర్మన్ తనతోకలిసివచ్చి అమెరికామీద ధ్వజమెత్తలేదనే కోపంతో డీగాల్ ఏమన్నాడో విన్నారా? 'యూరప్‌దేశ స్వంత్రం గానూ, కేవలం యూరపీయంగానూ వుండడం జర్మనికి ఇష్టంలేదు. అందువలన, చర్చలను నిష్ప్రయోజనకరంగా పొడిగిస్తుంది.' ఇదీ నిజమే. జర్మన్ అడనాయరీయంలో కంటె, ఎరిహార్డీయంలో ఎక్కువస్వేచ్ఛను ప్రదర్శించవచ్చును. కాని, స్కెందినియంత కడకు యూరపు నెక్కడవులాగునో తెలియక, జర్మన్‌వెనకాడుతూవుండవచ్చును.

జర్మనీ, ఫ్రాన్సులకు తరతరాల వైరుధ్యముంటెను. లొగ్గు ఇనుము రెండూ కలిసి ఈరెండు దేశాలను కల్పినవి. ఆ కలయిక (Coal and steel community) ప్రపంచంలో ఒక అద్భుత దృశ్యంగా వెలిసింది. అందులోనుంచే ఉమ్మడి బజారు (European common Market) సంస్థ పుట్టుకవచ్చింది. దీనివలన ప్రపంచంలో కలిగిన కలవరం అందరెరిగినదే.

ఇంతలో స్కెంది నియంత అర్భాటం వచ్చింది. జర్మన్ ఫ్రాన్సు వీరమై యూరప్ మీద 'పెత్తనం' చేయగలవని అన్నారు. తాత్కాలికంగా అట్టిపరిణామం సంభవం కావడంలేదు.

అగ్నేయాసియాలో అమెరికా అవలంబిచే నీతిని డీగాల్ పూర్తిగా ఖండించాడు. అమెరికాలోని దీర్ఘదర్శులనేకంది స్కెంది నియంతతో ఏకీభవిస్తారు. ఐతే, డీగాల్ అమెరికా నీతిని ఖండించి ఊరుకోలేదు. దానికి ప్రత్యామ్నాయంగా తానొక చక్కని సూచనచేశాడు. ఫ్రాన్సు, చైనా, సోవియట్ రష్యా, అమెరికా నిశ్చయంగా ఆ ప్రాంతంలో యుద్ధచర్యలను విరమింపు బోధించని సంకల్పించవలెను. పిదికి అక్కడ శాశ్వతంవస్తు. అంతట అందరుకలసి ఇండోచైనా సీమల కన్నిటికీ సాంకేతిక సాయంచేయడానికి సహకరం చేయండి. శక్తిగలవారు వెంటనే సాయపడండి. ఇదే నిజంగాఅగ్నేయాసియాపమస్యలకుత్తమమైన పరిష్కారమార్గం. స్కెంది దౌత్యం ద్వారా ఇతరులు అంగీకరిస్తే అమెరికా వెంబడిస్తుంది. ఇందుకు కొంత సమయం పడుతుంది.

కమ్యూనిస్టు ప్రభుత్వాలమీద స్కెంది నియంత మరొక వ్యాఖ్యానం చేశాడు తన ప్రకటనలో: 'పరమాణు సీమ లకు పోల్చి చూస్తే, తూర్పుసీమలలో జీవనప్రమాణాలు చాల తరుగుదలగా వున్నవి. తూర్పుసీమల ఈవైపల్యం గమనించదగినది.' ఇది అందరికీ తెలిసిన విషయమే.

• • •

మలేషియాకు అంగ్లసీమ ఒకప్పుడాక అమెరికా అన్నివిధాలా సాయపడదలచినది. అమెరికాకు ఆర్థికమైనదిన మలేషియా ప్రభుత్వానికి అభయప్రదానమైనది.

ఇదివరకే ఇండోనిషియాకు కామ్రేడ్ మికోయాన్ కావలసినసాయం యిస్తానన్నాడు.

ఇక, అక్కడ, పరిస్థితి నర్దుబాటన్నా అవుతుంది; లేదా వచ్చిగడ్డివేస్తే భగ్గుమంటుంది.

చూదాం ఏమవుతుందో?

ఏదిఏమైనప్పటికీ అమెరికా అసియాలో సాయపడే దేశాలన్నిటిలోకి పాత్రతగలిగినది మలేషియా. మార్షల్‌ప్లాద్వారా ప. యూరప్, మెకార్థర్‌పథకంద్వారా జపాన్ పైకివచ్చినట్లు మలేషియా వృద్ధికివస్తుంది. ఇప్పటికే ఆసీమలోని జీవనప్రమాణం అధికం. జనం సంపన్నంగావున్నారు.

సింగపూర్‌లోనినంఘకలహాలు సమసిపోయి, అన్నిజాతులవాదులకిని మలేషియాను కాపాడుకుని, వృద్ధికివచ్చెదరని ఆశింతాం.

—

వారం.....వారం

(3 వ పేజీ కొరవ)

ప్రతివస్తులు బొరబడి అహోరసమన్యను లేవదీస్తున్నారు. ప్రమాదమైన పరిస్థితి. తక్షణం ప్రభుత్వం పరిస్థితిని సవరించలేకపోతే, కాంగ్రెస్ మహాసంస్థకు గట్టిదెబ్బ తగులతుంది.

• • •

దేశంలో 'బ్లాక్‌మనీ' దొంగద్రవ్యం వున్నదనీ, దాని బలామణివలన ధరలు పెరుగుదల అవుతున్నదనీ, దానిని పట్టి వేయవలెనని అన్నారు. అనేకులు యింకా అంటున్నారు.

అదేదో తొందరగా జరుగుపడవేస్తేగాని దేశంలో వైతికశక్తి పెరగదు.

——

పంచాంగం

వర్షం

ఆగస్టు 2 తేదిమొదలు 16 తేదిలోగా దేశనంస్కారవర్షములుండును. అనగా కొన్నిచోట్ల జలోద్రవవాది భయంకర వర్షపాతముండును.

గురు రుజు వక్రగతి

ఆగస్టు 5 తేదిమొదలు సెప్టెంబరు 10 తేదివరకు గురు రుజు గతి. సెప్టెంబరు 11 తేదిమొదలు 1965 జనవరి 12 తేది వరకు గురువక్రగతి. ఇట్లు దేశపరిస్థితులు చాల భయోత్పాతములు తరుగగలవు.

ఆశ్లేషకార్తె

ఆగస్టు 2 తేది రాత్రి 10-07 గం. కు ఆశ్లేషకార్తె మీనజలరాశిలో ప్రవేశము.

ఆగస్టు తిథులు

1	శని	అష్టమి	సా. 5-14 గం.వ	
2	ఆది	నవమి	మ. 3-00 గం.వ	
3	సోమ	దశమి	మ. 12-36 గం.వ	
4	మంగళ	ఏకాదశి	ఉ. 10-00 గం.వ	
5	బుధ	ద్వాదశి	ఉ. 7-22 గం.వ	
		త్రయోదశి	శే. 4-44 గం.వ	
6	గురు	చతుర్దశి	రా. 2-20 గం.వ	
7	శుక్ర	అమావాస్య	రా. 12-12 గం.వ	

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

——

కందుకూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 126 of 1964.
Kavali Sc. No 247 of 1962.

పొన్నూరు రాయవులు అండ్ బ్రదర్సు కంపెనీ భాగస్తులు: పొన్నూరు రాయవులు వగయిరాలు ... —వాదులు.
బద్దు మాలకొండయ్య —ప్రతివాది.

పై నెంబరున యీ క్రింది షెడ్యూలు దాఖలా అస్తి 21-9-1964 తేదిన పై కోర్టులో యాలము జరుపబడును.

షెడ్యూలు:- (2) నెల్లూరుజిల్లా, ఉదయగిరి సబ్ రిజిస్టరులో చేరిన తూర్పు యర్రబల్లె గ్రామములో నెం. 47 రు పట్టా దాఖలా సర్వే నె 478/13 రు యు 0-20 ట్లు మాగాణి. సర్కారుపాటు రూ. 200/- లు. (3) ఆటో గ్రామంలో నెం. 62 రు పట్టా దాఖలా సర్వే నె. 455/1 రు, యు 0-84 ట్లు మెట్ట. సర్కారుపాటు రూ. 150/- లు.

—శ్రీరామగిరి ముద్దారావు, ఆడ్వకేటు.

విజయవాడ సబ్ కోర్టులో

S. C. No. 106 of 1963.
E. P No. 372 of 1963.

మనికొండ వెంకటనరసింహ్యం సకా ప్రాం మనికొండ వ్యవహారంద్రరావు ... —డిక్రీహోల్డరు.
సకిరికంటి వెంకటేశ్వరరావు—జె. డెబరు.

యీ ప్రతివాది కాలాతు యీ దిగువ షెడ్యూలు దాఖలా అస్తిని యీ బాకీదింద పై కోర్టువారియిచ్చిన 14-9-1964 తేదిన వగల 10 గంటల లగాయతు యాలము వేయబడును. కావలసినవారు వచ్చి పాడుకోవలయును.

షెడ్యూలు:-కృష్ణా డి. నందిగామ తాలూ నందిగామ సబ్ డి. బుయిలాకా, కోకకంది గ్రామంలో యీ వ్యతివాదికి సర్వసంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములు కలిగి యీబాకీ కింద జప్తుఅయి యాలము కాబడవలసిన అస్తివివరం:- ప్రతివాదికాలాతు కోకకంది గ్రామంలోని కాసీనవేశన స్థళంలోని షెడ్యూలుగల మిషనరిసామాను వివరము:- (1) H. P. 15 పవరుగల మిషను 960 నెంబరు, R. P. M. Genaral Electrical Co., All India Private Ltd., Motor 1.

—Upset Price Rs. 1000/-

(2) హల్లరు నె. 144387 రిజిస్టరునెంబరు గలది.—Upset Price Rs. 125/-

(3) నేలలో బిగించబడిన పిండిపార

—Upset Price Rs. 70/-

ఈ అస్తిమీద అన్యాక్రాంతములు వాదికి తెలిసినంతవరకు యేమీలేవు.

—కాడికొండ కాశీవిశ్వనాథం, వాది ఆడ్వకేటు.

పెద్దాపురం అ॥డి॥ము॥ కోర్టులో

S.C. 140 of 63. E P. 443 of 63

రాజాచంతుల రాముడు —డిక్రీహోల్డరు.
పిడ్డి వెంకటబుచ్చిరాజు —జె. డెబరు.

ఈ క్రింది షెడ్యూలు దాఖలా అస్తి పై కోర్టువారియిచ్చిన 19-8-64 తేదిన బహిరంగమైన యాలము కాబడును. పూర్తి వివరములు డి. హోల్డరు ఆఫీసులో గాని, Dy. Nazir ఆఫీసులో గాని తెలుసుకొనవలయును.

షెడ్యూలు:- తూ. గో. జిల్లా, పిఠాపురం పబు డి. లో చేరిన మూలపేటగ్రామం కాలాతు వార్డు నె. 1 రు, ఇంటి నె. 69 రు, అసిస్మెంటు నె. 71 రుగల పెంకుటింటిలో అందులో గల 2 కాటియాముల పాకలకు హద్దులు:- [తూ] గ. 5 లు రాజవీధి [ద] గ. 3 లు రాజవీధి [ప] గ. 5 లు పుంత మార్గం [ఉ] గ. 3 లు పాలిశెట్టి సత్యం తాలూ యింటిగోడ. పరదు హద్దులుమధ్యస్థమైన జె. డి. తాలూ పెంకుటి మిద్దెయిల్లు అందులో గల 2 కాటియాముల పాకలు, మామూలు మార్గములు, పైకప్పు, తల్పులు, ద్వారబంధములుసహా. న. పాట రూ. 800/- లు.

—క్రొత్తపల్లి సుబ్రహ్మణ్యశర్మ, డిక్రీహోల్డరు ఆడ్వకేటు.

శూలహరిణి



పరిణామ శూలలకు (శేక) కడుపు నొప్పులకు.

వ్యాధిలక్షణము:- గర్భ కోశములో నుః వెన్నెముక యందును భరింపరాని నొప్పి - గుండెభాగములో మంట, పేగులుఅరచుట, కడుపు ఉబ్బరము, పుళి తేపులు, వెక్కిళ్ళు, వాంతులు, మలబద్ధకం, ఈ లక్షణములు ఉండును. పైవ్యాధి ఎన్ని సంవత్సరాలనుండి వున్ననూ, ఎంత సోడా వుప్పు సేవించివున్ననూ బాగులగును. ఆపరేషను అవసరంలేదు. 15 రోజుల ఔషధం రు. 20/-. రు. 5/- అడ్వాన్సు పంపాలె.

పి. సుబ్రహ్మణ్యం.

అనుభవ వైద్యశాల,

ఫోను : 71. నెల్లూరు-2.

నెర్వోటాల్

నరములబలహీనత -

- రక్తపుపోటుకు

బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల వస్తుసంపుటిచే తయారుచేయబడినది. ఎట్టి నరముల బలహీనతనైనను హరించి, దక్కని దేహదారుఢ్య మొసగును. నిస్సారక, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్లతీత, తలతిరుగుట, పాలుమారిక, కాళ్లు, చేతులు మంటలు, తిమ్మిరలు, చెవిలో ధ్వని, సరిగా నిద్రపట్టకుండుట, గుండెదడ, ధాతు నష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని,' మనోల్లాసము కలిగించుటలో దీనితోనుండిన ఔషధము మరొకటి లేదు.

8 ఔ॥ సీసా 5-75 న. పై.

ఇండియన్ మెడిసిన్ హౌస్

విజయవాడ

బ్రాంచీలు : రాజవీధి - నెల్లూరు.

, రాజవీధి - గూడూరు.

బజారు వీధి - నాయుడుపేట.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

Smal No. 109 of 1964

యాదాల వెంకటేశ్వర్లు —వాది.

పొశం వెంకటేశ్వర్లు తండ్రి నాగయ్య —ప్రతివాది.

ప్రతివాదికి తెలుపడమేమనగా:- ప్రోనోటు కా॥ రూ. 116-50 లు. దావా ఖర్చులు నీవల్ల రాబట్టుకొనుటకు వాది యీ దావా చేసియున్నాడు. ఇందువిషయమై నీకేమైనా ఆక్షేపణలున్నయెడల 17-8-64 తేది పగలు 11 గం. పైకోర్టువారి యెదుట హాజరై తెలుపుకొనవలయును. లేనియెడల నిన్ను ఎక్సుపార్టీచేసి డిక్రియివ్వబడును.

—పి. సుధాకరరావు, వాదివకీలు.

కావలి డి॥ ము॥ కోర్టులో

E. P. 30 of 64 S. C. 226 of 63

ఆవెపూడి పట్టాభిరామరెడ్డి —వాది.

చిత్తలూరు యానాదిరెడ్డి —ప్రతివాది.

ప్రతివాది కా॥ యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 24-8-64 తేది వేలం వేయబోవుచున్నారు.

షెడ్యూలు:- బుచ్చిరెడ్డిపాలెం పట్టి రిజిష్టరులోచేరిన కోవూరు తా॥ పెదపుత్తేడు గ్రామంలో:- (1) నె 197 పట్టాదాఖలా కోరుమెట్ట సర్వె నె 620 లు యు 4-17 ట్లు శిస్తు రూ. 11-18 ల్యాగల భూమి సర్కారు పాట రూ. 500 లు.

—కేతిరెడ్డి కోదండరామిరెడ్డి, వాది అడ్వకేటు.

కూనిరాగాలు

(5వ పేజీ తరువాయి)

ప్రాయులా అయిన శ్రీ సంజీవదేవ్‌గారి వుత్తరాల ద్వారానూ, రచనల ద్వారానూ, "రసరేఖలు" అన్న పుస్తకం ద్వారాను హిమాలయాలు పరిచయమైనాయి. హిమాలయాలపై ఆయన వ్రాసిన కొన్నివ్యాసాలు నాలో స్వప్నాలు రచించాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదువుకొనే రోజుల్లో నన్ను కలవరపర్చాయి. హిమాలయాలు చూడకపోయినా, యిట్లా దొరికినంతగా హిమాలయాలపై వచ్చిన రచనలు చదువుతూ, చిత్రాలుచూస్తూ నా హిమాలయ పిపాసను తృప్తిపర్చుకుంటున్నాను. శ్రీ వి. ఆర్. చిత్రగారి హిమాలయా చిత్రాలు కూడా కొన్ని చూశాను. నిన్నగాక మొన్న శాసనసభ్యులు శ్రీ టి. సి. కొండయ్యగారింటికి వెళ్లినపుడు ఆయన లైబ్రరీలో— Himalaya: mountains of destiny—A study in geopolitics అనే పుస్తకం కంటబడింది. ప్రస్తుతం ఆ పుస్తక పఠనంలో వున్నాను.

జర్మన్ భాషలో "దిసైకలాజికల్ యాస్పెక్ట్స్ ఆఫ్ ఎర్లీ బుద్ధిజం" "నమ్యా స్పెక్ట్సు ఆఫ్ సూఫా సింబాలిజమ్", "ఆర్ట్ అండ్ మెడిటేషన్", క్రైమన్‌షన్స్ అఫ్‌కాన్‌షస్‌నెస్" అనే అనేక గ్రంథాలను రచించిన శ్రీ లామా గోవింద చిత్రకారుడు కూడా. ఆయనభార్య "లీగోతమి" కూడా చిత్రకారిణి. ఈ దంపతులిరువురూ అల్మోరాకు సమీపంలో కిమాపూహిమాలయాలలో నివాసమేర్పరచుకొని సాంస్కృతిక సాధనలో నిమగ్నులైవుంటున్నారు. వీరి చిత్రాల్లో మనోహరమైన వర్ణమార్దవంతో హిమాలయాలశోభకు జీవంపోశారు.

ఎక్కడో అమెరికాకుచెందిన చిత్రకారులు బ్రూస్టర్ దంపతులు హిమాలయాల్లో స్థిరనివాసమేర్పరచుకొని తమ చిత్రాలద్వారా'హిమాలయావాతావరణాన్ని, నీలాల గగనకాంతుల్ని, లోయల్లోకమ్మే పొగమంచుని, పాటలవర్ణపు పూతతోపూగే చెర్రీచెట్లను,వంపులుతిరిగిన శైలమార్గాలను' చూపుతూ హిమాలయ బహిరంగశోభను యెంతో కమనీయంగా సృష్టించారు.

స్వామి ప్రణవానందగారు ఆంగ్లంలో వ్రాసిన "కైలాస్ – మానససరోవర్", పాల్‌బ్రంటన్ వ్రాసిన "ఎహెర్మిట్ ఇన్ ది హిమాలయాస్" అనే పుస్తకాలలో హిమాలయాల్లోని రహస్యమయతను ఎంతో రమ్యంగా, ఎన్నో వివరాలతో, ఆసక్తిజనకంగా గ్రంథీకరించారు.

ఇట్లాంటివి అతిపాదతపాచూసే భాగ్యానికి నోచుకొన్నవాణ్ణి గనుక–హిమాలయాలకు వెళ్లిపోతే బాగుండిపోను–అని అది పిస్తూంటుంది అప్పుడప్పుడూ. ఇంతవరకూ సాధ్యపడలేదు. ఈ కోర్కెను మొన్నొక మిత్రునికి విన్నవించుకొంటే అతడు ఎంతో దుఃఖకరంగాఅన్నాడుగదా! 'మిత్రమా నీవు చెప్పిన అట్లాంటి విశ్వప్రేమైక జీవులకూ, సాధకుల జ్ఞానతపస్సులకూ తరతరాలనుంచి జీవంపోసిన హిమాలయాలు యిప్పుడు విపరీతమైన స్థితిలో వున్నాయ్. ఆ మంచులో యిప్పుడు రాజకీయాలు తొరబడ్డాయి. రోడ్లు నిర్మిస్తున్నారు, మంచును చెరిగేస్తున్నారు. నిన్న పేపర్లో చూశ్లేదా కమ్యూనిస్టుచైనా టిబెట్ నుండి నేపాల్‌కు రోడ్లు నిర్మించడం దాదాపు పూర్తయిందట. రష్యావారు కూడా ఈ ప్రాంతంలో వెయ్యిమైళ్ల పొడవున రోడ్లు నిర్మించడానికి నేపాల్‌తో ఒడంబడిక కుదుర్చుకున్నారట. జ్ఞాననేత్రాలు ప్రసరించిన యీ "దేవభూమి"లో యిప్పుడు ప్రపంచరాజకీయ నాయకులకైపు చూపులు పడ్డాయి. హిమాలయాల్లో ఏవో రణగొణలు వినిపిస్తున్నాయి. ఇంకో శతాబ్దంలోగా వీటి వైజ్ఞానిక రేఖల్లో ఏయే పరిణామాలు కల్గుతాయో వూహించడం కష్టం. నీవక్కడకు వెళ్లి ఆగడాలకల్లో చిక్కుకోవడంఎందుకు?" అని అన్నాడా మిత్రుడు!

1954 లో తన మానస సరోవర యాత్రాను భవాలను మనోహరమైనరీతిలో వివరిస్తూ శ్రీ యశ్వంతసిన్హా వొక మాట న్నారు. ఆ మార్గమధ్యంలో అప్పటికే చైనీయుల "చెక్‌పోస్టులు" కన్పించాయని; తనను, తనతోడి యాత్రికులను చైనీయుల సిబ్బంది సోదాచేసినారని చెప్పారు. అయితే మీరీ విషయాన్ని దేశానికెందుకు యిన్నాళ్లూ వివరించలేదయ్యా అని ప్రశ్నించాన్నేను. 'నేను చెప్పడానికేమి చెప్పానండీ, అల్మోరాలో శ్రీ గోవిందవల్లభపంత్ అనుచరులకు. వారు–నీవు యాత్రికుడవు, నీకెందుకీ రాజకీయాలు, గమ్మునుండమని సలహా యిచ్చారు. అవును! నాకెందుకీరాజకీయాలు అనిగమ్మునుండిపోయాను' అనిఅన్నారు.

నేడు దేశం గాఢనిద్రలోవుంది. నేను మాత్రం నిద్రలోకూడా కలవరిస్తుంటాను హిమాలయాలకు వెళ్లాలని! వివోకన్పించని ప్రాపంచిక బంధాలు నన్ను కట్టిపడేస్తున్నాయి. వీటిని త్రెంచుకోవడం సాధ్యమూ కాదు, భావ్యమూకాదు. అయితే వీటిని కాస్తయినా సడలించుకొని హిమాలయాలకు వెళ్ళిరావాలి, ఎప్పటికైనా.

గూడూరు వార్తలు

(5 వ పేజీ తరువాయి)

పుపన్యసించారు. వీరు ఎగుమతిదార్ల ఇబ్బందులను వివరిస్తూ, ఎక్స్‌ప్రెస్‌రైళ్లకు ఎల్. ఆర్ (పెద్ద) వ్యాగన్లు బదులు, టి. ఎల్. ఆర్ (చిన్న) వ్యాగన్లు యిస్తున్నందున రవాణా చాల అసంతృప్తికరంగా వున్నదని, ఎగుమతిదార్లు అగచాట్లపాలవుతున్నారని, కావున రవాణా సౌకర్యాలను ఇతోధికం కావించవలసిందిగా విజ్ఞప్తి చేసారు. శ్రీ మూర్ గూడూరుకు గణనీయమైన సేవచేసారని ప్రశంసించారు.

సంఘాధ్యక్షుడు శ్రీ టి. రమణారెడ్డి ఆహూతులకు ధన్యవాదములు చెప్పారు. వీడ్కోలు సభతోపాటు, అల్పాహారవిందు కూడా జరిగింది. —మా. గూ. వి.

క్రొత్త కమీషనరు

క్రొత్త మునిసిపల్ కమీషనరుగా భీమునిపట్నంనుండి శ్రీ విడియాల సుబ్బయ్య దేవరగారు వచ్చి 28 తేది చార్జితీసుకున్నారు.

మంత్రి ఆలపాటి

దేవాలయాలు, మునిసిపాలిటీల మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య 26 తేది బి. టి. లో హైదరాబాదునుండి వచ్చి, వెంటనే తిరుపతికి పోయారు. వారికి, స్టేషనులో ఛేర్మెన్ శ్రీ పొన్నలూరు కోటారెడ్డి, శాసనమండలి సభ్యుడు శ్రీ ఎస్. వి కృష్ణారెడ్డి, దేవాలయశాఖ అసిస్టెంటు కమీషనరు శ్రీ డి. నందగోపాలరెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్ శ్రీమతి బి. కె. శారదాంబగారలు స్వాగతం పలికారు.

యంగ్‌మెన్స్ అసోసియేషన్

నైహాలనగర్‌లో శ్రీ సంగీతం రామచంద్రరావుగారు స్థాపించిన చిన్నపిల్లల సంస్థ,యంగ్‌మెన్స్‌అసోసియేషన్,ప్రథమ వార్షికోత్సవం రోటరీక్లబ్ అధ్యక్షులు శ్రీ కె. ఎం. కె. రెడ్డిగారి అధ్యక్షతన జరిగింది.

పి. వి. సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ వై. ఎం. ఏ. సభ్యులు నిర్వహిస్తున్న క్రీడా, సాంస్కృతిక కార్యకలాపాలను అభినందించారు. చదువులలోకూడా శ్రద్ధాసక్తులను చూపవలసిందని; ఆరోగ్యాన్ని, దేహదార్ఢ్యాన్ని వృద్ధిచేసే ఆటలలో ఎక్కువగా పాల్గొనవలసిందని పిల్లలకు సలహా యిచ్చారు. బిల్డింగు సొసైటీవారు పిల్లల పార్కుకు కేటాయించిన స్థలందాలదనీ, అనువైన వేరొకస్థలాన్ని కేటాయించవలసిందని కోరారు. నెహ్రూ చిత్రపటాన్ని శ్రీ సుబ్బారెడ్డి ఆవిష్కరించగా, ఆహూతులు మౌనంగా నిల్చొని ఆ మహానాయకుని ఆత్మశాంతికి ప్రార్థనచేసారు. శ్రీ డి. రామకృష్ణయ్య, శ్రీ ఎస్. రామచంద్రరావుగారలు పుపన్యసిస్తూ, ఆధ్యయన తరగతులు నిర్వహించవలసిందిగా అసోసియేషన్‌కు సూచించారు. కార్యదర్శి శ్రీ వల్లపరెడ్డి రాజేంద్రప్రసాద్‌రెడ్డి నివేదిక చదివారు.

డాక్టరు (మిస్) ఎ. అనసూయ బహుమతి ప్రదానం గావించారు. వై. ఎం. ఏ. వారి 'అపరమొక్కులు', వై. సి. ఏ. వారి 'ప్రతిష్ఠ' ప్రదర్శనలు బాగుండినవి.

మహిళా మండలి

ఆంధ్ర మహిళామండలి వార్షికోత్సవం శ్రీమతి చేరెడ్డి కృష్ణమాంబగారి అధ్యక్షతన జరిగింది. నెల్లూరు ట్రెయినింగుకాలేజి ప్రిన్సిపాల్ శ్రీమతి కౌసల్య పుపన్యసించారు. కార్యదర్శిని శ్రీమతి ఎ. ఎన్. లక్ష్మి మండలి కార్యకలాపాలను నివేదించారు. డాక్టరు శ్రీమతి పి. సావిత్రి బహుమతులు పంచారు.

ఒంగోలు

(5 వ పేజీ తరువాయి)

ద్వారా అల్లరిపాలు చేసినందువల్ల క్రమశిక్షణ మరీ అధ్వాన్నం కావచ్చేంతవ్వు, మరేమి లాభముండదు. ప్రిన్సిపాల్‌లో లోపాలుంటే పాలకసంఘంద్వారా వాటి నివారణకు ప్రయత్నించడం, అవసరమైతే విశ్వవిద్యాలయానికి పిర్యాదు చేయడం సముచితంగా వుంటుంది.

, , ,

పైపులలో ఒక్కపూటమాత్రం నీటి సరఫరా జరుగుతున్నది. ప్రజలు రెండవపూట ఏమిచేయవలెనని మునిసిపాలిటీ వుద్దేశ్యం? 1960 లో ప్రారంభమైన ఒంగోలు నీటి సరఫరాస్కీము ఈనాటికీ పూర్తికాలేదంటే ప్రభుత్వ అనాదరణతప్ప మరేమి కారణం కాదు. గుండ్లకమ్మతో పుష్కలంగా నీరున్నది. రెండుపూటలా నీటిని అందించి పౌరుల అసౌకర్యాన్ని తొలగించవలసిందిగా కోరుతున్నాము.

, , ,

మునిసిపల్ కమీషనరు శ్రీ వి. శేషేంద్రశర్మను తక్షణమే యిచ్చటనుండి బదిలీ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ కౌన్సిల్ తీర్మానించింది. తీర్మానానికి అనుకూలంగా 10 ఓట్లు, వ్యతిరేకంగా 7 ఓట్లు వచ్చాయి.

శ్రీ శర్మ పరిస్థితిని యింతవరకు తెచ్చుకోకుంటే బాగుండేది.

, , ,

మంచి పేరుప్రఖ్యాతులు గడించిన సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ వి. రాజశేఖరరెడ్డి, విజయవాడ అవినీతి నిరోధకశాఖకు బదలీగావించబడి, వారిస్థానంలో శ్రీ మోహనరావుగారు నియమింపబడి చార్జి తీసుకున్నారు.

స్వర్గీయ జానకిరామయ్యగారి స్థానంలో వచ్చిన డివై. ఎస్. పి. శ్రీ ఎ. కృష్ణంరాజుగారుకూడా చాల చురుగ్గా, శ్రద్ధగా, సమర్థవంతంగా పనిచేస్తూ, నేరాలను అదుపులో పెట్టారు. వారికృషి అభినందనీయమైనది.

క్రొత్తగావచ్చిన కమర్షియల్‌టాక్సు ఆఫీసరు శ్రీ రామరెడ్డిగారంటే వ్యాపారులకు సింహస్వప్నంగావున్నది. నిర్మొగమోగంగా, నిజాయితీగా పనిచేస్తున్నారు.

, , ,

పదినెలల తర్వాత ఈ వారం కొద్దిగా వర్షంకురిసింది. దీనివల్ల నీటికరవు తీవ్రతరం కాకుండాపోయింది. దుక్కికి అనుకూలమైనందున రైతాంగం ఆనందిస్తున్నది.

కావలి కళారాధన

(5-వ పేజీ తరువాయి)

కార్యకర్తలు తెల్లముఖం వేశారు. సమయస్ఫూర్తిగా శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి వేదికమీదికివచ్చి సన్మానపత్రంచదివి శ్రీ రాజనాలకు సమర్పించారు.

తమ స్వగ్రామమైనా, శ్రీ రాజనాలకు యింత గౌరవప్రతిపత్తులతో సన్మానం జరగడం నిజంగా ఆశ్చర్యపడవలసిందే. శ్రీ బత్తెన వెంకటరమణారెడ్డి, యస్. ఆర్. కుమారస్వామి, పి. పురుషోత్తంగారలు ప్రసంగించారు. ఆ తర్వాత నెల్లూరు ప్రగతి ఆర్ట్సువారి 'చీకటి తెరలు' నాటిక ప్రదర్శన జరుగుతుండగా నిజంగానే చీకటి తెరలు ఆవహించి ప్రచండమైన వర్షం కురవడంతో కార్యక్రమానికి అంతరాయం కల్గింది. మిగిలిన కార్యక్రమం, శ్రీ రాజనాలచే బహుమతి ప్రదానం ప్రేక్షకులు లేకుండానే 21 తేది ఉదయం ముగించబడింది.

ఉత్తమ ప్రదర్శన బహుమతి తెనాలి నటనాలయంవారి "చీకటితెరలు" కు లభించింది. ద్వితీయ పుత్తమ ప్రదర్శనగా విజయవాడవారి 'పాలీనో' ఎన్నికైనది. తాడేపల్లివారు ప్రదర్శించిన వెంకన్న కాపురంలోని వెంకన్న పాత్రధారి శ్రీ సి. మురళి పుత్తమ నటుడుగా ఎన్నికయ్యారు. ఉత్తమ నటిగా తెనాలివారుప్రదర్శించిన "శివజ్వాల" లో తల్లి పాత్రధారిశ్రీమతిఇందిరను,ద్వితీయ ఉత్తమనటిగా నెల్లూరు శ్రీమతి బాలామణిని ఎన్నికచేశారు. ఉత్తమ రంగాలంకరణ, సంగీత బహుమతులు, నెల్లూరువారి "రాడీ మల్లన్న"లో శ్రీ మోహన్‌కు, థియేటర్‌కూ వచ్చాయి. ఉత్తమరచన బహుమానం 'శివజ్వాల' రచయిత శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారికి వచ్చింది. ప్రత్యేక బహుమతులు వచ్చినవారిలో నెల్లూరీయులు శ్రీ కె. యస్. రామన్ (నేరము–శిక్ష), వి. రమణారెడ్డి (రౌడీమల్లన్న), యస్. సుబ్బరాయలు (చీకటితెరలు) గారలువున్నారు.

న్యాయనిర్ణేతలుగా శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి (కావలి), యస్. నరసింహారావు (కావలి), సి. హనుమంతరావు (ఒంగోలు) గారలు వ్యవహరించారు.

కొన్ని లోపాలున్నప్పటికీ ప్రారంభంలోనే "జనరంజకంగా" యింత భారీయెత్తున పోటీలు జరిపినందుకు కావలి కాళిదాసు కళారాధ సమితివారు అభినందనీయులు. —మా. వి.

జనవాణి

(8 వ పేజీ తరువాయి)

మొదలయ్యేసరికి హాలు దాదాపు ఖాళీఅవుతుంది. ఏ కొద్దిమంది మాత్రమే వుంటారు, సభ్యతకని కొందరు, మిగిలినవాళ్లు(దేశభక్తులు) యేమైనా అనుకుంటారేమో నను కొనే అంతరాత్మగాళ్లు కొందరు మాత్రమే వుంటారు. మూడు గంటల 'బోరింగు'ను అనుభవించి, ప్రభుత్వం ఆశించినందుకుగా వొక నిముషం విసుగ్గా నిలబడతారు.

మనవాళ్ల ఓపికను అర్థంచేసుకొన్నారు కాబోలు హాలువాళ్లుకూడా యిందుకను గుణంగా వొక తంత్రం పన్నారు. మొదటి లైను, ఆఖరిలైనువేసి వదలిపెట్టేస్తారు. 'జనగణమన అధినాయక'తో ప్రారంభమై, వెంటనే కొంచెం గతుకులతోకట్టించేసి 'జనగణ మంగళదాయక' ఎత్తుకొని 'జయహే' అంటుంది. హాలువాళ్లుకూడా బలవంతానా వెయ్యవలసివచ్చిందన్నట్లుగా వేస్తున్నారు. మన ప్రాంతాల్లో యిట్లావుండే హైద్రాబాదులాంటి నగరాల్లో సినిమాహాళ్లలో 'జనగణమన' ప్రారంభమయ్యేముందుగా గేట్లు మూసివేస్తారు, అదిఅయినవెంటనే తీస్తారు. మనవాళ్ళ సభ్యత, సంస్కారం యీవిధంగా వున్నాయి. ఈ 'బలవంతపు పెళ్ళి' యిట్లా సాగుతూండవలసిందేనా?

నెల్లూరు "కాంతిప్రియ"

శివారెడ్డి పద్యాలు

ఆనమనుగు మిడిల్ స్కూల్

ఎంతపెద్దగ్రామ మేమువేలఉనాళ
చదువుకున్నవాళ్ల వగానికైగ!
ఓసికట్టుకొర్చి తీంతాయగావుంది
పాఠశాల, చెప్పితె వదువులోస్తి.

ప్రాలుమాలినాడు ప్రెశిడెంటు దువ్వూరు
యిరుగుపొరుగు జోక్యమెత్తుకోల!
పుట్టగతులులేవు పోతె మిడిలిస్కూలు
మళ్లితిరిగిరాదు మనహయాంలొ.

పాల్గొనండివచ్చి పద్మపాలీలార!
మిడిలుస్కూలు రైతుమిత్రులార!
శ్రద్ధతీసుకోండి సాగి ముందుకురండి
ముష్టిఎత్తుదాము మెప్పునెలహ.

దొడ్ల సుబ్బారెడ్డి

ఆడపిల్లలుబడెడు అగచాట్లుగుర్తించి
అంతయింతగాదు అర్థలక్ష
ఖర్చుపెట్టి 'దొడ్ల' కాలేజి నెలకొల్పె
కార్యవీర, శిబిగ బలిని మించె.

శాశ్వతమ్ముగాదు సంపత్తు విభవమ్ము
పర్మినెంటుగాదు పదవి పదవి,
కాయ మస్థిరమ్ము కలమేలుకోవాలి
కాన్తమండకొర్చి కలిగినోళ్లు.

లేగుంటపాడు కొట్లాట

కమ్యూనిస్టుపార్టి కాంగ్రేసుపార్టీపై
తలపడిందివచ్చి కలబడింది
అజ్జగంటసేపు వుక్కిరిబిక్కిరై
మర్మరాత్రికాడ మాలవాళ్లా!

నాకు శయములేదు నావంతుగలిసింది
ముందరేకు, యింక ముట్టుకోరు
కాకపోయినన్ను; కాటవెళ్ళేస్తారు
గుట్టుగుండు, కలముమట్టగింపు!

గ్రాంటుబళ్లు

తీసుకున్నబళ్ల తిరిగప్పగించండి
పట్టుబట్టకండి పారెయండి
కోర్టుకెక్కబళ్ల, కొట్లాడుకోబళ్ల
హూవెఱ్ఱిగారవ మనకుబళ్ల

ఎన్నితరములైనా యీనాడుబుట్టాయి
గ్రాంటుస్కూళ్లపీడ గడగకండి.
ఆలోచించుకోండి, ఆతిగిపోకాకండి
సావకాశముంచి నర్దకోండి.

*** పల్లెలు ***

(5 వ పేజీ తరువాయి)

ఎన్నికైన రాజకుమార్ శ్రీ గోపాలకృష్ణ యాచేంద్రగారి గౌరవార్థం, జ్యోతిమహల్ స్వంతదారు శ్రీ ఎమ్. దశరథరామరెడ్డి 22 తేది గొప్ప అల్పాహారవిందు చేసారు. తాలూకాలోని పలుమూలలనుండి అనధి కార అధికారముఖ్యులు ఆరువందలమంది ఈ సన్మాన విందులో పాల్గొన్నారు. ఇంతకాలంఎప్పుడు ఇదివరకెన్నడూ యిలాంటి అల్పాహారవిందు జరుగలేదు.

కుమారరాజా, రాజకుమార్ గారలు 'జ్యోతి'వద్దకురాగానే శ్రీ దశరథరామరెడ్డి పూలమాలతోస్వాగతమిచ్చారు. వెంకటేశ్వరునిపూజానంతరంఫోటో, అల్పాహారవిందు జరిగాయి. సభకు శ్రీ కుమారరాజా అధ్యక్షత వహించారు. శ్రీయుతులు యం. వెంకటసుబ్బయ్య, కె. వి. యస్. శర్మా రావు, కె. ఎల్. నారాయణరావు, శాసనసభ్యుడు అల్లం కృష్ణయ్య వుపన్యసించారు. రాజకుమార్ వుచితరీతి ధన్యవాదములు చెప్పారు. సినిమాహాలు మేనేజరు శ్రీ చంద్ర వందనసమర్పణం గావించారు.

—ఒ. వి.

చెన్నపల్లిపాళెం లేఖ

హైస్కూలుసుగూర్చి పేరులేనిపర్యాడు ఒకటివచ్చింది. "దీనికి ప్రాణం బు చేద్రాలు" అనేది తెలియదా?

కలికవాయిబిట్రగుంట

శ్రీరామగ్రంథాలయ నూతన పాలక వర్గఎన్నిక 25 తేది జరిగింది. నల్లపరెడ్డి రామకృష్ణారెడ్డి అధ్యక్షుడు; దిమ్మిరి నరసింహరావు- ఉపాధ్యక్షుడు; దిమ్మిరి చిన్నయ్య- కార్యదర్శి; శెట్టి కోటయ్య- సహాయకార్యదర్శి; యర్రా వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటశేషారెడ్డి, దుంపూరు కోటీశ్వరరావు, పొన్నూరు ప్రసన్న, అన్నం ఓబులస్వామి- సభ్యులు.

పంచాయతీ పోయినా, గ్రంథాలయ మ్మయినా పట్టుకుందామని మాజీ అధ్యక్షుడు కె. రామచంద్రరాజు మంది మార్బలంతో వచ్చాడు. కాని బలంలేకపోయింది. హెడ్మాష్టరు కనుమూరి నరసరాజు వగైరాలతో పోర్లవ్యానికికూడా తలపడినారు. గ్రంథాలయానికి తాళంకూడా వేశారు. వచ్చినవారు పట్టుకోవడంతో తగాదా తీవ్రంకాకుండాపోయింది. గ్రంథాలయం మాత్రం మూతబడింది.

చదువుకున్న హెడ్మాస్టరు, విశాల భావంలేని మాజీ అధ్యక్షుని పుణ్యం ఇది!

—ఒ. వి.

ఆత్మకూరు మహాసభ

పోస్టల్ యూనియన్ మహాసభ 19 తేది హైస్కూలు భవనంలో జరిగింది. తాలూకాలోని బ్రాంచిపోస్టుమాస్టర్లందరూ వచ్చారు. పోస్టల్ యూనియన్ నాయకులు టి. జయంత్, షేక్ ఖాదర్‌హుస్సేన్; పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ వి వెంకటరత్నం, అసిస్టెంటు సూపరింటెండెంటు శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం గారలుకూడా మహాసభలో పాల్గొన్నారు. శ్రీ ఖాదర్ హుసేన్ సభకు అధ్యక్షతవహించారు.

శ్రీ జయంత్ మాట్లాడుతూ యూనియన్ ఆవశ్యకతను సోదాహరణంగా వివరించారు. ఇది వుద్యోగులకు కనీసవేతనం రూ 50 లు వుండాలన్నారు. వారికి గ్రెన్ యివ్వాలన్నారు. ఖాదర్ హుసేన్ వుపన్యసిస్తూ తమ న్యాయమైన కోర్కెలు తీర్చితే సమ్మెచేయవలసిన అవసరం తమకుపుండదని, ధరలపెరుగుదలతో పాటుజీతాలుపెరగడంలేదని, చావకుండా బ్రతికివుండుటకు మాత్రం ప్రభుత్వం జీతాలిస్తున్నదని అన్నారు. ఆత్మకూరు సబ్ పోస్టుమాస్టరు ప్రసంగిస్తూ, జిల్లా యూనియన్‌ను రెండుగా చీల్చివేయాలనేవారిని దగ్గరకు చేరనీయవద్దని కోరారు.

మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన మహాసభ రాత్రి 9 గంటలకు పరిసమాప్తమైంది.

—మా. వి.

రాజోలు స్కూలు

అప్పర్ ప్రయిమరీ స్కూలుకు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు 23 తేది ప్రారంభోత్సవం జరిపారు. ఇందులో 1 నుండి 8 వ తరగతి వరకు వుంటుంది. తాత్కాలికంగా ఒక కొట్టాములో ఏర్పాటు చేయబడిన ఈ స్కూలుకు శాశ్వత భవనాన్ని సమకూర్చుకోవలసిందిగా శ్రీ చంద్రశేఖరరెడ్డి సలహాయిచ్చారు.

—మా. వి.

ఎ. ఎస్. పేట హైస్కూలు

హైస్కూలుకు శాసనసభ్యుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి 26 తేది ప్రారంభోత్సవం జరిపారు. సభకు శ్రీ ఎమ్. సి. రెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ స్వామిదాస్‌గారుకూడా వుపన్యసించారు. డాక్టరు సుందరరామరెడ్డి, బి. డి. ఓ. శ్రీ రఘురాం, శ్రీ వంద్లూరు వెంకటసుబ్బారెడ్డిగారలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మిడిల్‌స్కూలుగా వుండిన ఈ పాఠశాల ఈ సంవత్సరమే హైస్కూలయినది.

—మా. వి.

అనాసముద్రంపేట ఉరుసు

హజత్ శ్రీ ఖాజా నాయి బెరసూల్ ఉరుసు వుత్సవాలు ఆగస్టు 1 నుండి 3 తేది వరకు జరుగుతాయి. 4 తేది చేతువన గంధం వుత్సవం.

కనిగిరి వార్తలు

భూసార సంరక్షణకేంద్ర కార్యాలయం స్థాపించబడి, శ్రీ పి. చంద్రబాబుగారి ఆధ్వర్యాన కార్యక్రమానికుపక్రమించింది. వర్షపు నీటిచే భూసారం పోకుండా రక్షించుటలో రైతులకు సహాయపడడమే దీని స్థాపనోద్దేశ్యం. రైతులు దీనిని పూర్తిగా వినియోగించుకొని లాభపడాలి.

, , ,

శ్రీ సిహెచ్. నాగభూషణం జిల్లా విద్యాశాఖాధికారి పి. ఏ. గా కొంత కాలము, ట్రెయినింగుస్కూలు హెడ్మాస్టరుగా కొంతకాలము పనిచేసి, ప్రస్తుతం మిడ్‌డే మీల్స్ కేర్ ఆఫీసరుగా అనంతపురంకు బదిలీ అయినారు. నిరాడంబరత, కలుపుగోలుతనము, జాతీయభావ సమన్వితము, శ్రీనాగభూషణంగారిని ప్రజలకు సన్నిహితం చేశాయి. విద్యార్థులకు వీరంటే చనువు, భక్తి, ప్రేమ. ఏనాడూ ఒక్క విద్యార్థితోకూడా ఘర్షణపడిన సాదృశ్యం లేదు. స్త్రీలను మంచి క్రమశిక్షణలో నడిపారు. గాంధీజయంతివంటి జాతీయ పర్వదినాలను టవుణాలో ఎవరు జరిపినా జరపకపోయినా, వీరు తన స్కూలులో తప్పక నిర్వహించేవారు. రవీంద్ర పాఠశాల నిర్వహణలో పరిశ్రమ మరువరానిది. దీనికి అనుబంధంగా హాస్టలు నిర్వహించవలెనని సంకల్పించి వుండినారు. ఇంతలోనే ఈ బదిలీ వచ్చింది. శ్రీ నాగభూషణంగారి బదిలీ కనిగిరికి తీరని వెలితి.

, , ,

సమితి అధ్యక్షుడు శ్రీ వర్మా వెంకయ్యనాయుడుగారిని కనిగిరి న్యాయవాద సంఘం 24 తేది అల్పాహార విందులో, అభినందన సభలో సన్మానించారు. జిల్లా మునిసిప్ శ్రీ డి. విశ్వేశ్వరయ్య, సబ్ మేజిస్ట్రేటు శ్రీ అంజనేయదాస్ గారలుకూడా పాల్గొన్నారు. శ్రీ చిమట రామారావు ప్రసంగం పిమ్మట, శ్రీ వెంకయ్యనాయుడు కృతజ్ఞత వెల్లడించారు. జిల్లాలో వివాదరహితంగావున్న మూడు సమితులలో కనిగిరి ఒకటి గావడం సంతోషదాయకమన్నారు.

, , ,

25 తేది పొదిలి-ఒంగోలు మధ్య ముసి ప్రవాహంలో ఒక సాగాకులారీ కొట్టుకపోయింది. ప్రతిసంవత్సరం ఈవిధంగా యిన్నో ప్రమాదాలు జరుగుతుంటాయి. కాని ముసిని వంతెన నిర్మించాలనే ఆలోచన ప్రభుత్వానికి కలుగకపోవడం విచారకరం.

—మా. వి.

రాపూరు తనఖాబ్యాంకు

రాపూరుతాలూకాకు ప్రత్యేకంగా క్రొత్తగా స్థాపింపబడిన భూమితనఖా బ్యాంకుకు శ్రీ సువ్వుల వెంకటరత్నం నాయుడు అధ్యక్షుడుగ; శ్రీ కొల్లవనేని రంగయ్య ఉపాధ్యక్షుడుగా; సువ్వుల శ్రీరాములునాయుడు (వంచూరు), కొల్లవనేని లక్ష్మీనారాయణ (వల్లకొండ), కొల్లవనేని రంగయ్య (తిరుమలపాడు), వల్లగర్ల కృష్ణయ్య (చేటగొట్ల), అంగడి సిద్ది రామయ్య (రాపూరు) గారలు డైరెక్టర్లుగా ఎన్నుకోబడినారు.

తుర్రావారిపాళెం సారాయి

మా గ్రామానికి అరమైలుదూరంలో బంపేడుపొలంలో సాలలు నిర్మించుకొని స్వేచ్ఛగా దొంగసారాయివుత్పత్తిని జరుపుతున్నారు. దీనివల్ల గ్రామంలో అశాంతి యెక్కువగావున్నది. మా పంచాయతీఅధ్యక్షుడు వారిందినా సారాయికాపుడు యథేచ్ఛగా సాగిపోతున్నది. వీరికి రాపూరు ప్రొహిబిషన్ పోలీస్ ఆశీర్వాదములుంన్నట్లున్నది. పై అధికార్లయినా జోక్యం కల్గించుకొని దీనిని అరికట్టకుంటే, గ్రామంలో గలాటాలు ఎక్కువైపోగలవు.

—గ్రామస్తులు.

కందుకూరు వార్తలు

బస్‌స్టాండుప్రక్కనే స్కూళ్లవున్నవి కాబట్టి, ఒక కానిస్టేబులును అక్కడవుంచి, ట్రాఫిక్‌ను కంట్రోలుచేయడం అవసరంగా కనబడుతుంది.

, , ,

టవుణులో మంచిరకం బియ్యం కిలో రూ 1-05; రెండవరకం రూ 0-81; సూకలు రూ 0-75; జొన్నలు రూ 0-53 పైసలు అమ్ముతున్నారు. హెకడిపోలు పెట్టకుంటే చావనేంటున్నారు సన్నజనం. అధికార్లు గమనించాల.

, , ,

21, 25 తేదులలో వర్షంపడింది. వ్యవసాయపువనులు ప్రారంభమైనవి. పామూరుప్రాంతంలోకూడా వర్షాలుకురిసి మోపాడు రిజర్వాయరుకు నీళ్లవచ్చాయని తెలుస్తున్నది.

—మా. వి.

న్యాయపంచాయతీ

(4 వ పేజీ తరువాయి)

వానిప్రతినిధిగానికోర్టులోఒప్పుకుంటేతప్ప శిక్ష విధించుటకు వీలులేదు. ముద్దాయి సమ్మన్లు తీసుకొని కోర్టుకు రానియెడల, న్యాయపంచాయితీ జిల్లామ్జిస్ట్రేటుకాని, సెకండ్ క్లాసు మేజిస్ట్రేటు హోదాకు తక్కువకాని ఆఫీసరు ముద్దాయిని పంచాయతీ కోర్టులో బలవంతముగా హాజరుపరుచుటకు వీలు లేదు.

ఆ విధముగా కోర్టుకువచ్చిన ముద్దాయి వద్ద న్యాయపంచాయతీ స్వేటుమెంటు తీసుకొనును. అయితే ముద్దాయి తర్వాత హాజరుకు నిర్బంధములేదు.

ఏ వ్యక్తిఅయినా ఒకపత్రం (Document) దాఖలుచేయుట చాల అవసరమైనప్పుడు ఆ వ్యక్తికి నోటీసుపంపిన ఆ పత్రమును తప్పక దాఖలుచేయవలసి వుండును.

ఇందుకు సంబంధించిన సమ్మన్లు తీసుకొనక నిరాకరించినపుడు న్యాయపంచాయతీ ఆప్రాంత మేజిస్ట్రేటుకు పిర్యాదు చేయును. ఆ మేజిస్ట్రేటు రూ 25 ల వరకు జుల్మానా విధించవచ్చును. ప్రతి పోలీసు వుద్యోగి ఆప్రాంతపు న్యాయపంచాయతీకి చట్టబద్ధమైనదర్యాలకు సహకరించవలెను.

ఒక న్యాయపంచాయతీలో ఖాళీయైన సగంస్థానములలో కొత్తవారు వచ్చినపుడు అప్పటిదాక నిల్వవున్నదావాలు విచారించును. అయితే న్యాయపంచాయతీ పాస్ చేసిన డిక్రీగాని, ఆర్డరుగాని రివైజుచేసే అధికారములేదు. ఒకదావాను వాది-ప్రతివాదులులేనపుడు కొట్టివేయబడి లేదా ఎక్స్ పార్టీకాబడిన ఆర్డరుగాని, డిక్రీలుగాని ఒక నెలలోపల రద్దుచేయించవలెను. ఒకవ్యక్తి అరెస్టుచేయబడినపుడు న్యాయవాదిసహాయం పొందుటకు, ఆత్మరక్షణ చేయించుకొనుటకు అధికారముకలదు. క్రి. ప్రొ. కో. 403, 476, 476 ఎ, 476 బి సెక్షన్ల న్యాయపంచాయతీకి వర్తించును.

న్యాయపంచాయతీ తన విధులను సక్రమంగా నిర్వర్తించనపుడు, అతిక్రమించి నప్పుడు అధికార దుర్వినియోగం (అబ్యూజింగ్ ఆఫ్ పవర్స్) అయినపుడు ప్రభుత్వము గజెటుప్రకటనద్వారా ఆ న్యాయపంచాయతీని రద్దుచేయవచ్చును. కొత్త న్యాయపంచాయతీని 6 నెలలలో ప్రభుత్వము మరల ఏర్పాటుచేయును. అయితే కొన్నికారణములు వ్రాతమూలకముగా చూపించి తేనే తప్ప సంవత్సరందాక ఏర్పాటు చేయకుండావుండుటకు వీలులేదు. 'షోకాజ్' నోటీసుయిచ్చి, న్యాయపంచాయతీ నంజాయిషీ తీసుకున్నతర్వాతనే న్యాయపంచాయతీని ప్రభుత్వం రద్దుచేయవలెను.

కొత్తగా న్యాయపంచాయతీలు ఏర్పాటు చేయువరకు పంచాయతీసభ్యులు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గౌరవసభ్యులు కాగలరు. పంచాయతీకోర్టులో నిల్వలోవున్న దావాలు న్యాయపంచాయతీకి మార్చెదరు.

(1) ఆఫీసర్లను, నౌకర్లను యేర్పాటు చేయుట, (2) న్యాయపంచాయతీఖర్చును దానికి సంబంధించిన గ్రామపంచాయతీలకు పంచుట, (3) న్యాయపంచాయతీకి సంబంధించిన పత్రములు తీసుకొనుట, రక్షణరికార్డులు, డిక్రీకాపీలనకళ్ల మొదలైన రికార్డులకుసంబంధించిన రూల్సు నిర్ణయించుట, (4) దావాలువేయుటకుఅయ్యే ఫీజు చెల్లించుట, (5) ప్రాసెసఫీజు, డిక్రీలు అమలుజరుపుటకు అయ్యేఖర్చు, డిక్రీకాపీలు యిచ్చుట వగైరాలను గురించి ప్రభుత్వంవారు గెజటులో నిబంధనలు నిర్ణయించెదరు.

(సమాప్తం)

రైతులోకం

(4 వ పేజీ తరువాయి)

ఒకఎకరానికి 40 పౌనుల నత్రజని, 40 పౌన్ల భాస్వరముకావాలి. బజారులోలభించే అమోనియంఫాస్ఫేటు 20-20-0 గ్రేడుకి చెందినది: అనగా 100 పౌనుల అమోనియంఫాస్ఫేటులో 20 పౌనుల నత్రజని, 20 పౌనుల భాస్వరము లభిస్తుంది. పైన చెప్పిన సూత్రముప్రకారం 40 పౌనుల నత్రజని, 40 పౌనుల భాస్వరము లభించడానికి 200 పౌనులు లేక 2½ మణుగుల (అనగా ఒక పెద్దబస్తా) అమోనియం ఫాస్ఫేటును కొనాలి.

బజారులో చిన్నబస్తాలలో 50 కిలోల బరువువుండే అమోనియంఫాస్ఫేటు దొరుకుతూంది. రైతులు తమకు కావలసినప్పుడేకాని ముందుగా ఈబస్తాలను విప్పి వుంచకూడదు. బస్తా విప్పినతర్వాత లోపలవుండే పోలిథీన్‌సంచిని జాగ్రత్తగా తెరచి, కావలసిన అమోనియంఫాస్ఫేటును తీసుకొని, తర్వాత ఖాళీఅయిన పోలిథీన్ సంచిభాగాన్ని ఎన్నిమడతలువస్తే అన్ని మడతలపెట్టి, గాలిదూరకుండా బిగించి వేయాలి. ఈవిధంగా చేయడంవలన ఈ రసాయనికపుయెరువు తన సహజన్వభావాన్ని పోగొట్టుకోనకుండావుంటుంది. దీనివలన తరువాత దీనిని పొలములోచల్లడం సులభం. రైతులు ఈబస్తాలను తేమతగలకుండా చల్లగావుండే పొడిచోట వుంచాలి ఈ బస్తాలపైన ఏవిధమైనబరువూ వుంచకూడదు. ఈవిధముగా జాగ్రత్తతీసుకుంటే ఈ బస్తాలలోని ఎరువును తిరిగి వుపయోగించడం సులభం.

శ్రీ బ్రహ్మయ్య ఎన్నిక

(4 వ పేజీతరువాయి)

రాజకీయ ఆచార్యులైతే, శ్రీ ఆనందం ప్రత్యక్ష రాజకీయవాది. యువకుడు; సహృదయుడు; ఆంధ్రప్రదేశ్ అవతరణకు ముందే హైదరాబాదుకుచేరి, తన సేవాతత్పరతో, కార్యదీక్షతో, అన్నిటికిమించి స్నేహసౌజన్యాలతో ప్రజాభిమానానికి పాత్రుడై, తెలంగాణా పట్టభద్రులచేత రెండుసార్లు శాసనమండలికి ఎన్నుకోబడిన వ్యక్తి. శాసనసభ కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శిగా వుంటున్నారు. శ్రీ ఆనందంగారికి వుజ్జ్వలమైన భవిష్యత్తు వుంటుంది. వారికి మా శుభాకాంక్షలను తెలియజేస్తున్నాము.

— మా రాజకీయ పరిశీలకుడు

నవభారతం-అవినీతి పర్వం ★★★

మంత్రుల మానభంగాలు!

శ్రీ నందా సాధుసాంగత్యంలోవుంటే అనుకోని అనేకవిషయాలు బయటకొస్తున్నాయి

నవభారత రాజకీయపురాణంలో నూతనాధ్యాయం ప్రారంభమైంది. దీనిని 'అవినీతి పర్వం' అనిపిలిస్తే సరిగ్గా సరిపోతుంది. ఈ రంగంలో మన దేశీయాంగ శాఖమంత్రి శ్రీ నందా మహాచైతన్యవంతంగా పనిచేస్తున్నారు - భారత సేవక్ సమాజ్ అని, సాధుసమాజ్ అని, సదాచారసమితులని యేర్పాటుచేసి దేశంలో అవినీతిని 2 సంవత్సరాల్లో, కాలం కలిసొస్తే అయినెల్లోనే, నిర్మూలిస్తామని ప్రకటనలు చేస్తున్నారు. ఒకవైపున అయనిట్టా సాధుసాంగత్యంలో మునిగివుంటే, మరోవైపున ఈ అధ్యాయంలో అనుకోని అనేకానేక విషయాలు బయటపడుతున్నాయి. ఈ విషయాలకు 'మంత్రుల మానభంగాలు' అని పేరుపెడితేసరిపోతుందేమో. ఎందుకనంటే మనం ఓట్లిచ్చి ఎన్నుకున్న మంత్రివర్యులే నానారకాల అవినీతులకు, లంచగొండితనాలకు కారకులవుతున్నట్లు రుజువుచేసే వార్తలు, వ్యాఖ్యలు కొల్లలుగా కనబడుతున్నవి. ఈమంత్రులపై అవినీతిదుమారం-పంజాబ్ ముఖ్యమంత్రిపై దాడ్ కమిషన్ నివేదిక ప్రదర్శనతో ఒకసుడిగాలి రేగింది. దీనివెంట దిన్నదిన్న తుపాను పిడికలు పీస్తున్నాయి. దేశంలో ఒక్క కైరాకాదు, వేలాదికైరాలున్నారని అనుకోవల్సి వస్తున్నది. ఎట్లం టారా? వివరించి ఈ కథలను, కబుర్లను-

ప్రస్తుతం ఒరిస్సా ముఖ్యమంత్రిగా వున్న శ్రీ బిజూ మిశ్రాకు రాష్ట్రప్రభుత్వానికి కొన్ని వ్యాపారసంబంధమైన లావాదేవీలున్నవని, యిందువల్ల అతను ముఖ్యమంత్రిగా అనర్హులని పౌరాయన గవర్నరుకు పిటిషను పెట్టాడు. అందుమీదట గవర్నరు దీనిని విచారించమని ఎలక్షన్ కమిషన్‌కు అప్పజెప్పాడు. ఈ విచారణలో అనేక భయంకరమైన విషయాలు వెల్లడైనట్లున్నది. అయితే పిటి పర్యవసానం వీమవుతుందో వేచియుండాలి. ఇంతకూ ఈ విచారణద్వారా మనకు అర్థమవుతున్న విషయాలివి: "ఒరిస్సా పిజంట్స్" అనే



ఒరిస్సా ముఖ్యమంత్రి
శ్రీ బిజూ మిశ్రా

పారిశ్రామిక సంస్థను తన భార్యామణి అయిన శ్రీమతి ఈశ్వరమ్మబిజూ పేరుతో స్వయానా ఒరిస్సా ముఖ్యమంత్రి అయినట్టువంటి బిజూ మిశ్రాగారు నడుపుతున్నారట; ఈ "ఒరిస్సా పిజంట్స్"కు కేంద్ర సంస్థలైన "కళింగ ట్యూబ్స్ లిమిటెడ్" "కళింగ ఇండస్ట్రీస్ లిమిటెడ్" అనే రెండు సంస్థలను నిన్నగాక మొన్నటిదాక ఒరిస్సా ముఖ్యమంత్రిగా వుంటూ వుండి, నేటికీ ఒరిస్సాలో మకుటంలేని మహారాజుగా వుంటున్న శ్రీ బిజూ పట్నాయక్‌గారు స్వయానా తనభార్య అయిన శ్రీమతి జ్ఞానపట్నాయక్ పేరుమీదుగా నడుపుతున్నారట. ఇట్లా ఒరిస్సా ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి తమ భార్యల పేర నడుపుతున్న కంపెనీలద్వారా ప్రభుత్వంతో లావాదేవీలు పెట్టుకొని వేలు, లక్షలు, కోట్లు ధనాన్ని దోచుకుంటున్న వైనం పత్రికల కెక్కింది.

శ్రీమతి బిజూగారి అధ్వర్యాన 1959 సంవత్సరం మధ్యలో రు 2,202 ల షేరు ధనంతో ప్రారంభమైన ఈ "ఒరిస్సా పిజంట్స్" అనేసంస్థ 1963 మే కల్లా అంతై, యింతై 16,49,000 రూపాయల లాభాలు ఆర్జించగలిగిందట! 1962 నవంబరు 11 తేదిన నేషనల్ డిఫెన్సుఫండ్, అంటే దేశరక్షణనిధికి, వొక్కచెల్పున లక్ష రూపాయలు విరాళమిచ్చిందటకూడా!

ఇది పిటి కథా కమామీషు!

• • •

ఇక ఒరిస్సానుంది మైసూర్‌కు వస్తాం. ఇక్కడకూడా వొక దిరుతుపాను రేగింది యిటీవల! ఇక్కడ జరిగిన విశేషమేమిటంటే శ్రీ అర్. కె. ప్రసాద్‌గారి అధ్వర్యాన వది మంది కాంగ్రెసు శాసనసభ్యులు కలిసి మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, రివిన్యూ మంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప (పూర్వాశ్రమంలో వీరు కేంద్రమంత్రులు కూడా) గారలపై 24 అవినీతి నేరారోపణలతో వొకచార్జిషీటును తయారుచేసి పిటిపై దాడ్‌కమిషన్‌లాంటి కమిషన్‌వేసి విచారణ జరిపిస్తే, మైసూర్‌లో మంత్రివర్యుల అవినీతి-లంచగొండితనాల బండారం బయటపడ్తుందని సవాల్‌చేస్తూ శ్రీ నందాగారికి ఢిల్లీలో యీ చార్జిషీటును అందజేశారట. ఈ చార్జిషీటులో చాలాచాలవున్నట్లున్నప్పటికీ-20 కోట్ల పైచిలుకు ప్రాజెక్టులో కంట్రాక్టర్ల ద్వారా జరుగుతున్న కోట్లకొలది కుంభకోణం; రెవిన్యూశాఖద్వారా భూమివ్యవహారాల ద్వారా అక్రమంగా డబ్బుసంపాదించారనీ; ఇంకా పీవేో బస్‌రూట్లు వంపకాలు జరిగాయని వుదహరించినట్లున్నారు.

దీనిమీదట శ్రీ నిజలింగప్పగారు పత్రికావిలేకరులతో అంటారుగదా- 'ఓ పత్రికావిలేకరులారా! మీరైనా వినండి, గ్రహించండి చిరి దుష్ప్రచారాన్ని. మీ ముందు వ్యామాణంచేసి చెప్తున్నాను. నిజంగా నేనొక్కడమ్మిడీ అక్రమంగా సంపాదించుకోలేదు, కావల్సివుంటే బాలెక్కల పుస్తకాలు, బ్యాంకుఎకౌంట్లు మీరు తనిఖీ చేసుకోవచ్చు' అని దీనాతిదీనంగా ప్రకటించుకున్నారు. ఇంక మంత్రిత్వానకు పరువనేదేముంటుంది చెప్పండి? ఇట్లా వున్నయ్ మంత్రివర్యుల అగచాట్లు.

ఇక రెవిన్యూమంత్రిగారు శ్రీ కృష్ణప్ప చెప్పొదగదా- 'నేనూ అక్రమంగా దమ్మిడీఅయినా సంపాదించుకోలేదు. ఈ 13 సంవత్సరాల్లో కేంద్రమంత్రిగా, రాష్ట్ర మంత్రిగా 3½ లక్షలదాక జీతభత్తేలక్రింద నాకు మిట్టింది. అయితే శుభాడు నాకు 56 వేలదాక ఇన్‌కంటెక్సువాళ్ళకు, బ్యాంకులకు అప్పులున్నాను. దీనిగ్గాను బెంగుళూరులో 50 వేలు కిమ్మత్తుచేసే ఇల్లుంది. పిత్రార్జితంగావచ్చిన 10,12 ఎకరాలతోటవుంది. అప్పులకూ దీనికీపోతే భాగతి పెళ్ళికి మళ్ళి, సున్నసున్న. ఇక నా సోదరులకివ్వని ఐదురూటుఅంటారా? మాకుటుంబంలో ఎవ్వడో వికారాగాలైనాము, నాకేంసంబంధముంది? అదీగాక అది రవాణాశాఖకు సంబంధించింది.' అని కృష్ణప్పగారుకూడా ప్రకటించుకోవల్సి వచ్చింది.

ఇంతకూ పిళ్లైనపెట్టిన చార్జిషీటు ఏమౌతుందో వేచిచూడాలి.

• • •

ఇక మన ఆంధ్రప్రదేశ్‌కు వద్దాము. అంటే నిన్నటిదాక మనకు సాక్షాత్తు పంచాయతీరాజ్య మంత్రిగావుండి రాష్ట్రంలో పంచాయతీరాజ్యాన్ని అట్టరిపాలు చేసి మొన్ననే అర్థికమంత్రి అయిన శ్రీ మర్రి చెన్నారెడ్డిగారు ఆంధ్రాభవన మండలిలో మన నెల్లూరీయుడైన శ్రీ సానికొమ్ము మాలకొండారెడ్డి చేసినప్రశ్నకు సమాధానమిస్తూ ప్రకటించారుగదా "అవును నిజమే, నా భార్యామణిపేర, నా కుమారునిపేర రెండు పారిశ్రామిక సంస్థలున్నాయి. వీటికి ప్రభుత్వ వొక్కనయాపైసా ముట్టింది, ఈ రెండు సంస్థలుకూడా నా నివాసభవనం పరిసరాల్లోనే వున్నాయి" అని చెప్పారు. తాము నివాసముంటున్న స్వంతభవనానికిప్రభుత్వ ఖర్చుతో 38 వేలరూపాయలు వెచ్చించి రిపేర్లు, వగైరాలు చేయించారని, మరో నలుగురు మంత్రుల సొంతయిళ్లకు లక్షకు పైగాఖర్చుపెట్టి రిపేర్లుచేయించారనికూడా ప్రకటించారు. ఇవన్నీ మంత్రులకు గౌరవప్రదమైనవేమీకావు. మొత్తానికి మంత్రులు క్రమంగా గలభా పాలవుతున్నారు. ఈ అధ్యాయంలో "మంత్రివర్యుల మాన భంగాలు" అనే శీర్షిక వుండడం సబబంటారో, కాదంటారో యివ్వడు చెప్పండి?

కందుకూరు డిII ముII కోర్టులో

S. C. 189 of 63. E. P. 22 of 64.

సుబ్బం కాలయ్య ... —వాది.
మద్దాళి కొండయ్య —ప్రతివాది.

యిందువల్ల తెలియజేయునది ఏమనగా:-

ఈ క్రింది షెడ్యూలు దాఖలాస్థిరాస్తిని 10-8-64 తేదివ రూలము వేయబడును.

—: షెడ్యూలు :—

కందుకూరు తాలూకా, పెదమోపాడు గ్రామములో నె. 922 రు వట్టా దాఖలా కోరుమాగాణి సర్వే నె. 488 రు య 4-64 శెంట్లలో వ్యష్టి య 1-64 ట్లకు హద్దులు:- [తూ] ముప్పు నరసింహం [ద] పాడుదల కాలవ [ప] నావి కొండయ్యతూమి [వ] యీ నెంబరులోని పూరజేను. యీ లోని పై య 1-64 శెంట్లు మాగాణి.

—కర్రయం రూ. 3000/- లు.

—ఎ. రాధాకృష్ణమూర్తి, వాది అడ్వొకేటు.

తెనాలి డిII ముII కోర్టులో

Guntur D. M. C. File

O.S. 166 of 63. E.P. 745 of 63

(1) మద్ది సుబ్బారాయుడు (2) యా. రవీంద్రబాబు (3) యా. శరత్‌బాబు (మై. గా.) తండ్రి మద్ది లక్ష్మీకాంతరావు

... —డిక్రీహోల్డర్లు.

ఆరిగె దానియేలు —ప్రతివాది.

డిక్రీహోల్డరు తరపున దాఖలుచేసిన షెడ్యూలు:-

గుంటూరు డిఁ పెదపాలెం నఁ రిజిస్ట్రారువారి ఇలాకా, పెరకలపూడి గ్రామములో వ్యతిరిక్తి సంపూర్ణ హక్కుభుక్తములుకలిగి యీ డిక్రిదారీకింద ఆస్తులయిన వేలముకావలసిన స్థిరాస్తివివరము:-

(1) డిస్ట్రిక్టు నె. 221 రు, 3-వపెటరు య 0-50 ట్లు శేరీమాగాణి పూరా.

నర్కారుపాటు రూ. 1500/- లు.

(2) డిస్ట్రిక్టు నె. 220 రు, య 1-74 శెంట్లలో వ్యతిరిక్తి కాఁ తూమికి హద్దులు:- [తూ] మాతంగి విజ్జలు (వరకఁ) మార్య వ్యకాశం [ద] తాడేపల్లి యల్లమందయ్య [ప] కొప్పర్ల బుల్లెమ్మ [వ] నర్కారు డొంక. యీ హద్దుల మధ్య య 1-18 శెంట్లు శేరీమాగాణి తూమి.

నర్కారుపాటు రూ. 3000/- లు.

వేలంవాయిదా 24-8-1964 తేది.

ప. హీరింగు 31-8-1964 తేది.

—యల్. రామనాథరావు, డిక్రీహోల్డరు అడ్వకేటు.

కావలి డిII ముII కోర్టులో

O. S. No. 257 of 1963.

సామి శేషాచలంశెట్టి —వాది.

పాలడుగు వానికమ్మ వగైరాలు

... —ప్రతివాదులు.

(1) పాలడుగు వానికమ్మ (2) అ. పానకాలు గారలకు:-

ఈ నెంబరు వాది దావాచేయగా మీకు దావానోటీసునిమిత్తం వాయిదా 20-8-64 తేదికి అయియున్నది. ఆరోజు మీరు పై కోర్టుకు హాజరుకాని యెడల మీమీద డిక్రీ ప్యాస్ పొందబడునని ఇందుమూలముగా తెలుపడమయినది.

—యం. కృష్ణమూర్తి, అడ్వకేటు.

పసిరికలు -
- కామెర్లు
భయపడవలసిలేదు
•
డాక్టరు సి. రామయ్యగారు.
రంగరాయపురం పేట—నెల్లూరు

ఈ వారం విశేషాలు

(2వ పేజీ తరువాయి)

దేశంలో యిట్లాంటి దుండగాలు పలుచోట్ల జరుగుతున్నవి. ఆంధ్ర, బీహార్, మధ్యప్రదేశ్ ప్రాంతాలలో యిట్లాంటి పలువైన వురావస్తువిగ్రహాలు దొంగిలించి విదేశీయాత్రీకులకు అమ్మేవార్తలు అపుడపుడు వెలువడ్డాయి. పిటివిషయమై ప్రత్యేక నిఘంధనలు యేర్పరచి సమాయుంచకపోతే మన సంస్కృతికి దర్పణప్రాయమైన వురావస్తు సంపద క్రమంగా మాయమైపోవచ్చు.

• • •

దేశంలో దాదాపు అన్నిరాష్ట్రాలలోను ఆహార ధాన్యాల ధరలు అదుపులోలేకుండా విపరీతంగా పెరిగిపోతున్నవి. వీటిని క్రమబద్ధం చేయాలని ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం యుకుగా అలోచిస్తున్నా, దేశం మొత్తంమీద పరిస్థితి ఆందోళనకరంగా వుంది. ఈ అదను చూసుకొని ప్రతిపక్ష పార్టీలు కొన్ని బలపడడానికి ముందుకొస్తున్నాయి. కమ్యూనిస్టులు (రైట్ పోరరులు) ఆగస్టు మూడవ వారంనుంది ఈ అధిక ధరలపై నిరసనగా దేశవ్యాపితంగా సత్యాగ్రహాలు, ధర్నాలు జరపాలని నిన్నటదినమే నిర్ణయించుకొన్నారు. జనసంఘం, సంయుక్త సోషలిస్టులుకూడా సన్నాహాలు చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే పరిస్థితిని చక్కదిద్దకపోతే, ప్రజల ఓపికనశించి తీరకపోతే వాతావరణం విషమించవచ్చు.

• • •

పాకిస్థాన్ అర్థంలేనిఆగడం చేస్తున్నది. 5 నెలలు భారతదేశం యుద్ధవిరమణరేఖను వుల్లంఘించి పాకిస్థాన్‌పై కాల్పులుజరిపిందనీ, పాకిస్థాన్‌మాత్రం కశ్మీర్‌ప్రాంతంలో 'స్వీయరక్షణార్థం' కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖను వుల్లంఘించి 'పెంబాడ'పల్లివద్దించిందనీ భారతదేశంమీద ఆరోపణలుచేస్తూ భద్రతామండలికి ఒక వుత్తరంరాసింది. నిన్నగాక మొన్న నమితి పరిశీలకులు విచారణజరిపి పాకిస్థాన్‌వాదే యుద్ధవిరమణరేఖను అనేకసార్లు అతిక్రమించారనీ, పాకిస్థాన్‌దే ఈవిషయంలో పూర్తిదోషమనీ తీర్పుచెప్పితే ఇప్పుడిట్లా ఆగడం చేయడం పాకిస్థాన్‌కే తగివుంది.

• • •

ప్రజలు విరివిగావాడే వస్తాలమీద ప్రభుత్వం కంట్రోలు విధిస్తుందట. వీటి వుత్పత్తికంట్రోలు, ధరలకంట్రోలువగైరాలు అమలుజరిపేందుకు సంబంధించిన ప్రాథమిక కార్యక్రమం వచ్చే కొద్దిరోజుల్లోనే రూపొందించబడవచ్చునని తెలుస్తున్నది. ఇదెట్లావుంతరోతుందో వేచిచూడాలి.

• • •

భారత సేవక్ సమాజ్‌వారు యిటీవల జరిపిన సర్వేనుబట్టిఅంటే మనదేశంలో వొక కోటి మంది అవినీతి పరులు, లంచగొండి పరులున్నారని తెలుస్తున్నది. భారత సేవక్ సమాజ్‌వారి అవినీతి కొలతబద్ద యేమిటోమరి? ఈ అవినీతిపై యుద్ధంలో సైనికులుగా వెయ్యిమంది సాధువులను తర్ఫీదు చేయాలని సూచించింది.

"వాల్‌టాస్ లిమిటెడ్"వారి
★ "వాషర్ల కపిల"
ఇది అమెరికాచే సరికొత్త పద్ధతిలో తయారుచేయబడినది.
ఇది బావి 40 అడుగుల లోతునుండి 6 HP అయిల్ ఇంజనుపై పచ్చినన్ని నీటిని ధారాళముగ తోడును. ఒక్క యెద్దుతోనే భారములేకుండా పనిచేయగలదు. రిపేర్లు లేకుండా యెక్కువకాలము మనును. ధర తక్కువ - మిగత విషయములకు డీలరును సంప్రదించండి - రెడిస్టాకు వున్నది - ఇంకా మావద్ద ఆధునిక వ్యవసాయ పనిముట్లుగూడ గలవు.
సరస్వతి ఏజన్సీస్,
16/10, వుయ్యాలకాలవవీధి – నెల్లూరు.

Edited, printed and published by N. SreeRamamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A.P)